జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం10 ఫిబ్రవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 284 | పేజీలు : 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షిణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:42 AM , సూర్యాస్తమయం : 06:09 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com

### టెక్నికల్ అద్భుతం... న్యూ పంబన్ రైల్వే బ్రిడ్జి

- సముద్రంలో ఉన్న రామేశ్వరం ప్రాంతం
- తమిళనాడు ప్రధాన భూభాగంతో కలుపుతూ పంబన్ రైల్వే బ్రిడ్జి

2

### ఏరో ఇండియా'లో 'ఏఎంసీఏ' విమానం

- ఆవిష్కరించనున్న రాజ్‌నాథ్‌సింగ్
- తమ వైమానిక శక్తి సామర్థ్యాలను ప్రదర్శించనున్న 60 దేశాలు
- ఏరో ఇండియాలో హైదరాబాద్‌కు చెందిన రక్షణ రంగ కంపనీ వెమ్ టెక్నాలజీస్

2

## ప్రపంచానికే రోల్‌మోడల్‌గా

# తెలంగాణ

### విద్యా, నైపుణ్యాలే ప్రభుత్వ తొలి ప్రాధాన్యతలు
### ఒకే దేశం, ఒకే ఎన్నిక నినాదం వెనక ప్రధాని మోదీ రహస్య ఏజెండా



- మాతృభూమి ఇంటర్‌నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో హాజరైన సీఎం రేవంత్ రెడ్డి
- విద్యా, నైపుణ్యాలే తమ ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యం
- లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగే అవకాశం
- రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు కాపాడుకునేందుకు దక్షిణాది రాష్ట్రాలు చేతులు కలపాలని పిలుపు
- నరేంద్ర మోదీ, బీజేపీ నేతలు ప్రతిదాన్ని ఆక్రమించుకోడానికి ప్రయత్నం

ప్రజా జ్యోతి, తిరువనంతపురం

ఒకే దేశం ఒకే ఎన్నిక నినాదం వెనక ఒకే వ్యక్తి ఒకే పార్టీ అనే ప్రధాని మోదీ రహస్య ఏజెండా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కేరళలో మాతృభూమి అనే దినపత్రిక తిరువనంతపురంలో నిర్వహించిన మాతృభూమి ఇంటర్‌నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సుకు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏడాదిలో సుపరిపాలన ఎంత మార్పు తెస్తుందో చెప్పేందుకు తెలంగాణ ప్రభుత్వం నిదర్శనమని తెలిపారు. ప్రపంచ స్థాయి నగరాలైన న్యూయార్క్, లండన్, దుబాయ్‌లతో పోటీ పడేలా హైదరాబాద్‌ను అభివృద్ధికి ప్రణాళికలు చేపట్టినట్లు వివరించారు. విద్యా, నైపుణ్యాలే తమ - మిగతా2లో



## ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

- 31 మంది మావోయిస్టులు మృతి
- ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్
- ఈ ఘటనలోనే ఇద్దరు సైనికులు ఇద్దరు జవాన్లు కూడా ప్రాణాలు కోల్పోయారు
- మరో ఇద్దరికి తీవ్ర గాయలయ్యాయి
- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం

2లో

### కొత్త ఎమ్మెల్యేల్లో 31మందిపై

# క్రిమినల్ కేసులు




- దిల్లీలో బీజేపీకే ఎక్కువ 'అర్థ' బలం!
- దిల్లీ కొత్త ఎమ్మెల్యేల్లో 31 మంది నేరచరితులు
- 2020లో గెల్చిన వారిలో అత్యధికంగా 43 మందికి నేర చరిత్ర
- 70 మంది ఎమ్మెల్యేలకు రూ.1,542 కోట్ల ఆస్తులు
- అప్పుల్లో నంబర్ 1 పర్వేశ్ వర్మ

ప్రజా జ్యోతి, న్యూఢిల్లీ

ఈసారి దిల్లీ అసెంబ్లీ పోల్స్‌లో ఎన్నికైన 70 మంది ఎమ్మెల్యేల్లో 31 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి దిల్లీ ఎమ్మెల్యేలలో నేరచరితుల సంఖ్య గణనీయంగా తగ్గిపోవడం సానుకూల పరిణామం. 2020లో జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేలు అయిన వారిలో అత్యధికంగా 43 మంది నేరచరితులే ఉండటం గమనార్హం. ఈ మేరకు వివరాలతో అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) సంస్థ నివేదికను విడుదల చేసింది. ఇటీవలే దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన మొత్తం 699 మంది అభ్యర్థుల అఫిడవిట్లను - మిగతా2లో




## ఓఆర్ఆర్‌టోల్ టెండర్లపై సిట్

- 'విజిలెన్స్'లో కీలకాధికారికి దర్యాప్తు బాధ్యతలు!
- హైదరాబాద్ ఓఆర్ఆర్ లీజుపై దర్యాప్తునకు సంబంధించిన కసరత్తు వేగవంతం
- ఈ మేరకు ఇప్పటికే అసెంబ్లీలో ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి


హైదరాబాద్

హైదరాబాద్ బాహ్యవలయ రహదారి (ఓఆర్ఆర్) దీర్ఘకాలిక లీజు టోల్ టెండర్ల వ్యవహారంపై దర్యాప్తు దిశగా కసరత్తు మొదలైంది. టోల్ నిర్వహణ బాధ్యతను ప్రైవేట్ సంస్థకు కట్టబెట్టడంలో ఏదో మతలబు ఉందనే కోణంలో - మిగతా2లో

## భారీ మెజార్టీలకు కేరాఫ్ అడ్రెస్

- కేజ్రీని ఓడించిన పర్వేశ్‌కే సీఎం పీఠం!
- దిల్లీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా పర్వేశ్ సింగ్
- ముఖ్యమంత్రి రేసులో ఆయనే టాప్‌లో!
- 27 ఏళ్ల తర్వాత దిల్లీలో జయభేరి మోగించిన కమలదళం
- ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపికపై కమలం దృష్టి

2లో



## హడలెత్తిస్తున్న బీటెక్ ఫీజులు



- ఈసారి ఏకంగా రూ.2 లక్షల పైనే!
- ఇంజినీరింగ్ కళాశాలల్లో పెరగనున్న ఫీజులు!
- 50 నుంచి 80 శాతం ఫీజు పెంచాలని ప్రతిపాదనలు పంపిన కాలేజీ యాజమాన్యాలు

2లో

# ఫలించని దిల్లీ మోడల్!

### పంజాబ్‌లో వ్యూహం మార్చాల్సిందేనా?
### దిల్లీ మోడల్‌తో చుక్కెదరు!
### దాదాపు దశాబ్దం పాటు దిల్లీని పాలించిన ఆమ్ ఆద్మీ పార్టీ పొరుగు రాష్ట్రాలపై ప్రభావాన్ని చూపించేందుకు ప్రయత్నిస్తోంది

ప్రజా జ్యోతి, న్యూఢిల్లీ

అతి తక్కువ కాలంలోనే జాతీయ పార్టీ హోదాను పొందిన ఆమ్ ఆద్మీ పార్టీకి తాజా దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అనేక రాష్ట్రాల్లో 'దిల్లీ మోడల్'ను ప్రచారం చేసుకున్న ఆ పార్టీకి ఇప్పుడది పునరాలోచనలో పడేసింది. ఈ క్రమంలో పంజాబ్‌లో మాత్రమే అధికారంలో ఉన్న ఆప్‌నకు తన విధానం మార్చుకునే పరిస్థితి ఏర్పడిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. పార్టీ పనితీరును మెరుగుపరచుకోవాలంటే పంజాబ్‌లో నిర్దిష్ట అభివృద్ధి మోడల్‌పై దృష్టి సారించాల్సిందేనని సూచిస్తున్నారు. ప్రజల తిరస్కరణకు గురైన ఆప్ నేతలు చెప్పిన దిల్లీ మోడలే ప్రస్తుతం పంజాబ్‌లో అమలు అవుతోంది పంజాబ్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ షాహీద్ భగత్ పేర్కొన్నారు. దిల్లీ ప్రజలే దీనికి మద్దతు ఇవ్వకపోతే, ఇంకా - మిగతా2లో



## మణిపూర్ సీఎం బీరెన్ సింగ్ రాజీనామా



- దిల్లీ పెద్దలను కలిసిన వెంటనే!
- దిల్లీ నుంచి ఇంఫాల్‌కు తిరిగొచ్చిన వెంటనే కీలక పరిణామం
- ఈ సెషన్‌లో బీరెన్ సింగ్‌పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెడతామని కాంగ్రెస్ పార్టీ ప్రకటన
- తనకు ఈ గొప్ప అవకాశాన్ని కల్పించినందుకు కేంద్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటా

2లో

# భారీ మెజార్టీలకు కేరాఫ్ అడ్రెస్

మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన కేజ్రీవాల్‌నే ఓడించిన బీజేపీ నేత పర్వేశ్ సింగ్ పేరు ప్రస్తుతం దిల్లీ రాజకీయాల్లో చర్చనీయాంశం అవుతోంది. తదుపరి ముఖ్యమంత్రి రేసులో ఆయన పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. గతంలో ఒకసారి ఎమ్మెల్యేగా, రెండు సార్లు ఎంపీగా ఎన్నికైన పర్వేశ్ రాజకీయ, కుటుంబ నేపథ్యం ఏమిటో ఇప్పుడు చూద్దాం.

**రాజకీయాలకు కొత్తేం కాదు**

27 ఏళ్ల తర్వాత దిల్లీలో జయభేరి మోగించిన కమలదళం, ఇప్పుడు ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపికపై దృష్టి సారించింది. ముఖ్యమంత్రి పదవి రేసులో పర్వేశ్ వర్మ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. న్యూదిల్లీ నియోజకవర్గంలో 30వేల 88 ఓట్లు సాధించిన పర్వేశ్ వర్మ మాజీ సీఎం కేజ్రీవాల్‌పై 4వేల 89 ఓట్ల తేడాతో గెలుపొందారు. వర్మ కుటుంబం రాజకీయాలకు కొత్తదేం కాదు.

**భారీ మెజారిటీలు సాధించే నేతగా!**

దిల్లీ మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ కుమారుడే పర్వేశ్ వర్మ. అదే న్యూదిల్లీ నియోజకవర్గంలో పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి సందీప్ దీక్షిత్ దిల్లీ మాజీ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ కుమారుడు. దీక్షిత్‌కు ఓటమి తప్పలేదు. పర్వేశ్ వర్మ దిల్లీ రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉంటారు. 2013లో ఆయన తొలిసారి మహరోలీ శాసనసభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో పశ్చిమ దిల్లీ లోక్‌సభ స్థానంలో 2 లక్షల 68 ఓట్ల తేడాతో సత్తాచాటారు. ఇక 2019లో మళ్లీ పశ్చిమ దిల్లీ నుంచి పోటీ చేసి ఏకంగా 5 లక్షల 78 వేల ఓట్ల భారీ మెజారిటీతో జయకేతనం ఎగరవేశారు. భారీ మెజారిటీలు సాధించే నేతగా బీజేపీలో పర్వేశ్ వర్మకు మంచి పేరుంది.

పర్వేశ్ వర్మ పూర్తి పేరు పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ. ఆయన తండ్రి సాహిబ్ సింగ్ వర్మ 1996 నుంచి 1998 మధ్య దిల్లీ ముఖ్యమంత్రిగా సేవలందించారు. దిల్లీ మాజీ సీఎం మదన్‌లాల్ ఖురానా తర్వాత సాహిబ్ సింగ్ వర్మ ముఖ్యమంత్రి అయ్యారు. 1999లో ఎంపీగా గెలుపొందారు. వాజపేయీ ప్రభుత్వంలో కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా పనిచేశారు. తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తూ రాజకీయాల్లో వచ్చిన పర్వేశ్ ఇప్పుడు సీఎం పదవి రేసులో ముందు నిలిచారు. బీజేపీ అధిష్ఠానం ఆయన పేరును కూడా సీఎం పదవికి పరిశీలిస్తున్నట్లు సమాచారం.

అయితే సీఎం విషయంపై పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ మాట్లాడారు. "మార్పును కోరుకుంటూ బీజీపైపై విశ్వాసం ఉంచి గెలిపించిన దిల్లీ ప్రజలకు నా ధన్యవాదాలు. ప్రధాని మోదీ నేతృత్వంలో కేంద్రప్రభుత్వంతో కలిసి డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. అయితే ముఖ్యమంత్రి ఎవరనేది అధిష్ఠానమే నిర్ణయిస్తుంది" అని ఓ జాతీయ మీడియా అడిగిన ప్రశ్నకు పర్వేశ్ సమాధానమిచ్చారు.

# మణిపుర్ సీఎం బీరెన్ సింగ్ రాజీనామా

మణిపుర్ సీఎం బీరెన్ సింగ్ రాజీనామా చేశారు. ఇంఫాల్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్ అజయ్ కుమార్ భల్లాకు ఆయన తన రాజీనామా లేఖను సమర్పించారు. ఆయన వెంట బీజేపీ, ఎన్‌పీఎఫ్ పార్టీలకు చెందిన 14 మంది ఎమ్మెల్యేలు, మణిపుర్ రాష్ట్ర బీజేపీ చీఫ్ ఎ.శారద, పార్టీ సీనియర్ నేత సంబిత్ పాత్ర ఉన్నారు. ఫిబ్రవరి 10 నుంచి మణిపుర్ అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. ఈ సెషన్‌లో బీరెన్ సింగ్‌పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెడతామని కాంగ్రెస్ పార్టీ శుక్రవారం రోజు(ఫిబ్రవరి 7న) ప్రకటించింది.

ఈ అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు శనివారం రోజు (ఫిబ్రవరి 8న) అధికార ఎన్‌డీఏ కూటమి ఎమ్మెల్యేలతో బీరెన్ సింగ్ ముఖ్యమంత్రి సచివాలయంలో భేటీ అయ్యారు. బీజేపీ పెద్దల నుంచి పిలుపు రావడం వల్ల ఆదివారం ఉదయం బీరేన్ సింగ్ హుటాహుటిన దిల్లీకి వెళ్లారు. అక్కడ కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయ్యారు. దిల్లీ నుంచి ఇంఫాల్‌కు తిరిగి వచ్చిన వెంటనే బీరేన్ సింగ్ నేరుగా రాజ్‌భవన్‌కు వెళ్లి, గవర్నర్ అజయ్



కుమార్ భల్లాకు రాజీనామా లేఖను అందించారు. మణిపుర్ అసెంబ్లీ సెషన్‌కు సరిగ్గా ఒకరోజు ముందు ఈ పరిణామం జరగడం రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది.

**'అందుకు గర్విస్తున్నా'**

బీరెన్ సింగ్ తన రాజీనామా లేఖలో కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఇన్నేళ్ల పాటు మణిపుర్ ప్రజలకు సేవ చేసినందుకు గర్విస్తున్నట్లు చెప్పారు. తనకు ఈ గొప్ప అవకాశాన్ని కల్పించినందుకు కేంద్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటానని ఆయన తెలిపారు. మణిపుర్ అభివృద్ధి కోసం తన హయాంలో చేపట్టిన చాలా ప్రాజెక్టులకు కేంద్ర సర్కారు నుంచి పూర్తి సహకారం లభించిందన్నారు.

ఫిబ్రవరి 10 నుంచి జరగనున్న మణిపుర్ అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాలన్నీ లేవనెత్తుతామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన నేపథ్యంలో బీజేపీ హైకమాండ్ రంగంలోకి దిగి మణిపుర్‌లోని ఎన్‌డీఏ ప్రభుత్వంలో దిద్దుబాటు చర్యలకు పూనుకుంది. ఈక్రమంలోనే బీరెన్ సింగ్‌ను దిల్లీకి పిలిపించి, మణిపుర్ హింసాకాండతో ముడిపడిన పలు అంశాలపై ఆయనతో చర్చించింది. ఆ వెంటనే ఆయన ఇంఫాల్‌కు తిరిగొచ్చి రాజీనామా చేయడం గమనార్హం. మణిపర్‌లో దాదాపు రెండేళ్ల పాటు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మెయితీ, కుకీ తెగల మధ్య ఈ ఘర్షణలు జరిగాయి. 2023 సంవత్సరం మే 3న మొదలైన ఈ ఘర్షణల్లో ఎంతోమంది మాన, ప్రాణాలు నష్టం జరిగింది. దాదాపు 250 మందికిపైగా చనిపోయారు. 65వేల మందికిపైగా నిరాశ్రయులయ్యారు.

# కొత్త ఎమ్మెల్యేల్లో 31మందిపై క్రిమినల్ కేసులు

-మొదటిపేజీ తరువాయి

విశ్లేషించి ఈ నివేదికను ఏడీఆర్ రూపొందించింది. ఎమ్మెల్యేలుగా ఎన్నికవుతున్న వారిలో తీవ్ర నేరాలకు పాల్పడినవారు కూడా ఉండటాన్ని ఆందోళనకర అంశంగా ఏడీఆర్ పేర్కొంది. దిల్లీలో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల్లో 17 మందిపై తీవ్ర నేరాభియోగాలు ఉన్నాయని తెలిపింది. వీరిలో పలువురిపై హత్యాయత్నం, మహిళలపై నేరాలతో ముడిపడిన అభియోగాలు నమోదైనట్లు వెల్లడించింది. ఈసారి ఎన్నికైన ఒక ఎమ్మెల్యేపై హత్యాయత్నం కేసులు, మరో ఇద్దరిపై మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులు ఉన్నట్లు అఫిడవిట్లలోని సమాచారంతో వెల్లడైంది.

2020లో జరిగిన దిల్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేలు అయిన 37 మందిపై తీవ్ర నేరాభియోగాలు ఉన్నట్లు ఏడీఆర్ గుర్తుచేసింది. ప్రస్తుతం పార్టీలవారీగా చూస్తే బీజేపీ తరఫున గెలిచిన 48 మంది ఎమ్మెల్యేలలో 16 మందిపై, ఆప్‌నకు చెందిన 22 మంది ఎమ్మెల్యేల్లో 15 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. బీజేపీకి చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలు, ఆప్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలపై తీవ్ర నేరాభియోగాలు ఉన్నాయి.

**70 మంది ఎమ్మెల్యేలకు రూ.1,542 కోట్ల ఆస్తులు**

దిల్లీ పోల్స్‌లో కొత్తగా ఎన్నికైన 70 మంది ఎమ్మెల్యేలకు మొత్తం రూ.1,542 కోట్ల ఆస్తులు ఉన్నాయని ఏడీఆర్ నివేదిక తెలిపింది. ఈ లెక్కన ప్రస్తుతం దిల్లీలోని ఒక్కో ఎమ్మెల్యేకు సగటున రూ.22.04 కోట్ల ఆస్తి ఉంది. 2020లో దిల్లీలో ఒక్కో ఎమ్మెల్యే సగటు ఆస్తి విలువ కేవలం రూ.14.29 కోట్లే. అంటే ఈసారి ఎన్నికల్లో మరింత సంపన్నులే పోటీ చేశారు. ఆస్తులపరంగా బీజేపీ ఎమ్మెల్యేలే టాప్‌లో ఉన్నారు. ఈ పార్టీకి చెందిన ఎమ్మెల్యేల సగటు ఆస్తి విలువ రూ.28.59 కోట్లుగా ఉంది. ఆప్ ఎమ్మెల్యేల సగటు ఆస్తి విలువ రూ.7.74 కోట్లే. రూ.115 కోట్ల నుంచి రూ.259 కోట్ల రేంజులో ఆస్తిపాస్తులను కలిగిన ముగ్గురు బీజేపీ అభ్యర్థులు ఈ ఎన్నికల్లో గెలిచారు. ఇక ఇదే సమయంలో ఆప్ నుంచి గెలిచిన ముగ్గురు ఎమ్మెల్యేల ఆస్తి విలువ రూ.20 లక్షలలోపే ఉంది.

**అప్పుల్లో నంబర్ 1 పర్వేశ్ వర్మ**

ఈసారి దిల్లీ ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యేల్లో 44 శాతం మందికి రూ.10 కోట్లకుపైగా ఆస్తులు ఉన్నాయి. కేవలం 3 శాతం




మందికే రూ.20 లక్షలలోగా ఆస్తిపాస్తులు ఉన్నాయి. 23 మంది ఎమ్మెల్యేలు తమకు రూ.1 కోటికిపైగా అప్పులు ఉన్నాయని ప్రకటించారు. అప్పుల విషయంలో అరవింద్ కేజ్రీవాల్‌పై గెలిచిన బీజేపీ నేత పర్వేశ్ వర్మ నంబర్ 1 స్థానంలో ఉన్నారు. ఈయనకు ఏకంగా రూ.74 కోట్ల అప్పులు ఉన్నాయట. అత్యంత సంపన్న బీజేపీ ఎమ్మెల్యేల్లో కర్నైల్ సింగ్ (రూ.259.67 కోట్లు), మంజిందర్ సింగ్ సిర్సా (రూ.248.85 కోట్లు), పర్వేశ్ వర్మ (రూ.115.63 కోట్లు) ఉన్నారు.

**విద్యార్హతలు, వయస్సు**

దిల్లీలో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలలో 64 శాతం మంది డిగ్రీ అంతకంటే ఎక్కువ విద్యార్హతలను కలిగి ఉన్నారు. ఐదోతరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుకున్నామని 33 శాతం మంది ఎమ్మెల్యేలు అఫిడవిట్లలో ప్రకటించారు. కొత్త ఎమ్మెల్యేల్లో 67 శాతం మంది 41 నుంచి 60 ఏళ్లలోపువారు, 20 శాతం మంది 60 ఏళ్లకు పైబడిన వారు ఉన్నారు. 2020 ఎన్నికల్లో 8 మంది మహిళలు దిల్లీ అసెంబ్లీకి ఎన్నికవగా, ఈసారి ఐదుగురు వనితలే ఎన్నికయ్యారు. వివిధ పార్టీలకు చెందిన 22 మంది ఎమ్మెల్యేలు వరుసగా మరోసారి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. వీరి సగటు ఆస్తులు 2020 ఎన్నికల నాటితో పోలిస్తే 25 శాతం మేర పెరిగి రూ.7.04 కోట్ల నుంచి రూ.8.83 కోట్లకు పెరిగాయి.

**ఆప్ నుంచి ఆమె ఒక్కరే**

బీజేపీ తరఫున ప్రస్తుతం నలుగురు మహిళా ఎమ్మెల్యేలు ఉన్నారు. ఆప్ నుంచి అతిశీ ఒక్కరే మహిళా ఎమ్మెల్యే. 2020లో ఆప్ నుంచి అత్యధికంగా 8 మంది మహిళలు ఎమ్మెల్యేలు అయ్యారు. కొత్త ఎమ్మెల్యేలలో 61 శాతం మంది తమ ప్రొఫెషన్ రాజకీయాలు లేదా సామాజిక సేవ అని వెల్లడించారు. 2020 ఎన్నికల్లో 67 శాతం మంది ఈ విధమైన సమాచారమిచ్చారు. బిజినెస్‌ను ప్రొఫెషన్‌గా వెల్లడించిన ఎమ్మెల్యేల సంఖ్య 29 శాతం నుంచి 49 శాతానికి పెరిగింది. దిల్లీ అసెంబ్లీకి ఎన్నికైన ఎమ్మెల్యేల సగటు వయసు 52 ఏళ్లు. ఈ వివరాలను పీఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ నివేదికలో ప్రస్తావించారు.

## ఓఆర్ఆర్‌టోల్ టెండర్లపై సిట్

-మొదటిపేజీ తరువాయి

విచారణకు రంగం సిద్ధమైంది. ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత డిసెంబరులో అసెంబ్లీలో ప్రకటించారు. ఈ క్రమంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలోని ఓ కీలక ఉన్నతాధికారి నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. దీనిపై త్వరలోనే అధికారిక ఉత్తర్వులు జారీ కానున్నట్లు తెలిసింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2023 ఏప్రిల్‌లో ఐఆర్?బీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ అనే సంస్థకు రూ.7 వేల 380 కోట్లకు ఓఆర్?ఆర్?ను టోల్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ విధానంలో 30 ఏళ్లకు లీజుకిచ్చారు. అప్పటి వరకు ఓఆర్ఆర్ నిర్వహణతో పాటు టోల్ వసూళ్ల ప్రక్రియ హెచ్‌ఎండీఏ పరిధిలో ఉండగా, ఐఆర్‌బీ చేతికి వెళ్లింది. ఏటా టోల్ వసూళ్ల కింద సుమారు రూ.400 నుంచి రూ.450 కోట్ల ఆదాయం సమకూరుతున్న క్రమంలో తక్కువ మొత్తానికే లీజును ఖరారు చేయడంపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఈ వ్యవహారంలో రూ.1000 కోట్లు చేతులు మారాయని అప్పట్లో పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అయితే నిబంధనల ప్రకారమే టెండర్ల ప్రక్రియ జరిగిందని హెచ్?ఎండీఏ అప్పటి కమిషనర్ అర్వింద్ కుమార్ సమాధానమిచ్చారు. ఆ కంపెనీలను ఎవరైనా ఒత్తిడి చేశారా? : ఈ క్రమంలో సీఎం అయిన తర్వాత ఇటీవల అసెంబ్లీలో సిట్ ఏర్పాటుపై రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. సిట్ ఏర్పాటయ్యాక ప్రాథమిక దర్యాప్తు క్రమంలో ప్రధానంగా ఓఆర్?ఆర్? టోల్ టెండర్ల ప్రక్రియపై దృష్టి సారించే అవకాశముంది. ఓఆర్?ఆర్?ను లీజుకు ఇచ్చేందుకు బిడ్ల దాఖలుకు హెచ్?ఎండీఏ 2023 మార్చి నెలాఖరు వరకు గడువు ఇచ్చింది. బిడ్ల దాఖలుకు తొలుత 11 కంపెనీలు ఆసక్తి చూపాయి. చివరకు నాలుగే కంపెనీలు ఐఆర్?బీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, ఈగల్ ఇన్‌ఫ్రా ఇండియా లిమిటెడ్, దినేశ్ చంద్ర ఆర్ అగర్వాల్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్, గవార్ కన్‌స్ట్రక్షన్ లిమిటెడ్‌లు పోటీపడ్డాయి. వీటిలో ఐఆర్‌బీ ఎల్?-1గా నిలిచి బిడ్‌ను దక్కించుకుంది. అయితే మిగిలిన కంపెనీలు ఎందుకు అనాసక్తి కనబరిచాయి? అందుకు ఎవరైనా ఒత్తిడి చేశారా? అన్న అంశంపై సిట్ ఆరా తీసే అవకాశం కనిపిస్తోంది. ఇతర రాష్ట్రాల్లోని రహదారుల లీజు ఒప్పందాల గురించీ పరిశీలించనున్నట్లు సమాచారం. దేశవ్యాప్తంగా పలు జాతీయ రహదారులనూ టీవోటీ విధానంలోనే లీజుకు ఇవ్వడంతో, వాటిపైనా అధ్యయనం చేసే అవకాశం కనిపిస్తోంది. ఐఆర్?బీకి లీజు అప్పగించే నాటికి టోల్ వసూళ్లు రోజుకు సుమారు రూ.కోటి 20 లక్షలు ఉండగా, ఇప్పుడు దాదాపు రూ.2 కోట్ల వరకు ఉంటున్నాయి. అప్పట్లో ఓఆర్?ఆర్?పై నిత్యం 1.3 లక్షల వాహనాలు రాకపోకలు సాగించేవి. ఇప్పుడు వాటి సంఖ్య పెరిగింది. ఈ లెక్కన 30 ఏళ్ల కాలంలో టోల్ వసూళ్ల ద్వారా పెద్దఎత్తున నిధులు సమకూరే అవకాశముందని, అయినా రూ.7 వేల 380 కోట్లకే బిడ్ అప్పగించడంలో మతలబేంటి? ఈ టెండర్‌తో హెచ్?ఎండీఏకు ఎంత నష్టం వాటిల్లిందనే అంశాలపై సిట్ దృష్టి సారించనుంది.

## ప్రపంచానికే రోల్‌మోడల్‌గా తెలంగాణ

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యమన్న ముఖ్యమంత్రి తగ్గట్టుగానే స్కిల్ యూనివర్సిటీ దిశగా అడుగులేస్తున్నామని తెలిపారు. ప్రపంచానికే రోల్ మోడల్‌గా తెలంగాణ : తెలంగాణను ప్రపంచంలో మోడల్‌గా తీర్చిదిద్దాలనే ప్రయత్నంలో ఉన్నానని రేవంత్ రెడ్డి వెల్లడించారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు కాపాడుకునేందుకు దక్షిణాది రాష్ట్రాలు చేతులు కలపాలని పిలుపునిచ్చారు. సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయడం వల్లే తెలంగాణ ప్రజలు ఆమెను ప్రేమిస్తున్నారన్నారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ చేసిందేమీ లేదని రేవంత్ మండిపడ్డారు. కనీసం 25 వేల కోట్ల పెట్టుబడులు తీసుకురాలేకపోయారన్నారు.

"రాజకీయ పార్టీలది పరిమిత పాత్ర. ప్రజలు కలిసి రావాలి. ఇది ప్రజాస్వామ్యానికి ముప్పు అని దక్షిణ భారతదేశ ప్రజలు ఆలోచించాలి. నరేంద్ర మోదీ, బీజేపీ నేతలు ప్రతిదాన్ని ఆక్రమించుకోడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రతిదీ చేతివేళ్లతో నియంత్రించాలని అనుకుంటున్నారు. కాబట్టి మనం స్పందించాల్సిన సమయం ఇది. మీరు ఏ రాజకీయ పార్టీని గానీ, రాజకీయ నాయకుడిని గానీ అడిగితే, వారికి సొంత ఎజెండా ఉంటుంది. వారు ఈ అంశం ద్వారా కొన్నింటిని పరిష్కరించుకోవాలని అనుకుంటున్నారు. అందుకే ప్రజలు కలిసి రావాలి, మనం ఎవరితోనైనా పోరాడాలి. అవసరమైతే దీనిపై చొరవ తీసుకోవడానికి నేను సిద్ధం'

**విద్యా, నైపుణ్యాలే ప్రభుత్వ తొలి ప్రాధాన్యతలు**

ప్రపంచంలో హైదరాబాద్‌కు ముఖ్యస్థానం ఉండేలా ప్రణాళిక అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రైతులకు కనీస మద్దతు ధర, క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్, స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీలు తమ ప్రభుత్వంలో కలికితురాయి లాంటివని వెల్లడించారు. విద్యా, నైపుణ్యాలే తమ ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యమన్న ముఖ్యమంత్రి తగ్గట్టుగానే స్కిల్ యూనివర్సిటీ దిశగా అడుగులేస్తున్నామని తెలిపారు.

**సామాజిక న్యాయదినోత్సవంగా ఫిబ్రవరి 4**

కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాలను అసెంబ్లీలో ప్రకటించామని తెలిపారు. ఇకనుంచి ఫిబ్రవరి 4 తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. ఇంత అభివృద్ధి సాధిస్తున్న తెలంగాణకు కేంద్ర సహకారం ఉండాలా వద్దా అని రేవంత్ ప్రశ్నించారు

## ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన మరో భారీ ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు హతమయ్యారు. పలువురు గాయపడ్డారు. ఈ ఘటనలోనే ఇద్దరు సైనికులు ఇద్దరు జవాన్లు కూడా ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరికి తీవ్ర గాయలయ్యాయి. మావోయిస్టుల కోసం డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, కోబ్రా బృందాలు గాలింపు కొనసాగిస్తున్నాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. పశ్చిమ బస్తర్ ప్రాంతంలో శుక్రవారం మావోయిస్టుల కదలికలకు సంబంధించి భద్రతా దళాలకు కీలక సమాచారం అందింది. దీంతో బీజాపుర్ జిల్లాలోని ఇంద్రావతీ నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో ఆదివారం భద్రతా బలగాలు యాంటీ మావోయిస్టు ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలోనే మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 31 మంది మావోయిస్టులు మృతిచెందగా, పలువురు గాయపడ్డారు. ఈ ఘటనపై బస్తర్ ఐజీ పి.సుందర్‌రాజు స్పందించారు .భద్రతా దళాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో 31 మంది మావోయిస్టులు మరణించినట్లు ధ్రువీకరించారు. ఛత్తీస్‌గఢ్ చరిత్రలోనే రెండో భారీ ఎన్‌కౌంటర్‌గా దీన్ని పేర్కొంటున్నారు. గతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో 41 మంది మావోయిస్టులు మృతి చెందారు. 2026 నాటికి మావోయిస్టులను కేంద్ర ప్రభుత్వం తుడిచిపెడుతుందని జనవరి 6న కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పేర్కొన్న నేపథ్యంలో ఆపరేషన్లు వేగవంతమయ్యాయి.

**నక్సలిజం వల్ల ఏ పౌరుడూ ప్రాణాలు కోల్పోకూడు : అమిత్ షా**

ఈ ఘటనపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. దేశాన్ని నక్సల్స్ రహితంగా మార్చే దిశగా భద్రతాదళాలు భారీ విజయాన్ని సాధించాయని తెలిపారు. వచ్చే ఏడాది మార్చినాటికి నక్సలిజాన్ని పెకిలించివేస్తామని 'ఎక్స్' వేదికగా పునరుద్ఘాటించారు. "ఛత్తీస్‌గఢ్‌లో చేపట్టిన భారీ ఆపరేషన్‌లో 31 మంది మావోయిస్టులను భద్రతాబలగాలు మట్టుబెట్టాయి. అదేవిధంగా పెద్ద మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నాయి. మానవత్వానికి వ్యతిరేకమైన నక్సలిజాన్ని అంతం చేసే ప్రయత్నంలో ఇద్దరు జవాన్లను కూడా కోల్పోయాం. ఈ అమరవీరులకు దేశం ఎప్పుడూ రుణపడి ఉంటుంది. 2026 మార్చి 31 నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామనే సంకల్పాన్ని కూడా పునరుద్ఘాటిస్తున్నాను. దేశంలోని ఏ పౌరుడూ దాని కారణంగా ప్రాణాలు కోల్పోకూడదు" అని అమిత్ షా పేర్కొన్నారు.

## ఫలించని 'దిల్లీ మోడల్'!

-మొదటిపేజీ తరువాయి

పంజాబ్‌లో ఎలా మద్దతు లభిస్తుందని చెప్పారు. దిల్లీలో ఆప్ అనుసరించిన విధానానికి ఎలాంటి ఫలితం వచ్చిందో, అదే మోడల్‌ను అమలు చేస్తున్న పంజాబ్‌కు అదే పరిస్థితి ఎదుర్కొనే అవకాశం ఉందని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంట్ అండ్ కమ్యూనికేషన్ ఛైర్మన్ ప్రమోద్ కుమార్ అన్నారు. అలాంటి పరిస్థితులు రాకుండా ఉండాలంటే పంజాబ్‌లో నిర్దిష్ట ప్రణాళిక అమలు చేయాల్సి ఉంటుందని తెలిపారు. పంజాబ్‌లో దిల్లీ మోడల్ పనిచేయదనే పాఠాన్ని వాళ్లు నేర్చుకోవాల్సి ఉంటుందన్నారు. దాదాపు దశాబ్దం పాటు దిల్లీని పాలించిన ఆమ్ ఆద్మీ పార్టీ పొరుగు రాష్ట్రాలపై ప్రభావాన్ని చూపించేందుకు ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో పంజాబ్‌లో ఉచిత కరెంటు, మహిళలకు నెలకు రూ.వెయ్యి, విద్యతోపాటు మెరుగైన ఆరోగ్య సదుపాయాలతో దిల్లీ తరహాలో అభివృద్ధి చేస్తామని ఆప్ హామీ ఇచ్చింది. 2022లో పంజాబ్‌లో 117 స్థానాలకు గాను 92 చోట్ల విజయం సాధించి అధికారం చేపట్టింది. 2024లో లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం 13స్థానాలకు గాను కేవలం మూడు స్థానాల్లోనే విజయం సాధించగలిగింది. ఇక దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పంజాబ్ సీఎం భగవంత్ మాన్ సహా మంత్రులు, ఆప్ అగ్రనేతలు విస్తృత ప్రచారం చేశారు. పంజాబ్‌లో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పినప్పటికీ, దిల్లీ ప్రజలు మాత్రం ఏ మాత్రం మొగ్గు చూపలేదు. దీంతో రానున్న రోజుల్లో పంజాబ్‌లో ఆప్‌నకు సవాళ్లు ఎదురుకావడమమే కాకుండా 2027 అసెంబ్లీ ఎన్నికల ముందు విపక్షాలకు ఒక మంచి అవకాశంగా మారిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇదే సమయంలో నేతలు ప్రలోభాలకు గురికాకుండా చూసుకోవడం, పార్టీని ఏమేరకు పటిష్టంగా ఉంచుతుందనే విషయంపైనే ఆప్ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు.

## హడలెత్తిస్తున్న బీటెక్ ఫీజులు

ఇక నుంచి బీటెక్ చదువులంటే తల్లిదండ్రులు భయపడేంతలా కొత్త ఫీజులు రానున్నాయి! ఇంజినీరింగ్ కళాశాలలు అడుగుతున్న ఫీజులు వింటేనే వారి గుండెలు అదిరిపోవాల్సిందే. ఎందుకంటే ఇంజినీరింగ్ కళాశాలలు ఇప్పుడున్న వార్షిక రుసుములను భారీగా పెంచాలని భావిస్తున్నాయి. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను కళాశాల యాజమాన్యాలు తెలంగాణ ప్రవేశాలు, రుసుముల నియంత్రణ మండలికి సమర్పించాయి. ఈ ప్రతిపాదనల్లో పలు కాలేజీలు ఏకంగా 50 నుంచి 80 శాతం ఫీజులను పెంచాలని కోరుతున్నాయి. ఇందులో సీబీఐటీ ఏకంగా రూ.2.94 లక్షల ఫీజును ప్రతిపాదించగా, ఐదు కళాశాలలు రూ.2 లక్షలు మించి, 60కి పైగానే కళాశాలలు రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు ఫీజు కోరుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం మాత్రం రాష్ట్రవ్యాప్తంగా 33 కళాశాలల్లో రూ.లక్ష, ఆపై ఫీజు ఉండగా, ఈసారి మాత్రం ఆ కాలేజీల సంఖ్య రెట్టింపు అయ్యే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది. దీంతో తొలిసారిగా పలు కళాశాలల్లో ఫీజు రూ.2 లక్షల మార్కును దాటే అవకాశం ఉందని భావిస్తున్నారు. ప్రతి మూడేళ్లకోసారి రాష్ట్రంలో ఇంజినీరింగ్ ఫీజులను సవరిస్తున్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో వసూలు చేస్తున్న ఫీజులను 2022లో నిర్ణయించారు. ఈ ఫీజులే 2022-23, 2023-24, 2024-25 విద్యా సంవత్సరాల్లో చేరిన విద్యార్థులకు వర్తిస్తాయి.

## బిజెపి శ్రేణుల సంబరాలు







**బెల్లంపల్లి, ఫిబ్రవరి 09(ప్రజాజ్యోతి) :** బెల్లంపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఢిల్లీలో ఘన విజయం సాధించిన సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోనీ అంబేద్కర్ చౌరస్తాలో టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచుతూ సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు పట్టి వెంకట కృష్ణ పాల్గొనడం జరిగింది. వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా సారథ్యంలో ఢిల్లీలో 27 సంవత్సరాల తర్వాత బిజెపి అధికారంలోకి వచ్చింది ప్రజలు అవినీతి ప్రభుత్వం అయినా ఎఎపి పార్టీని ఓడించి తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి చూసి ఢిల్లీ ప్రజలు భారతీయ జనతా పార్టీకి అధికారం కట్టబెట్టారని అన్నారు. ప్రపంచ దేశాలు భారత దేశం వైపు చూసి భారత దేశాన్ని స్ఫూర్తిగా తీసుకునే దిశగా నరేంద్ర మోడీ గారు పని చేస్తే భారత దేశంలో ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం నరేంద్ర మోడీ ని తక్కువ చేసి చూపడం సిగ్గు చేటు అని, తెలంగాణలో అబద్దపు హామీల చెప్పి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చి బిజెపి తెలంగాణకి ఏమిచ్చింది అని గాడిద గుడ్డు అని హేళన చేయడాన్ని ఖండిస్తూ ముందుగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి అని గుర్తు చేస్తూ...ఢిల్లీలో గుండు సున్నా సీట్లు రావడన్ని కాంగ్రెస్ పార్టీ పతనానికి నాంది అని అన్నారు. మొన్న హర్యానా, నిన్న మహారాష్ట్ర, ఇప్పుడు ఢిల్లీ లొ బిజెపి విజయం సాధించి కాంగ్రెస్ ని బొందపెట్టడం జరిగింది. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోని తెలంగాణలొ ప్రజలకు ఇచ్చిన హామీలు నేరవేర్చాలని అన్నారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మేధావులు అలోచించి బిజెపి అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ పానుగంటి మధు జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారపు శ్రావణ్ పట్టణ కార్యదర్శి సల్లం సుమలత బూత్ అధ్యక్షులు పులి ప్రశాంత్ పుల్లూరి రాము కోదాటి స్వర్ణలత కోదాటి కళావతి చింత కింది లావణ్య ఎర్రోజు శ్రీనివాస్ వడ్నాల స్వామి గౌడ్ షేక్ బాబా పోతురాజుల శంకర్ గంపల చంద్రమౌళి మాదాసు ప్రీతం కార్యకర్తలు మరియు నాయకులు నరేంద్ర మోడీ గారిఅభిమానులుకార్యకర్తలు మరియు నాయకులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో అటుకెక్కిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు




**బెల్లంపల్లి, ఫిబ్రవరి 09(ప్రజాజ్యోతి):** ఎంసీపీఐయు పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ అప్పటి. బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల హైవే దగ్గర కోట్ల రూపాయలతో కట్టించిన డబుల్ బెడ్ రూములు బెల్లంపల్లి ప్రజలకు కలగానే మిగిలిపోయాయి ఎలక్షన్ల ముందు కల్లిబొల్లి మాటలు చెబుతూ గల్లి గల్లి తిరుగుతూ వంగి వంగి దండాలు పెడుతూ గద్దెనెక్కిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా కన్నాల దగ్గర్లో ఉన్న డబల్ బెడ్ రూములు పేదలకు అందించాలని ఎంతో మంది నిరుపేదలు ఇల్లు లేక ఇళ్ల స్థలాలు లేక నరకయాతన అనుభవిస్తున్నారని అనవసరంగా కట్టించిన డబుల్ బెడ్ రూములు వానకు తడిచి ఎండకు ఎండేసరికి డబల్ బెడ్ రూములు పగుళ్లు తేలి దేనికి పనికిరాకుండా పోతుందని బెల్లంపల్లి నియోజకవర్గ ఓట్లతో గెలిచిన గడ్డం వినోద్ వెంకటస్వామి స్పందించి ఏ పద్ధతిలో ఇచ్చిన మంచిదే కానీ పేద ప్రజలకు అందే విధంగా చూడాలని అన్నారు అలాగే 76 జీవోలో ఇచ్చిన పట్టాలు బెల్లంపల్లిలో కొంతమందికే రావడం చాలా విడ్డూరంగా ఉంది వేలకు వేలు బ్యాంకులలో డబ్బులు కట్టి చాలామంది నిరుపేదలు ఎదురుచూస్తున్నారని పట్టాల విషయంలో కూడా ఎమ్మెల్యే , సంబంధిత కలెక్టర్ , ఆర్డీవో స్పందించి బెల్లంపల్లి పట్టణ ప్రజలకు తోడుగా నిలవాలని కోరడం జరిగింది లేనియెడల ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో తగు ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో తొగారి రాహుల్,, ఆకాష్, రవి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బి ఆర్ ఎస్ పార్టీ 28 వ వార్డ్ మహిళా ప్రెసిడెంట్ నాజిమా అలీ



**బెల్లంపల్లి,09(ప్రజాజ్యోతి) :** ఇటీవల అకస్మాత్తుగా ప్రమాదంలో 28వ వార్డ్ కి చెందిన రాళ్ల బండి భాగ్యవతి మృతి చెందిన విషయం తెలుసుకొని ఆదివారం రోజున వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన, బి ఆర్ ఎస్ పార్టీ 28వ వార్డు మహిళా ప్రెసిడెంట్ నాజిమా అలీ వారితోపాటు వార్డు ప్రెసిడెంట్ గద్దెల ధర్మేందర్ ,వార్డ్ మహిళా నాయకులు రమ,రవళి,తదితరులు పాల్గొన్నారు..

# ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా కనకాపూర్ లో రాస్తారోకో

**అరగంటలోపు స్తంభించిన 222 నేషనల్ హైవే రోడ్**

**వర్గీకరణ అన్యాయమని - అసెంబ్లీ తీర్మాణాన్ని ఉపసంహరించు కోవాలని మెట్టు ప్రసాద్ డిమాండ్**





**లక్ష్మణ చాంద, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి) :** ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా మండలంలోని కనకాపూర్ గ్రామంలో గల ప్రధాన చౌరస్తాలో మాల మహానాడు ఆద్వర్యంలో ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆదివారం రాస్తారోకో నిర్వహించింది. దీని వలన అరగంటపాటు వాహనాలు ఎక్కడికక్కడ స్తంబించి పోయాయి. ఈ సంధర్భంగా వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మండల అధ్యక్షుడు మెట్టు ప్రసాద్ మాట్లాడారు. ఎస్సి వర్గీకరణ చేయటం సామాజిక న్యాయ సూత్రాలకు విరుద్దమని అన్నారు. బహుజన వాదంతో రాజ్యాధికారం చేజిక్కుంచుకునే దిశగా ఎస్సి,ఎస్టి,బిసి,మైనారిటీ లంతా కలిసి అడుగులేస్తున్న సమయంలో పార్టీలన్ని కలిసి మందక్రిష్ణ,హమారా ప్రసాద్ లాంటి వ్యక్తులను పెంచి పోషించి బహుజన రాజ్యాధికారానికి తూట్లు పొడిచాయని ఆవేధన వ్యక్తం చేశారు. ఎంత సేపు మాలలు దోచుకున్నారని విమర్శిస్తున్న మందక్రిష్ణకు వందల ఏండ్లు శూద్రులను ఆర్థికంగా,సామజికంగా దోచుకున్నారని అగ్రవర్ణాలను విమర్శించే ధమ్ము ఉందా అని ప్రశ్నించారు. మందక్రిష్ణ బ్లాక్ మేయిల్ రాజకీయాలకు తలొగ్గి అసెంబ్లీలో తీర్మాణం చేసి సిఎం రేవంత్ రెడ్డి ఆయన స్తాయిని తగ్గించుకున్నారని ఎద్దేవా చేశారు. బిజేపి కి ఓట్లు వేయించిన మందక్రిష్ణకు అదికార కాంగ్రెస్ పార్టి తలొగ్గటం సిగ్గుచేటన్నారు. మంద క్రిష్ణ చెప్పినట్లు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నడుచుకోవటం ఆత్మ హత్య చేసుకున్నట్లేనని విమర్శించారు. 2004 లో వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు లేదని తీర్పు ఇచ్చిన సుప్రీం ధర్మాసనం 2024 లో రాష్ట్రాలకు అధికారం ఉందని చెప్పటం రాజ్యాంగాన్ని అపహాస్యం చేసినట్లే ఉందని మండిపడ్డారు. ఏ పార్టీ అధికారంలొ ఉంటే ఆ పార్టీ కి అనుకూలంగా తీర్పు రావటం న్యాయ వ్యవస్థ పట్ల విశ్వాసం కోల్పోయె పరిస్తితి నెలకొందని ఆవేధన వ్యక్తం చేశారు. సామాజికంగా అంటరాని తనం,వెనుకబాటు తనం నిర్మూలన కోసం అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ లను రాజకీయ పలుకుబడి,బ్లాక్ మెయిలింగ్,జనాభా ధామాష ప్రకారం నిర్ణయించటం న్యాయ వ్యవస్థను భ్రష్టు పట్టించటమేనని అన్నారు. ఇప్పటికైనా సిఎం రేవంత్ రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వం పునబీ సమీక్షించి తీర్మానాన్ని రద్దు చేసి యాదావిధి ఎస్సి రిజర్వేషన్ ని లన్నారు. ఈ కార్యక్రమంలొ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన మాలలు అధిక సంఖ్యలొ పాల్గొన్నారు.

# మెప్మాలో.. మేక్కుడేనా



- -అవినీతికి ఆదాయ వనరు అడ్డాగా మారిన మెప్మా
- -మహిళల ఆర్థిక స్వావలం బనకు తోడ్పడేనా....
- -రుణాల పేరుతో రూటు సపరేటే నా?
- -పెద్ద నగరాలలో పేదల పేదరిక నిర్మూలనకు ఉపయోగపడేనా
- -పెద్దల కోసమా పేదల కోసమా పథకం
- -పట్టణ ప్రాంతాల్లోని అత్యంత పేదల లక్ష్యం నెరవేరేనా?
- -నీరుగార్చడమేనా?
- -స్వయం సంఘాలకు సహా యం దేవుడెరుగు
- -స్కాములు మాత్రం అధికారు లెరుగు
- -దృష్టి సారించని ఉన్నతాధి కా రులు







**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 9, (ప్రజా జ్యోతి):** గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం ని ర్మూలించడానికి ఒకప్పటి తె లుగు దేశం ప్రభుత్వం గ్రామీణ పేదరికం నిర్మూలన పథకం (వె లుగు సంస్థ)ను ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని మారు మూల ఆదిలాబాద్ జిల్లా ఉ ట్నూర్ కేంద్రంగా ప్రారం భిం చింది. ఈ పథకం ద్వారా గ్రా మీణ ప్రాంతాల్లో నెలకొన్న పేద రాకాన్ని నిర్మూలించేందుకు అప్పటి ప్రభుత్వం ప్రత్యేక ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. గ్రామీణ ప్రాంతాల్లో దారిద్ర్య రే ఖకు దిగువన ఉన్న మహిళల కు సంఘాలు ఏర్పాటు చేసి వారికి ఆర్థిక చేయూత నందిం చి, స్వయం ఉపాధి పథకాలు స్థాపింప జేసీ ఆర్థికంగా అభి వృద్ధి చేయాలనే లక్ష్యంతో అ ప్పటి ప్రభుత్వం ఈ సంస్థ ను ప్రారంభించింది. ఈ కార్యక్ర మాన్ని యధావిధిగా మారుతు న్న ప్రభుత్వాలు కొనసాగిస్తూ వస్తున్నాయి. తెలుగుదేశం ప్ర భుత్వం ప్రారంబించి వెల్లిపో యిన ప్పటికీ, ప్రత్యేక తెలంగా ణ రాష్ట్రం ఏర్పాటు అయిన ప్పటికీ ఆ పథకం కొనసాగు తునే ఉంది. ఆ తర్వాత వచ్చి న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథ కం పేరు మార్చి ఇందిరా క్రాంతి పథకం (ఐకెపి) పేరుతో ఈ కా ర్యక్రమాన్ని కొన సాగించింది. మధ్యలో బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినప్పటికీ ఆ ప్రభుత్వం ఏ మాత్రం ఈ పథకంను రద్దు చే యకుండా, పేరు మార్చకుండా యధావిధిగా కొనసాగించింది. ఆ తర్వాత వచ్చిన మళ్ళీ కాం గ్రెస్ ప్రభుత్వం యధావిధిగా ఈ ఇందిరా క్రాంతి పథకం (ఐ కె పి)ని కొన సాగిస్తూనే ఉంది. పట్టణ ప్రాంతాల్లో కూడా పేద ప్రజలు ఉన్నారని వారికి కూడా ఈ పథకం వర్థింప చేయాలని డిమాండ్ పెరగడం వల్ల పట్టణ ప్రాంతాల్లో అంటే మున్సిపాలి టీ కేంద్రాలలో కూడా ఈ పథ కం ప్రారంభించి అమలు చేస్తు న్నారు. మున్సీ పాలీటీలలో పట్టణ పేదరిక నిర్మూలన పథ కం ( మెప్మాసంస్థ)ను ప్రారం భించి అమలు చేస్తున్నారు. అయితే ఈ పథకం (సంస్థ)లో పనిచేసే ఉద్యోగులు పెద్ద ఎ త్తున అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణ లు వెల్లు వెత్తుతున్నాయి. గ్రా మీణ ప్రాంతాలలో పేదరికం ని ర్మూలించేందుకు ఈ పథకం (వెలుగు సంస్థ) పనిచేస్తోంది. పట్టణతాల్లో మెప్మా సంస్థ పని చేస్తోంది..గ్రామాలలో, వార్డుల లో మహిళా సంఘాలను ఏ ర్పాటు చేసి, స్థానిక బ్యాంకుల సహాయంతో, ఉపాధి లేని వారి కి ఉపాధిని కల్పించి పేదరిక నిర్మూలనకు కృషి చేస్తోంది. ప ట్టణ ప్రాంతాల్లో కూడాఈ పథ కాన్ని కొన సాగించాలనే డి మాండ్ రావడంతో ప్రభుత్వా లు పట్టణ పేదరిక నిర్మూలన పథకం (మెప్మా)ని ప్రారంభించి కొనసాగిస్తున్నాయి.

గ్రామీణ ప్రాంతాలలో ఈ పథకం అమ లు సాఫీగా జరుగుతున్నప్పటి కీ పట్టణ ప్రాంతాల్లో మాత్రం పె ద్ద ఎత్తున అవినీతి అక్రమాల ఆరోపణలు ఎదుర్కొంటోంది. పేదరికాన్ని గుర్తించి మహిళా సంఘాలు ఏర్పాటు చేసి వారి కి బ్యాంకు లింకేజీ రుణాలు అందజేస్తూ, స్వయం ఉపాధిని కల్పిస్తూ వారిని ఆర్థికంగా, సా మాజికంగా అభివృద్ధి చేయాల నే లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రా రంభించింది. ఆదిలాబాద్ జిల్లా లో కేవలం ఒకే ఒక మున్సిప ల్ కేంద్రం ఉండడం వల్ల మెప్మా సంస్థ ఆదిలాబాద్ జిల్లా కేంద్రం వరికే పరిమితం అయింది. అ యితే ఇందులో పనిచేసే అధి కారులు, సిబ్బంది పెద్ద ఎత్తున చేతివాటం ప్రదర్శించడం వల్ల ఆశించిన స్థాయిలో అభివృద్ధికి నోచుకోవడం లేదు. పట్టణ పేదరిక నిర్మూలన పథకం పేద ల దరిచేరకుండా అక్రమార్కు ల, పెద్దలదరి చేరుతోంది. పెద్ద ఎత్తున ముడుపులు సమర్పిం చిన వారి చెంతకు చేరుతుం దన్న ఆరోపణలు వినిపిస్తు న్నాయి. ఆదిలాబాద్ పట్టణం లోని ఉన్న ఈ మెప్మా సంస్థ పరిదిలో ఉన్న వార్డులలో పేద లు ఉన్న ప్రాంతాల్లో ఈ పథ కాన్ని అమలు చేయాల్సి ఉం టుంది. ఈ పథకం అమలు చేయడం కోసం ప్రభుత్వం ప్ర త్యేక సిబ్బందిని నియ మించిం ది. ఆదిలాబాద్ మెప్మా సంస్థ పరిదిలో 99 వార్డులలో 2530 మహిళా సంఘాలను (గ్రూపు లు) ఏర్పాటు చేశారు. ఇందు లో దాదాపు 25,670 మంది సభ్యులు ఉన్నారు. వీరికి సేవ లు అందించేందుకు 85 మంది ఆర్ పి లను ప్రభుత్వం నుంచి గౌరవ వేతనం రూ 6 వేలు ప్రతీ నెల చెల్లిస్తూ నియమించారు. ఈ ఆర్ పిల పని తీరును పర్య వేక్షించేందుకు 5 (సిఓలు)క మ్యునటీ ఆర్గనైజర్ లను ని యమించారు. అయితే ఈ సి బ్బంది పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడుతూ పే దలకు అండగా నిలవడం లే దని, పెద్దలకూ అండగా ఉం టున్నారనే ఆరోపణలు ఉన్నా యి. ఈ పథకం వైపు ఉన్నతా ధికారులు ఏమాత్రం దృష్టి సా రించలేకపోతున్నారు. ఈ పథ కంపై దృష్టి సారించినట్లయితే పెద్ద ఎత్తున అవినీతి అక్రమా లు బయట పడే అవకాశాలు ఉన్నాయని పలువురు పేర్కొం టున్నారు. ఈ పథకమును వి జయవంతంగా అమలు చేయ డం కోసం పెద్ద ఎత్తున సిబ్బం దిని నియమించింది. ఈ సిబ్బం ది పెద్ద ఎత్తున అవినీతి అక్ర మాలకు పాల్పడుతూ పేదరిక నిర్మూలనకు పాల్పడకుండా పేదరికంను మరింత పెంచి పో షిస్తుందనే ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. పట్టణ ప్రాం తాల్లో ఈ పథకాన్ని అమలు చే యడం కోసం ఒక జిల్లా స్థాయి ఉన్నతాధికారిని సైతం ప్రభు త్వం నియమించింది. ఆ అధి కారి ప్రతి నెల సమీక్షిస్తున్నారు. కానీ అందులో జరుగుతున్న అ వినీతి అక్రమాల పై ఏమాత్రం దృష్టి సారించలేక పోతున్నార నే ఆరోపణలు పెద్ద ఎత్తున గు ప్పు మంటున్నాయి. పేద మ హిళలను ఆదుకోవడం కోసం బ్యాంకు లింకేజీ రుణాలు పెద్ద ఎత్తున ఈ పథకంలో పనిచేసే సిబ్బంది అందజేస్తున్నారు. ప్ర తి రుణం వెనుక పెద్ద ఎత్తున చేతి వాటం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణ లు వెల్లువెత్తుతున్నా యి. చేతివాటం ప్రదర్శించిన తర్వాతనే రుణాలు మంజూరు చేయిస్తున్నారని, అందులో ప ని చేసేసభ్యులు ఆరోపిస్తున్నా రు. బ్యాంకుల ద్వారా రుణాల ను అందించి ఆర్థికంగా అభి వృద్ధి చేయడం కోసం ఏర్పాటు చేసిన ఈ సంస్థ లోని సిబ్బంది ఇతరులకు, ఆర్థికంగా బలపడి ఉన్న వారికి రుణాలు అంద జే స్తూ ధనవంతులకే బాసటగా నిలుస్తున్నారనే ఆరోపణలు ఉ న్నాయి. ఆదిలాబాద్ మెప్మా సంస్థ పరిదిలో ఉన్న మహిళా సంఘాలకు దాదాపు రూ 19. 91 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజ్ రుణాలు అందజేయా ల్సి ఉండగా రూ 19.67 కోట్లు రుణాలు అందజేశారు. ఇంకా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను ఈ మహి ళా సంఘాలకు అందజేస్తున్నా యి. ఇంతే కాకుండా బ్యాంకు లింకేజీ ద్వారా ఇందిరా మహి ళా శక్తి పథకం పేరుతో మహిళ లకు అనేక సంక్షేమ పథకాల ను అందజేస్తున్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, కోల్డ్ స్టోరేజ్, కన్స్ట్రక్షన్ ఎక్కువ మెంట్ యూనిట్స్, ఈవెంట్ మేనేజ్మెంట్, క్యాటరింగ్ సర్వీ స్, ఫుడ్ ప్రాసెసింగ్ యూని ట్స్, మీ సేవ ఇతర ఎంటర్ప్రై జెస్ తదితర ఉపాధి పథకాల పేరుతో ఆదిలాబాద్ పరిధిలో 18 యూనిట్లను అందజేశారు. స్వయం ఉపాధి పథకం పేరు తో వెజిటేబుల్, ఫ్రూట్ వెండిం గ్ యూనిట్లు, బేకరీ యూని ట్లు, ఫ్యాన్సీ స్టోర్ లు, డైరీ ప్రొ డక్ట్స్ కాట్ లెట్స్, మిల్క్ సౌం డ్స్ సెట్స్, బ్యూటీ వెల్నెస్ సెం టర్స్, టెంట్ హౌస్, సారీ రో లింగ్, డ్రై క్లీనింగ్ సెంటర్, కిరా ణా జనరల్ స్టోర్స్ , ఎస్ హెచ్ జి ప్రొడక్ట్స్ కోట్లెట్స్, ఫుడ్ ట్రా క్స్, ఇతర ఎంటర్ప్రైజెస్ తది తర సంస్థలను దాదాపు 83 ప థకాలను అందజేశారు. అయి తే మహిళలు ఈ సంస్థలను స్థాపించి స్వయం ఉపాధిని పొందుతున్నప్పటికీ ఈ పథ కాల ఏర్పాటు వెనుక పెద్ద ఎ త్తున అవినీతి అక్రమాలు జరి గినట్లు ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. మెప్మా సిబ్బంది పె ద్ద ఎత్తున చేతి వాటం ప్రదర్శిం చినట్లు మహిళా సభ్యులు ఆ రోపిస్తున్నారు. స్వయం ఉ పా ధి కోసం ఆర్థికంగా అభివృద్ధి పరచడం కోసం ఏర్పాటు చేసి న ఈ సంస్థల పై ఉన్నతాధికా రులు దృష్టి సారించ వలసిన అవసరం ఎంతైనా ఉందని మ హిళలు కోరుతున్నారు.

**అవినీతి అక్రమాలకు ఆస్కా రం లేదు**

**డి ఎం సి కె.శ్రీనివాస్......**

స్వయం ఉపాధి పథకాలను బ్యాంకు లింకేజ్ ద్వారా నేరు గా మహిళా సంఘాల కే అంద జేయడం జరుగుతుంది. ఇందు లో ఎలాంటి అవినీతి అక్రమా లు జరగడానికి ఆస్కారం లే దు. కింది స్థాయిలో అవినీతి అక్రమాలకు పాల్పడే ఆర్పీల ను ఇదివరకు కొందరిపై చర్య లు తీసుకోవడం జరిగింది. అ వినీతి అక్రమాలకు పాల్పడే ఆ ర్పీలను, సిఓ లను తొలగించే అధికారం మహిళా సంఘాల కే ఇవ్వడం జరిగింది. ఇందులో అ ధికారుల ప్రమేయం ఏ మాత్రం ఉండదు. బ్యాంకు నుంచి రు ణాలన్నీ స్వయానా నేరుగా మ హిళలకే అందుతాయి. యూని ట్ ఏర్పాటు చేసిన తర్వాతనే రుణాలు అందజేయడం జరు గుతుంది. కొన్ని దశల వారీగా రుణాలు అందజేస్తూ ఉంటా రు. అక్రమాలు జరగడానికి కూ డా ఏ మాత్రం అవకాశం లేదు. నిత్యం ఆ మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన స్వయం ఉపా ధి పథకాలపై తమ సిబ్బంది ప ర్యవేక్షణ ఉంటుంది. బ్యాంకు లీంకేజీ రుణాలు వెనువెంటనే బ్యాంకులకు చెల్లించడం కూ డా జరుగుతుంది. తీసుకున్న రుణాలను దాదాపు 99 శాతం రికవరీచేయడం జరిగింది. ఎ లాంటి మొండి బకాయిలు కూ డా లేవు. సాఫీగా మహిళా సం ఘాలు స్వయం ఉపాధి పథ కాలను ఉపయోగించు కుంటు న్నారు. సిబ్బంది కూడా వారికి సహకరిస్తూ ఆర్థికంగా అభి వృద్ధి చెందడం కోసం పాటు పడడం జరుగుతుంది. అవినీ తి అక్రమాల కు పాల్పడే సి బ్బంది పై వెను వెంటనే చర్య లు తీసుకుంటున్నాం.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సర్వసభ్య సమావేశం



**లక్ష్మణ చాంద, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఆదివారం రోజున ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్ర రఘునందన్ రెడ్డి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాయకులు ప్రాథమిక వ్యవసాయ సంఘ సభ్యులు హాజరైనారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారులు రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సకాలంలో సకాలంలో విత్తనాలను, ఎరువులను అందించాలని అన్నారు. అనంతరం ఇటీవల ఎన్నికైన నిర్మల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈటెల శ్రీనివాస్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు ఓస రాజేశ్వర్, వ్యవసాయ సంఘ ఉపాధ్యక్షుడు వెంకటరాజు, మాజీ సర్పంచ్ బిట్లింగు నారాయణ, మాజీ ఎంపీపీ కేశం రమేష్, వైస్ ఎంపీపీ నరేష్ రెడ్డి, ఎర్ర ముత్యం రెడ్డి, కల్లెడ భూమన్న, బిట్లింగు రజినీకాంత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ఆదివాసి శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

**–ఉమ్మడి జిల్లా చైర్మన్ లింగం నాయక్**

**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 09 ప్రజా జ్యోతి :** గిరిజన ఆదివాసి శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఉమ్మడి జిల్లా చైర్మన్ లింగం నాయక్ పిలుపునిచ్చారు.ఆదివారం నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గిరిజన ఆదివాసిల అభ్యున్నతి కోసం మూడు రోజుల పాటు నిర్వహించే శిక్షణ తరగతులపై విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని సోమశిలలో ఈనెల 12,13,14 తేదీలలో నిర్వహించే శిక్షణా తరగతులకు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి



జూపల్లి కృష్ణారావు, జిల్లా ఇన్చార్జ్,మంత్రి దామోదర రాజనర్సింహతో పాటు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు,కాంగ్రెస్ నాయకులు,గిరిజన సహకార సంఘం అభివృద్ధ చైర్మన్ బెల్లయ్య నాయక్ లు పాల్గొంటారని, గిరిజన ఆదివాసి సంస్కృతిని కాపాడుకునేందుకు ఈ తరగతులు ఎంతో సహకరిస్తాయని అన్నారు.ఇప్పటికే ఆదివాసీల హక్కులు,చట్టాలు నిర్వీర్యం అవుతున్నాయని మన హక్కులను,చట్టాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ఆదివాసీల జీవన విధానం ప్రతిబింబించేలా శిక్షణా తరగతులను ఉపయోగించుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు హన్మంత్ నాయక్,కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస రాతోడ్, హన్మా నాయక్,కోఆర్డినేటర్లు కృష్ణా నాయక్,గోపినాయక్,అనిల్ నాయక్,నర్సింగ్ నాయక్,లక్ష్మణ్ నాయక్,రాము నాయక్,ఎరుకల సంఘం నాయకుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు రైతు మహా ధర్నాకు ప్రజలు తరలిరావాలి:మాజీ ఎమ్మెల్యేల పట్నం నరేందర్ రెడ్డి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి90:**కొడంగల్ నియోజకవర్గం కోస్గి మండల కేంద్రంలో నేడు బిఆర్ఎస్ పార్టీ తరపున నిర్వహించబోయే రైతు మహా ధర్నాను విజయవంతం చేయాలని మద్దూర్ మండలంలో షా గార్డెన్ లో మీడియా సమావేశం నిర్వహించి కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి కార్యకర్తలకు సూచించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా తమ మేనిఫెస్టోలో 6 హామీలతో 420 పథకాలను ప్రజలకు అందిస్తామని హామీ ఇచ్చి నేడు ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం అయిందని విమర్శించారు.నేడు10 వ తేదీన



నిర్వహించే రైతు మహాధర్నాకు కేటీఆర్ వస్తున్నారు.కావున మద్దూర్,కొత్తపల్లి మండల వ్యాప్తంగా ఉన్న రైతులు ఈ ధర్నాకు హాజరు అయి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మద్దూర్ మండల బి ర్ ఎస్ మండల అధ్యక్షుడు



వంచర్ల గోపాల్,కొత్తపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి,సీనియర్ నాయకులు యండి. సలీమ్,మాజీ కోస్గి మార్కెట్ కమిటీ చెర్మాన్ వీరారెడ్డి,భాస్కర్ రెడ్డి,బసప్ప,వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధి తన వంతు సహకారం అందిస్తా...

**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి...**

**కల్వకుర్తి ఫిబ్రవరి 9( ప్రజా జ్యోతి ):**పురాతన దేవాలయాలతో పాటు నూతనంగా నిర్మించే దేవాలయాల అభివృద్ధికి తన వంతు ఆర్థికంగా సహకారం అందిస్తానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాష్ట్ర టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం కల్వకుర్తి మండలంలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాష్ట్ర టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా నిర్మాణం జరుగుతున్న ఆంజనేయ స్వామి దేవాలయాన్ని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాష్ట్ర టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయనను దేవాలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు.



అనంతరం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ జంగారెడ్డిపల్లిగ్రామంలో సమస్యలు తెలుసుకోవడానికి పర్యటించడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు.గ్రామంలో నూతనంగా నిర్మాణం జరుగుతున్న ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధి కి తన వంతు ఆర్థికంగా సహకారం అందిస్తానని తెలిపారు.కల్వకుర్తినియోజకవర్గ వ్యాప్తంగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు దేవాలయాల అభివృద్ధికి ఆర్థిక సహకారం అందించామని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో ఐక్యత ఫౌండేషన్ ద్వారా కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో...దేవాలయ కమిటీ సభ్యులు లింగారెడ్డి,అల్వాల్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి, పరమేశ్వర్,బన్నె శ్రీను,బన్నె శ్రీధర్,రాములు,ఆంజనేయులు,రామకృష్ణ లతో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో మౌళిక వసతుల కల్పన పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**అబ్కారి, పర్యాటక, సంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**గ్రామాల అభివృద్ధి తోనే దేశాభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**– పలు గ్రామాల్లో రూ. 18.71 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవం**

**వనపర్తి, ఫిబ్రవరి 09 (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు, గ్యారెంటీల అమలుతో పాటు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తుందని రాష్ట్ర అబ్కారి, పర్యాటక, సంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం వనపర్తి నియోజకవర్గం పెద్దమందడి మండలంలోని పలు గ్రామాల్లో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి తో కలిసి రూ. 18.71 కోట్ల నిధులతో బీటీ, సీసీ రోడ్లు, డ్రెయినేజీలు సహా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి తోనే దేశాభివృద్ధి సాధ్యం అని తెలిపారు. గ్రామాలలో మౌళిక వసతుల కల్పన పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్యం,రోడ్డు రవాణా సౌకర్యాలను మెరుగుపర్చడం ద్వారా జీవన ప్రమాణాలు సుస్థిరమవుతాయన్నారు. ఎమ్మెల్యే మేఘరెడ్డి వీరాయ పల్లి గ్రామంలో మాట్లాడుతూ వచ్చే డిసెంబర్ చివరికల్లా ఒక్క పెండింగ్ పనులు లేకుండా అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఇళ్లులేని ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు మంజూరు చేయిస్తానని హామీనిచ్చారు. ముందుగా, పెద్దమందడి మండల పరిధిలో ని చిలకటోని పల్లి గ్రామంలో రూ.9.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సైడ్ డ్రైనేజీ పనులకు శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి శంఖుస్థాపన చేశారు. అనంతరం వెల్టూర్ గ్రామ పంచాయతీలో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రైనేజ్, గట్ల ఖానాపూర్ లో రూ. 3.20 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అల్వాల్ మంగంపల్లి బి.టి రోడ్డు, రూ.10 లక్షల వ్యయంతో డ్రైన్ నిర్మాణ పనులకు, రూ. 4.50 కోట్ల అంచనా వ్యయంతో అమ్మ పల్లి నుండి పెద్దమందడి వయా సోలార్ ప్లాంట్ వరకు వేయనున్న





బి.టి. రోడ్డు పనులకు, గ్రామంలో రూ. 10 లక్షలతో సీసీ రోడ్ పనులకు, మదిగట్ల గ్రామ పంచాయతీలో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి రోడ్డు కు మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే మేఘా రెడ్డి శంఖుస్థాపనలు చేశారు. అనంతరం, మొజర్ల గ్రామ పంచాయతీలో మంత్రి జూపల్లి, తూడి మేఘా రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి, మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. మోజర్ల గ్రామంలో రామలింగేశ్వర స్వామి దేవాలయంలో రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించిన కామన్ సెంటర్ ను ప్రారంభోత్సవం చేశారు. అల్వాల గ్రామపంచాయతీలో అల్వాల నుండి పెద్దమందడికి రూ. 4.75 కోట్ల వ్యయంతో బి.టి రోడ్డు, గ్రామ పంచాయతీలో రూ.10 లక్షల వ్యయంతో డ్రైన్ పనులకు, గ్రామ పంచాయతీలో రూ. 10 లక్షలతో సి.సి. రోడ్డు, రూ. 5 లక్షల వ్యయంతో డ్రైన్ పనులకు, వీరాయ పల్లి గ్రామంలో



రూ. 10 లక్షల వ్యయంతో డ్రైన్, సి.సి రోడ్డు పనులకు, పామిరెడ్డీ పల్లి గ్రామ పంచాయతీలో రూ. 20 లక్షల వ్యయంతో సి.సి.రోడ్లు, డ్రైన్ పనులకు, పామిరెడ్డి పల్లి, జంగమయపల్లి – బలిజపల్లి గ్రామాల్లో రూ. 20 లక్షల వ్యయంతో సి.సి రోడ్లు, డ్రెయినేజీ పనులకు భూమి పూజ, జంగమాయ పల్లి నుండి మమ్మయపల్లి వరకు రూ. 1.50 కోట్ల వ్యయంతో నిర్మ మచనున్న బి.టి రోడ్డు పనులకు ఆర్డీఓ, గ్రామ రాజకీయ ప్రతినిధులతో కలిసి శంఖుస్థాపన చేశారు. దొడగుంట పల్లి గ్రామ పంచాయతీలో రూ.10 లక్షల వ్యయంతో సి.సి.రోడ్లు, డ్రైన్ పనులకు, అంకాయ పల్లి తండా నుంచి దొడగుంట పల్లి వరకు రూ.1.20 కోట్ల తో బీటీ రోడ్డు, అదేవిధంగా తండాలో సీసీ రోడ్లు, అదేవిధంగా పెద్దమందడిలో రూ. 5 లక్షల తో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. జగత్ పల్లి గ్రామ పంచాయతీలో రూ.10 లక్షల వ్యయంతో సి.సి.రోడ్లు, డ్రైన్ పనులకు, మణిగిళ్ల గ్రామ పంచాయతీలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి.రోడ్లు, డ్రైన్ పనులకు శంఖుస్థాపన ఎమ్మెల్యే మేఘా రెడ్డి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, పెద్దమందడి ఎమ్మార్వో సరస్వతి, ఎంపీడీవో సద్గుణ, సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ డీఈ లక్ష్మీనారాయణ, ఏఈలు, ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభిమన్యు రెడ్డి దాతృత్వం.. బంగారు మైసమ్మ దేవాలయం అభివృద్ధికి రూ.1లక్ష 50 వేల విరాళం



**జడ్చర్ల : ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి) :** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట (డాక్) ఐబి బంగ్లా సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి, అభివృద్ధి నిమిత్తం బిఆర్ఎస్ యువ నాయకులు చించోడు అభిమన్యు రెడ్డి రూ.1.50 వేల రూపాయల నగదును విరాళంగా అందజేశారు. 24వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి, 2వ వార్డు కౌన్సిలర్ బుక్క మహేష్, నాయకులు కృష్ణా రెడ్డి, లింగం, మహేష్ గౌడ్ లు ఆదివారం దేవాలయాన్ని సందర్శించి బంగారు మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి రూ.1.50 వేల రూపాయల చెక్కును దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కోట్ల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ యువ నాయకులు అభిమన్యు రెడ్డి దేవాలయాల, బడుల నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేయడంలో ముందుంటారని, అందులో భాగంగానే శ్రీ బంగారు మైసమ్మ దేవాలయ అభివృద్ధి నిమిత్తం రూ. 1లక్ష 50 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు గోనెల నరేందర్, గుండు చంద్రశేఖర్, మిద్దె నాగరాజు, జయ శ్రీవాత్సవ్ తదితరులు ఉన్నారు.

## నేడు వీరభద్రుడి ఊరేగింపు



**–గురు స్వామి పలుస విజయకుమార్**

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 09 ప్రజా జ్యోతి:** నేడు (సోమవారం) శివదీక్ష స్వాముల ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో వీరభద్రుడి ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గురుస్వామి పలుస విజయకుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.శివ దీక్ష స్వాములతో సామూహికంగా వీరభద్రుని సేవా మారెట్ శివాలయం నుంచి ఊరేగింపు ప్రారంభమై కన్యకా పరమేశ్వరి ఆలయం వరకు కొనసాగుతుందని వీరభద్రుడి ఊరేగింపు కార్యక్రమంలో శివ స్వాములతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.

## ట్రాన్స్ జెండర్లు వసూళ్లకు పాల్పడితే కేసులు:సిఐ టంగుటూరి శ్రీను



**గద్వాల ఫిబ్రవరి 09(ప్రజా జ్యోతి ప్రతినిధి):**గద్వాల జిల్లా కేంద్రంలో ట్రాన్స్ జెండర్ల ఆగడాలు మితిమీరి పోయాయని గద్వాల్ సిఐ టంగుటూరి శ్రీను మండి పడ్డారు. శనివారం జిల్లా కేంద్రంలో ట్రాన్స్ జెండర్ లతో సమావేశం నిర్వహించారు.బలవంతపు వసూళ్లు చేయకూడదని హెచ్చరించారు.శుభకార్యాల్లో ఇండ్లకు వెళ్లి హల్చల్ చేయడం వంటి పనులు చేయకూడదన్నారు.ఆగడాలు ఆపకుంటే కఠినంగా చర్యలు ఉంటాయని కేసులు నమోదు చేస్తామన్నారు.ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 9 ప్రజా జ్యోతి :** ఇటీవలే నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని నాగనూల్ గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు కొండేటి శ్రీనివాస్ గౌడ్ కుటుంబానికి ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు మల్లయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా మల్లయ్య గౌడ్, సంఘమ్ నాయకులు మాట్లాడుతూ శ్రీనివాస్ గౌడ్ మృతి బాధాకరమని శ్రీనివాస్ గౌడ్ కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షుడు బకీరయ్య గౌడ్,జిల్లా గౌడ సంఘం ఉపాధ్యక్షుడు ప్రసాద్ గౌడ్,మండల అధ్యక్షుడు కిషోర్ గౌడ్, పెద్దపల్లి మాజీ సర్పంచ్ బాలస్వామి గౌడ్,సంజీవ గౌడ్,వేణుగోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**.....మండల అధ్యక్షుడు బీసం చెన్నయ్య సాగర్.**



**నర్వ మండలం ఫిబ్రవరి – 9 ( ప్రజా జ్యోతి ) :** నేడు నర్వ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో రైతు వేదికల వద్ద కళ్యాణ లక్ష్మి షాది ముబారక్,సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షుడు బీసం చెన్నయ్య సాగర్ తెలిపారు.ఈ యొక్క చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి హాజరై పంపిణీ చేయడం జరుగుతుంది.పాతర్చేడు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు చిన్నారులకు అల్పాహారం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుంది.నర్వ మండలంలోని ఉందేకోడు గ్రామంలో బీరప్ప దేవర్ల బండారు ఉత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.చివరగా మక్థల్ నియెజకవర్గ పరిది లొని మరికల్ మండలం కన్మనూర్,చిత్తనూర్,ఎక్లాస్పూర్,జిన్నారం గ్రామాల లబ్ధిదారులకు కన్మనూర్ రైతు వేదిక నందు మధ్యాహ్నం 11:15 నిమిషాలకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.కాబట్టి మండలంలోని అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కిసాన్ సెల్ కాంగ్రెస్,యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్,బీసీ సెల్, ఎస్సీ సెల్,మైనార్టీ సెల్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు.లబ్ధిదారులు,మహిళలు తదితరులు పాల్గొనాలాన్నారు.

## నిరుపేద విద్యార్థికి మిత్ర ఫౌండేషన్ ఆర్థిక భరోసా...



**కల్వకుర్తి ఫిబ్రవరి9 ( ప్రజా జ్యోతి ):**కల్వకుర్తి పట్టణంలోని గాంధీనగర్ కాలనీ నిరుపేద కుటుంబానికి చెందిన నరహరి అక్షిత అనే యువతి ఇంజనీరింగ్ చదువుతుంది.. నరహరి అక్షిత కళాశాల ఫీజు డబ్బులు కట్టడానికి ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతుంది. విషయం తెలుసుకున్న మిత్ర ఫౌండేషన్ సభ్యులు తక్షణమే ఆదివారం మిత్ర ఫౌండేషన్ తరపున 5,000/–రూపాయల నగదును ఆర్థిక సహాయంగా యువతి నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా మిత్ర ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు మిత్ర ఫౌండేషన్ అండగా ఉంటుందని పేర్కొన్నారు .భవిష్యత్తులో నరహరి అక్షిత చదువుకు ఆర్థికంగా అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ అధ్యక్షుడు కుడుముల చంద్రకాంత్ రెడ్డి,సభ్యులు రవూఫ్,నరేష్, రసూల్ ఖాన్,ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు ఆర్థిక చేయూత...



**కల్వకుర్తి ఫిబ్రవరి 9( ప్రజా జ్యోతి ) :** కల్వకుర్తి మండలంలోని తోటపల్లి గ్రామానికి చెందిన బంగారయ్య,నాగమ్మ,మహేష్, లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు.ఆదివారం మృతుల కుటుంబాలకు జిల్లెల్ల గ్రామ మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు ఓదార్చి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. అనంతరం తన వ్యక్తి గతంగా మృతుల కుటుంబాలకు మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు 6000/– రూపాయల నగదును స్థానిక నాయకుల చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గుమ్మకొండ బాల్ జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# బాలికల చదువు.. ఇంటికి వెలుగు

**- మదర్సా - యే- ఇస్లామియా రౌజాతుల్ బనాత్ బాలకల అరబ్బీ పాఠశాల**

**మరిపెడ,ఫిబ్రవరి09(ప్రజాజ్యోతి)**మరిపెడ మున్సిపల్ కేంద్రంలో హౌసింగ్ బోర్డ్(సీతారాంపురం) శివారులో ఉన్న మదర్సా - యే- ఇస్లామియా రౌజాతుల్ బనాత్ బాలకల అరబ్బీ పాఠశాల మదర్సా లో "దీని ఇల్మ్" పట్ల అవగాహన సదస్సు జరిగినది. ఈ సదస్సులో మత పెద్దలు మౌలానా అమ్మర్ అబిద్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు."దీన్ ఇల్మ్" యొక్క ప్రాముఖ్యతను వివరించారు. మదర్స ప్రిన్సిపల్ మౌలానా సాధిక్ పాషావిద్యార్థుల విద్యాభ్యాసం, నడవడిక గురించి,వారి యొక్క ప్రవర్తన, విద్యాభ్యాసన,మదర్స గురించి వివరించారు.మదర్సా వైస్ ప్రిన్సిపాల్ హాఫీజ్ సాజిద్



ఖురాన్ కంప్లీట్ చేసిన విద్యార్థి నలకు బహుమతులు అందజేయడం జరిగింది.మదర్సా సదర్ సయ్యద్ సర్వర్ సదస్సుకు వచ్చిన మత పెద్దలకు షీల్డు బహుకరించినారు. సభకు వివిధ గ్రామాల నుండి ముస్లిం మతపెద్దలు,సోదరీ సోదరీమణులు పెద్ద



ఎత్తున వచ్చి సభను విజయ వంతం ముస్లిం సోదర సోదరీమణులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మరిపెడ బంగ్లా ముస్లిం పురప్రముఖులు,సీతారాంపురం,హౌసింగ్ బోర్డ్ మత పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో హాస్టల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**- సోమవారపు వీరస్వామి**

**మరిపెడ,ఫిబ్రవరి09(ప్రజాజ్యోతి):** మరిపెడ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో 1977 నుండి 2024 వరకు చదివిన హాస్టల్ మెంట్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని అతి త్వరలో నిర్వహించనున్నట్లు సోమవారపు వీరస్వామి తెలిపారు. ఆదివారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.1977-2024 వరకు మరిపెడ కార్గిల్ సెంటర్ దగ్గర సమీపంలో ఉన్న సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం నందు చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని త్వరలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఇప్పటివరకు సుమారు 100 మంది ని గుర్తించినట్లు ఆయన తెలిపారు.ఈ హాస్టల్లో చదువుకున్న విద్యార్థులు ఎవరైనా ఉంటే సోమవారపు వీరస్వామిని కలుసుకోవాలని వివరాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గంపల హుస్సేన్,బాష్పంగు వెంకన్న, బూర్గుల వెంకన్న,తప్పట్ల వెంకన్న, బుచ్చయ్య డీలర్,జానయ్య,హే మల్లయ్య వై శ్రీనివాస్,ఎం ఎంకన్న,అయోధ్య నారాయణ,డి వెంకన్న,జిన్న లచ్చయ్య, తదితరులు ఉన్నారు.

## నేడు అపోలో డయాలసిస్ క్లినిక్ ప్రారంభం..




**దామెర, ఫిబ్రవరి 9 (ప్రజాజ్యోతి):** అపోలో రీచ్ ఎన్ఎస్సార్ హాస్పిటల్ నందు అపోలో డయాలసిస్ అడ్వాన్స్డ్ క్లినిక్ నేడు ప్రారంభించామన్నారు. చీఫ్ గెస్ట్ గా వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, స్పెషల్ గెస్ట్ గా ఎన్ఎస్సార్ గ్రూప్ చైర్మన్ నాయినేని సంపత్ రావు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఎం సుధాకర్ రావు హాజరు కానున్నారు. అపోలో సంస్థల ద్వారా ఏర్పాటు చేసే ఈ క్లినిక్ ద్వారా అడ్వాన్సు టెక్నాలజీతో ఏర్పాటు చేసిన ఆధునిక పరికరాలతో వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేస్తున్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి బి.ఆర్.ఎస్ నాయకులు.



**రాయపర్తి, ఫిబ్రవరి 9, ప్రజా జ్యోతి.:** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారంరాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలోబి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాతూరి శివ రామయ్యా అనారోగ్యంతో మరణించగా వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించినఎస్.అర్ అర్ ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమం లో రాయపర్తి మాజీ మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, ఫౌండేషన్ ప్రతినిధులు, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, కోలా సంపత్, ఎల్లస్వామి, రవి నాయక్, మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని దీవించిన బి.ఆర్.ఎస్ నాయకులు.



**రాయపర్తి ,ఫిబ్రవరి 9, ప్రజా జ్యోతి.:** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారంరాయపర్తి మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుడ్ల గురునాథం కూతురి సారి ఫంక్షన్ లో పాల్గొని ఆశీర్వదించిన రాయపర్తి మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు.మరియు ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.మరియు బి.అర్.ఏస్.మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్ మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, పీ. ఏ .సాంబయ్య, ప్రతినిధి, ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, గారే నర్సయ్య, గజవెల్లి ప్రసాద్, ఐత రామ్ చందర్, పెరటి యాదవ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, ముద్రబోయిన సుధాకర్, ఎల్లస్వామి, చందు రామ్, చందు సతీష్, కోలా సంపత్,రవి నాయక్, మహేష్,లి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



**దామెర, ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి):**పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఆదివారం దామెర మండలం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 1997-98 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని ఏఎన్నార్ గార్డెన్ అండ్ ఫంక్షన్ హాల్ నందు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించు కున్నారు. పూర్వవిద్యార్థులు బాల్య స్మృతులను నెమరు వేసుకున్నారు, 25 సంవత్సరాల తరువాత కలుసుకోవడం తో ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు పూల గుచ్చాలు ఇచ్చి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆర్గనైజర్లుగా గంట రాంరెడ్డి, కన్నెబోయిన సారయ్య, గోపాల్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, సతీష్, జగదీష్, ఈశ్వరయ్య, వెంకట్ రెడ్డి, జనార్దన్, ఈశ్వర్ రావు, ప్రసాద్, గోవిందరాజు, ఆగయ్య, పరిపూర్ణాచారి వ్యవహరించారు. ఎంతో కష్ట శ్రమకోర్చి కార్యక్రమం విజయవంతం చేసిన ఆర్గనైజర్లను ఉపాధ్యాయులు అభినందించారు.

## బి.ఆర్.ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

**రాయపర్తి ఫిబ్రవరి 9 ప్రజా జ్యోతి. :** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారంబి.ఆర్.ఎస్ పార్టీ లో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.రాయపర్తి మండలం జెతురం తండా గ్రామ పంచాయతీ పరిధిలో రావుల తండా, జెతురం తండా నుండి భారీ ఎత్తున 150 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అనిత, జాటోత్ కమలమ్మ, నేతవత్ కాంతి, అంగోత్ మంజుల, జాటోత్ సంగీత, మంజుల, మంజుల, విజయ, బోడి, మమత, సోనా, సత్యమ్మ, తార, భద్రమ్మలి తదితరులు బిఆర్ఎస్ పార్టీ లో చేరగా వారికీ గులాబీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించినఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.మరియు రాయపర్తి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు ప్రతినిధి, రాష్ట్ర



ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ నాయక్ మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, గారే నర్సయ్య, ఐత రామ్ చందర్, ఎల్లస్వామి, కోలా సంపత్, జాటోత్ అనిల్, నేతవత్ శ్రీధర్, నర్సింహా, భద్రు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర...

**టేకుమట్ల ఫిబ్రవరి 09 ప్రజాజ్యోతి న్యూస్ :** టేకుమట్లమండలంలోని సుబ్బక్కపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు చల్ల శ్రీనివాస్ మణమ్మ దంపతుల కుమార్తె చి:సాయివర్షిణి నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన భూపాలపల్లి మాజీ ఏమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి. వారి వెంటమాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రవి గౌడ్,ఆది రఘు, బండెల నరేష్, ఆకునూరి తిరుపతి, కొలిపాక రాజయ్య, ఉమేందర్రావు, లింగారెడ్డి,ఎండి అఫ్జల్,మామిడి తిరుపతి, ఊరుగొండ సమ్మయ్య,లింగంపల్లి ప్రభాకర్ రావు,జంగిటి కుమార్,



పాలడుగుల భాస్కర్,ఆనందపు రాజేందర్,జంగపల్లి సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ కు సన్మానం

**- పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెంపు**

**- వరంగల్ ఏసిపి నందిరాం నాయక్**

**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 9 (ప్రజాజ్యోతి):** వరంగల్ పోచమ్మ మైదానం సమీపంలోని శివ సాయి మందిరంలో 2018వ. సం. అక్టోబర్ 26 వ తేదీన అర్చకుడి హత్య కేసుకు సంబంధించిన సాక్షులను, సాక్ష్యాలను సమయస్ఫూర్తితో న్యాయస్థానంలో ప్రవేశపెట్టి కేసులో అత్యంత కీలకమైన పాత్ర పోషించిన హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ ను వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ ఆదివారం శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఏసీపీ నందిరాం నాయక్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకి పోలీసు వ్యవస్థపై నమ్మకం కలిగించే విధంగా ఈ కేసు దర్యాప్తు నిర్వహించి




న్యాయస్థానం ఇచ్చిన ప్రతిష్టాత్మక తీర్పుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఏసిపి నందిరాం అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మట్టేవాడ సిఐ గోపి, మిల్స్ కాలనీ సీఐ వెంకటరత్నం, ఎస్సైలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ని కలసిన గంట రవికుమార్



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 9 (ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులుగా రెండో సారి గంట రవికుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర బొగ్గు మరియు గనులు శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ని హైదరాబాదులోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి గంటా రవికుమార్ కు మిఠాయి తినిపించి అభినందనలు తెలిపి ఆశీర్వాదం అందజేశారు. అనంతరం జిల్లాలో బిజెపి పార్టీ కార్యకలాపాల గురించి కాసేపు ఇరువురు చర్చించారు.

## కోటగుళ్లలో సండే సందడి

**వివిధ జిల్లాల నుండి తరలివచ్చిన విద్యార్థులు**

**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి 09 :** గణపురం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఆదివారం వివిధ జిల్లాల నుండి పాఠశాల విద్యార్థులు తరలి రావడంతో ఆలయ ప్రాంగణంలో సందడి నెలకొంది. సెలవు దినం కావడంతో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు బస్సులు వ్యాన్ల లో కోటగుళ్ళకు తరలివచ్చారు.ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఆలయ చరిత్రను శిల్పసంపద విశిష్టతను తమ విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా మంగపేట ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటు ఎంఈఓ పి.మేనక ఉపాధ్యాయ బృందం వారి విద్యార్థులతో కలిసి కోట గుళ్ళ నుసందర్శించారు.

## కోటగుళ్ల శివరాత్రి మహోత్సవాలకు అంకురార్పణ



**ఆలయ పోషకులకు కళ్యాణ పత్రిక అందజేత**

**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి 09 :** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో నిర్వహించే శివరాత్రి మహోత్సవాలకు ఆదివారం అంకురార్పణ జరిగింది. గత 13 సంవత్సరాలుగా ఆలయ పోషకులుగా శివరాత్రి మహోత్సవాలను నిర్వహిస్తున్న పరకాల వాస్తవ్యులు లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ రాజేశ్వర ప్రసాద్ లలితా దేవి, భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులకు ఆదివారం ఆలయ అర్చకులు బూరుగుపల్లి మఠం గంగాధర్, జూలపల్లి మఠం నాగరాజు ఆవునూరి మఠం శివ కుమార్ లు, కోటగుళ్ళ ఆలయ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కల్యాణ పత్రికను అందజేశారు. ప్రతి సంవత్సరం శివరాత్రి మహోత్సవాలకు ముందు కళ్యాణ పత్రికను డాక్టర్ దంపతులకు అందజేయడం ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమంలో కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రురాలుకి పూర్వ విద్యార్థులఆర్థిక చేయూత

**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి 09 :** గణపురం మండల కేంద్రానికి చెందిన చిన్ననాటి స్నేహితురాలు బండి శ్రీలతకు ఆమెతో కలిసి చదువుకున్న 1994-95 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు రూ.5 వేలను ఆదివారం అందజేశారు ఆమెకు అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పుప్పాల దీపక్ పటేల్ గిట్ల తిరుపతి లింగంపల్లి చందర్ రావు దేవి శెట్టి రామకోటయ్య బూర రాజగోపాల్ గౌడ్ కరుణాకర్ గౌడ్ అరెల్లి రాజు గౌడ్ తదితర మిత్రులు పాల్గొన్నారు.

## ఆరూరి రమేష్ ని పరామర్శించిన పింగిళి



**హసన్ పర్తి, ఫిబ్రవరి-09(ప్రజాజ్యోతి):**వర్ధన్నపేట మాజీ MLA ఆరూరి.రమేష్ తల్లిగారైన ఆరూరి వెంకటమ్మ గారు ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి యొక్క కుటుంబ సభ్యులను పరామర్శించిన హనుమకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస అధ్యక్షులు పింగిళి.వెంకట్రాంనరసింహరెడ్డి. కార్యక్రమం లో తనతో పాటు హసన్ పర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. PACS చైర్మన్లు బిల్లా ఉదయ రెడ్డి,రాజేష్ గౌడ్,గోపాల్ రెడ్డి, మాజీ వైస్ MPP బండ రత్నాకర్ రెడ్డి, జిల్లా నాయకులు అనిల్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు మదన్ గౌడ్, మాజీ సర్పంచులు, ఉప సర్పంచ్ లు శ్రీరామ్,కుమారస్వామి,భగత్,మొగిలి,జీవన్ రెడ్డి,సుధాకర్, రాజు,సురేందర్, శ్రీనివాస్, మార్కెట్ మాజీ డైరెక్టర్ రాజు నాయక్,మండల సీనియర్ నాయకులు లైసెన్స్ వెంకన్న, జన్నురవి, రాజు,సురేందర్, మండల మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చరణ్ తేజ, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికంగా చేయూత



**హసన్ పర్తి, ఫిబ్రవరి-09(ప్రజాజ్యోతి):**వర్ధన్నపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు హసన్ పర్తి మండల పరిధిలోని నాగారం గ్రామంలో కుక్కముడీ మొగిలి ఇటీవల అనారోగ్యంతో మరణించగా నేడు వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసిన హసన్ పర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు గౌరు రాజిరెడ్డి, బండారి మొగిలి, చందరాజు సంతోష్, మాదం దేవేందర్, బైరి సునీల్,తోట భాస్కర్, కుక్క మోడీ రాజు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.....

## మృతుల కుటుంబాలకు అండగా బీజేపీ నాయకులు



**ఆత్మకూరు, ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి):**మృతుల కుటుంబాలకు బీజేపీ నాయకులు అండగా నిలిచారు. ఆదివారం మండలంలోని చౌల్లపల్లి గ్రామానికి చెందిన కొక్కరకొండ అయిలయ్య, కుక్కమూడి పోచయ్య, అగ్రంపాడు గ్రామానికి చెందిన గోనెల నరసింహరాములు ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందగా తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను బిజెపి పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పరామర్శించి సంతాపం తెలియజేసి వారికి ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కూతురు రాజు, మాజీ అధ్యక్షులు బలవంతుల రాజు, జంగిలి నాగరాజు, మండల ఉపాధ్యక్షులు పూజారి రవీందర్, మండల కార్యదర్శి రవ్వ శివప్రసాద్, ఆవుల వెంకన్న, బోరిగం వీరన్న, వేముల సురేష్ యాదవ్ కుమార్, కుక్కమూడి కిరణ్, రాజేశ్వ రరావు, ఆవుల సాంబయ్య, జక్కుల మహేందర్, రమేష్, కోరే కుమారస్వామి, బోళ్ల రమేష్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు జరిగే ప్రజావాణి కార్యక్రమం రద్దు

**- జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 9(ప్రజాజ్యోతి):**వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో ఫిబ్రవరి 10వ తేదీ (సోమవారం) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తెలంగాణ లెజిస్లేటివ్ కౌన్సిల్ (MLC) టీచర్ కన్స్టిట్యూన్సీ ఎన్నికలు మరియు పరిపాలన పరమైన కారణాల దృష్ట్యా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయాన్ని గమనించి జిల్లా నలుమూలల నుండి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# భారీ మెజారిటీతో నరేందర్ రెడ్డి మండలికి వెళ్ళడం ఖాయం.

మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో హుజురాబాద్ నుంచి మెజారిటీ ఇస్తాం.

నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్

**జమ్మికుంట, ఫిబ్రవరి09, ( ప్రజాజ్యోతి ) :** పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందేర్ రెడ్డి భారీ మెజారిటీతో మండలికి వెళ్లడం ఖాయమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం సభకు ఆయన ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి తో పాటు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ పట్టభద్రులు ఓటును వృధా చేసుకోవద్దని,ఓటు వేసేటప్పుడు జాగ్రత్తగా వేయాలని సూచించారు. హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా 13వేల పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఎన్.ఎస్.యు.ఐ,యూత్ కాంగ్రెస్,కాంగ్రెస్ అనుభంద సంఘాలు పనిచేసి హుజరాబాద్ నుండి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని కోరారు. 42 నియోజకవర్గాలకంటే హుజురాబాద్ నుండే అధిక మెజారిటీ వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు.మండలికి వెళ్లిన తదుపరి హుజురాబాద్ నియోజకవర్గానికి విద్యారంగంపై తగిన నిధులు కేటాయించాలని కోరారు.విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అధిక ప్రాధాన్యత ఇచ్చిందని దాంట్లో భాగంగానే ఏడాది కాలంలోనే 55,000 మందికి నియామకపత్రాలను అందజేశామని తెలిపారు.54 ఏళ్ల వయసులో 54



విద్యాసంస్థలను నెలకొల్పడం ద్వారా విద్యారంగం పట్ల నరేందర్ రెడ్డికి ఉన్న శ్రద్ధ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చని తెలిపారు.

విద్యారంగ సమస్యలపై కృషి చేస్తా..నరేందర్ రెడ్డి..

ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి కోరారు.ఎన్నో ఏళ్ళుగా విద్యారంగంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని,లైబ్రరీల విషయంలో ప్రణాళికతో ముందుకు వెళ్తానని అన్నారు.హుజురాబాద్ లైబ్రరీకి 70000 తో షెడ్డు వేయడం జరిగిందని,12 సంవత్సరాలుగా గురుకులాల్లో జరగని బదిలీలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక జరిగినాయని ఇది రేవంత్ రెడ్డి పనితీరుకు నిదర్శనమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యూనివర్సిటీలకు తగినన్ని నిధులు కేటాయించడంతోపాటు విద్యా వ్యవస్థను చక్కదిద్దుతున్నారని అన్నారు.ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత



గుర్తు ఒకటో నెంబర్ పై వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సత్య ప్రసన్న రెడ్డి,హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరి రాజేశ్వరి-స్వామిరెడ్డి,సింగిల్ విండో చైర్మెన్ సుగుణాకర్ రెడ్డి,ఆంజనేయ స్వామి దేవస్థాన చైర్మన్ కోలిపాక శంకర్,హుజురాబాద్ మండల అధ్యక్షుడు కిరణ్ కుమార్,హుజురాబాద్ పట్టణ,మండల మహిళా అధ్యక్షురాలు పుష్పలత,రాధ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాహుల్, ,సొల్లు బాబు,లావణ్య,లక్ష్మారెడ్డి,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోస్కుల శ్రీనివాస్, మిద్దోడి రాజు.మాజీ ఎంపీటీసీ సభ్యులు దండ శోభ-విక్రమ్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ రాజేంద్ర ప్రసాద్,వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,మైనారిటీ నాయకులు ,అఫ్సర్,ఉస్మాన్ పాష,వివిధ విద్యాసంస్థల ప్రిన్సిపల్ లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే మందుల



**తుంగతుర్తి, ఫిబ్రవరి 9, (ప్రజా జ్యోతి) :** మండలంలోని పలువురు మృతుల కుటుంబాలను ఆదివారం ఎమ్మెల్యే మందుల సామెల్ పరామర్శించారు. మండల పరిధిలోని బండ రామారం గ్రామానికి చెందిన ఆకారపు రవి శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి నివాసానికి వెళ్లి మృతుడు రవి భౌతికకాయంపై పుష్పాలు ఉంచి నివాళులర్పించారు. అనంతరం మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్ల అంజయ్య మృత్యుంజయ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి రూ.5000 ఆర్థిక సహాయం అందజేసి మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చి మనోధైర్యాన్ని కల్పించారు. ఎమ్మెల్యే వెంట ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి, డీసీఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, మాజీ సర్పంచ్ మిట్టగడుపుల అనూక్, గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి, జిల్లా నాయకులు దాసరి శ్రీను,కలకోట్ల మల్లేష్, యువజన నాయకులు కొమ్మ జోహార్, మంగళపల్లి నాగరాజు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# స్థానిక ఎన్నికల కోసం ఆశవహుళ హడావుడి

పాములు కదుపుతున్న లోకల్ లీడర్లు

ప్రజలకు చేరువగా అభివృద్ధి పనులు

ఎన్నికల కోసం ఎత్తుకు పైఎత్తులు వేస్తున్న గల్లీ లీడర్స్

**చింతపల్లి ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికల కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తుంది.స్థానిక సమరం కోసం నోటిఫికేషన్స్ రావడంతో గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలైంది.అయితే గత ఏడాది జనవరి 31న తేదీతో పంచాయతీల సర్పంచ్ లా పదవికాలం పూర్తయింది ఇప్పటికి స్పెషల్ అధికారుల పాలనలో గ్రామాలు అభివృద్ధిలో కుంటుబడ్డాయి.గ్రామపంచాయతీల.నాటి నుండి నేటి వరకు ఇప్పటివరకు స్థానిక ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాల అభివృద్ధి అస్తవ్యస్తంగా మారాయి.దీంతో గ్రామాల్లో స్థానిక ఎన్నికలలో నిలబడడం కోసం కొందరు ప్రజల మెప్పుకోసం తోచినట్టుగా అభివృద్ధిలకు శ్రీకారం చూడుతున్నారు.ముఖ్యంగా ప్రధాన పార్టీలో గల్లీలో లీడర్ ముందుకోస్తున్నాడు.ఇటు కాంగ్రెస్




పార్టీ నాయకులు, అటు బిఆర్ఎస్ నాయకులతో పాటు వామపక్ష లీడర్లు కూడా మేమున్నామంటూ గ్రామ జోరుకు ప్రచారం చేసుకుంటున్నారు. చింతపల్లి మండలంలోని మొత్తం 34 గ్రామ పంచాయతీలకు 15 నుండి 20 పంచాయతీలో మాత్రమే రిజర్వేషన్లు మారనున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది.మిగతా గ్రామపంచాయతీలో ఒకే కేడర్ కి సంబందించిన కులాలు ఉండటంతో ఎలాంటి మార్పు ఉండదని ఆయా గ్రామాల లీడర్లు బల్లగొట్టి చెపుతున్నారు.అయితే అసెంబ్లీ ఎన్నికల కంటే స్టానికి ఎన్నికలే రసవత్తరంగా జరుగుతాయానీ ప్రచారం.ఇప్పటికే కొందరు లీడర్లు లోలోపల ఓటర్లను మభ్యపెడుతూ వాళ్లకు అవసరమైన చిన్నచితక పనులు చేసిపెడుతూ ఆకట్టుకుంటున్నారు.అయితే రిజర్వేషన్లు ఎటు తెలకపోవడంతో అయోమయంలో పడ్డారు.కొంతమంది లీడర్లు మాత్రం ఏకభిప్రాయంతో ఉన్నారు.పోటీలో పార్టీలు సహకరించక పోయిన అనుకునే విదంగా టికెట్ ఇవ్వకపోతే పార్టీలు మారుతామని లేదా పార్టీలకు సంబంధం లేకుండా ఇండిపెండెంట్ గా పోటీ చేస్తామని హెచ్చరిస్తున్నారు.

స్టానికి ఎన్నికలపై ఫోకస్ రోజుకో గ్రామపంచాయతీపై ప్రత్యేక కథనం.

## ఆర్యవైశ్య భవన నిర్మాణానికి కృషి చేస్తా



భవన నిర్మాణ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**తుంగతుర్తి, ఫిబ్రవరి 9,(ప్రజా జ్యోతి) :** తుంగతుర్తి మండల కేంద్రంలో నిర్మించనున్న నూతన ఆర్యవైశ్య భవన నిర్మాణానికి ఆర్యవైశ్యులందరి సహాయ సహకారాలతో తనవంతు కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడు పాలవరపు సంతోష్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో ఆర్యవైశ్య భవన నిర్మాణ నూతన కమిటీని రిటైర్డ్ ఉద్యోగస్తుల భవనంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు అంతయ్య అధ్యక్షతన ఎన్నికల అధికారి తాటికొండ సీతయ్య సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.భవన నిర్మాణ కమిటీ నూతన అధ్యక్షుడిగా పాలవరపు సంతోష్, ప్రధాన కార్యదర్శిగా తల్లాడ కేదారి, కోశాధికారిగా బుద్ధా వీరన్న, సహాయ కార్యదర్శులుగా గుమ్మడవెల్లి శ్రీనివాస్, తల్లాడ శ్రీనివాస్, గుమ్మడవెల్లి సోమన్న, ఓరుగంటి శ్రీనివాస్, మాశెట్టి వెంకన్న, గోపారపు సత్యనారాయణ, బండారు శేషయ్య, చేర్విరాల మల్లయ్య, బుద్ధ అంజయ్య లను ఏకగ్రీవ ఎన్నుకున్నారు భవన నిర్మాణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ... అతి త్వరలో భవన నిర్మాణ పనులను చేపట్టి, మండలంలో ఆర్యవైశ్య సోదరి సోదరీమణులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి ఈగ నాగన్న, బండారు దయాకర్, బండారు నాగన్న, ఓరుగంటి సుభాష్,తల్లాడ నారాయణ, అంబరీష్,కృష్ణమూర్తి, తల్లాడ శ్రీను, రమేష్ తదితర సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**గరిడేపల్లి,ఫిబ్రవరి 09(ప్రజా జ్యోతి):**మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-2004 విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం కన్నుల పండుగ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆనాటి ప్రధానోపాధ్యాయులు అమృతా రెడ్డి, ప్రస్తుత ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు ఛత్రు నా యక్,ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాసరావు, అంజనేయశర్మ, వెంకట్ రెడ్డి,ప్రభాకర్,వీరారెడ్డి తదితర ఉపాధ్యాయులు హాజరయ్యారు. విద్యాభ్యాసం చెప్పడం వలన వివిధ రంగాల్లో రాణించామని,వాళ్లకి జీవితాంతం రు ణపడి ఉంటామని,కార్యక్రమానికి పిలిచిన వెంటనే వచ్చిన ందుకు ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. అనంతరం విందును ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆరగించి ఆనాటి మధుర జ్ఞాపకాలు నెమరు వేసుకొని ఆటపాటలతో సరదాగా గడిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు 60 మంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కంటికి రెప్పలా.. నియోజకవర్గ ప్రజలను చూసుకుంటున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

రెండవ సారి వైద్య పరీక్షలు చేయించిన రాజ్ గోపాల్ రెడ్డి

తన తల్లి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజల చూపు చల్లగా ఉండాలి

రెండోసారి కంటి పరీక్షలు

**నాంపల్లి,ఫిబ్రవరి,09(ప్రజా జ్యోతి):**జనవరి 19న మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి మునుగోడులోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయం లో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 1058 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, కంటి చూపు మందగించిన 216 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించారు.ఆపరేషన్ చేయించిన వాళ్లకి మళ్లీ ఆదివారం మరల వైద్య శిబిరం నిర్వహించి ఆపరేషన్ చేసిన కన్ను ఎలా ఉంది అని పరీక్షలు చేయించారు..కేవలం ఆపరేషన్లు చేయించిన వారికి మాత్రమే నిర్వహిస్తున్నామని తెలిసినప్పటికీ గతంలో జరిపిన వైద్య శిబిరానికి రాని వాళ్ళు కూడా( కొత్త వాళ్ళు)రావడంతో 310 మంది కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు.వీరిలో 124 మందికి ఆపరేషన్లు అవసరమని వైద్యులు గుర్తించారు.58 మందిని వెంటనే ఆపరేషన్ కోసం హైదరాబాద్ పంపించారు.. మిగతా వారిని మంగళవారం రోజు పంపించి ఆపరేషన్ పూర్తి చేయిస్తారు.వచ్చిన ప్రతి ఒక్కరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా



అందరిని పరిశీలించి వారి కంటిచూపు మెరుగయ్యేంతవరకు వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. తమ కడుపున పుట్టిన సొంత బిడ్డలే సరిగా పట్టించుకోని ఈ రోజుల్లో సొంత కొడుకు లాగా మా అందరికీ కంటి ఆపరేషన్లు చేయించడమే కాకుండా మళ్లీ మళ్లీ డాక్టర్లతో పరీక్షలు చేయిస్తున్న మనసున్న మంచి మారాజు మా రాజగోపాల్ రెడ్డి అని మునుగోడు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం



క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి...

**నాంపల్లి,ఫిబ్రవరి,09(ప్రజా జ్యోతి):**నల్గొండ జిల్లా పోలీస్ శాఖ తరపున మిషన్ పరివర్తన్- యువతేజం కార్యక్రమంలో భాగంగా నాంపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మండల స్థాయి కబడ్డీ పోటీలు ఈనెల 6 గురువారం నుంచి 8 శనివారం వరకు నిర్వహించినారు.ఈ పోటీలలో విజేతగా నాంపల్లి లోకల్ టీం ప్రథమ స్థానం గెలుచుకోగా, రెండవ స్థానం గట్లమల్లెపల్లి, మూడవ స్థానం ఆదర్శ పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. ప్రథమ బహుమతి రూ.5000 ద్వితీయ రూ.2500, తృతీయ బహుమతి గా రూ.1500 తో పాటు గోల్డ్ మెడల్స్ ,షీల్డ్ విజేతలకు నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అనంతుల నవీన్ కుమార్, స్థానిక ఎస్సై మొగుళ్ల శోభన్ బాబు చేతుల మీదుగా ప్రధానోత్సవం చేశారు.ఈ సందర్భంగా విజేతలకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐ మాట్లాడుతూ... క్రీడలు శరీర దారుద్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, శారీరకంగా, దృఢంగా పెంపొందిస్తాయని అన్నారు. డ్రగ్స్ ,మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉండడానికి క్రీడలు దోహదపడతాయన్నారు. చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. క్రీడలతో పాటు, క్రమశిక్షణతో కూడినవిద్యనభ్యసించాలన్నారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని, క్రీడా పోటీలో ప్రతి ఒక్కరు గెలుపోటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, క్రీడాకారులు , స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ‘ప్రజాజ్యోతి’ కథనానికి స్పందించిన అధికారులు...

వీర్లాపాలెం రాజరాజేశ్వరి దేవాలయంలో విచారణ

మొఖం చాటేసిన పూజారి... వారం లో దస్త్రాలతో ఆఫీస్ కు రావాలంటూ ఆదేశం

**దామరచర్ల, ఫిబ్రవరి 09,( ప్రజాజ్యోతి ):** దామరచర్ల మండలంలోని వీర్లపాలెం శ్రీ రాజరాజేశ్వరీ దేవి దేవాలయంలో ఆదివారం దేవాదాయ శాఖ అధికారులు విచారణ చేపట్టారు. ఇటీవల ‘ప్రజాజ్యోతి’ పత్రికలో “ 50 ఎకరాల మాన్యం వున్నా... అమ్మవారికి ధూపదీప నైవేద్యాలు కరువు...! అంటూ దేవాలయ దుస్థితి పై కథనం ప్రచురించడంతో స్పందించిన అధికారులు దేవాదాయ శాఖ మిర్యాలగూడ డివిజన్ ఇన్స్పెక్టర్ ఎం. ఏ. వెంకట లక్ష్మి ఆధ్వర్యంలో దామరచర్ల మిర్యాలగూడ ఈవోలు బి. జ్యోతి, కె. మృత్యుంజయ శాస్త్రి లు విచారణ చేపట్టారు. అతి పురాతన ప్రాశస్త్యం కలిగిన దేవాలయానికి ధూపదీప నైవేద్యాల కోసం అప్పటి పాలకులు 50 ఎకరాల భూములను మాన్యంగా ఇచ్చారు. వాటిపై పూజారులకు ఆజమాయిషీ కల్పించారు. కానీ కార్యక్రమంలో ప్రస్తుతం ఉన్న పూజారి అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని కౌలు పేరుతో ఏళ్ల తరబడి కొందరు భూములపై పెత్తనం చలాయిస్తున్నారని, కవులు కూడా సక్రమంగా చెల్లించకపోవడంతో దేవాలయంలో ధూపదీప నైవేద్యాలు కూడా సక్రమంగా నిర్వహించట్లేదని ఆరోపణలు వెల్లువెత్తాయి. భూముల్లో కూడా కొంత భాగం కబ్జాలకు గురైనట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఆదివారం అధికారులు జరిపిన విచ్చేయలను కూడా గ్రామస్తులు ఇవే విషయాలని వారి దృష్టికి తీసుకువెళ్లారు. బహిరంగంగా వేలంపాట నిర్వహించి కౌలు సక్రమంగా చెల్లించే వారికే భూములు సాగు చేసుకునే అవకాశం కల్పించాలని అధికారులకు గ్రామస్తులు తెలిపారు. గుడిని పునరుద్ధరించి ధూప, దీప నైవేద్యాలు, పూజలు సక్రమంగా జరిగేలా చూడాలని కోరారు.


జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

20 Jan 2025 - Page 1

50 ఎకరాల మాన్యం వున్నా....

అమ్మవారికి ధూప,దీప, నైవేద్యాలు కరువు

2 లో..

పట్టా దేవుడిదే... భూములు, పంట పరులపాలు ..!

- వీర్లపాలెం శ్రీ రాజరాజేశ్వరి దేవి దేవాలయ 48ఎకరాల మాన్యం భూములపై పరుల అజమాయిషీ
- ఎవరికి వారు పంటలు... ఇష్టారాజ్యంగా కౌలులకు ఇస్తూ జేబులు నింపుకుంటున్న వైనం
- చోద్యం చూస్తున్న దేవాదాయ శాఖ అధికారులు

రాజుల సొమ్ము రాళ్ళ పాలు.... దేవుడి సొమ్ము పరుల పాలు అన్నట్టుగా వుంది అక్కడ వ్యవహారం... కోరిన కోరికలు నెరవేర్చే తల్లికి దూపదీప నైవేద్యాల కోసం కేటాయించిన మాన్యం భూములు 48 ఎకరాలు ఉన్నప్పటికీ.... ధూప దీప నైవేద్యాలు సకాలంలో అందక, అభివృద్ధి కి నోచుకోక ఆ గుడి వెలవెల పోతుంది... భూములను కంటికి రెప్పలా కాపాడాల్సిన వంశపారంపర్య అర్చకులు, దేవాదాయ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహించడంతో...మాన్యం భూములు మంది పాలు అవుతున్నాయి... ఎవరికి వారు ఇష్టరాజ్యంగా దున్నుకొని పంటలేసుకోవటమే కాకుండా.... అవి తమ సొత్తు అన్నట్టు మరొకరికి కౌలుకు ఇస్తూ... దర్జాగా జేబులు నింపుకుంటున్న వైనం... దామరచర్ల మండలంలోని వీర్లపాలెం గ్రామంలో నెలకొంది.

◆ మిర్యాలగూడ, ప్రజాజ్యోతి



దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న ఈ దేవాలయంలో సమయపాలన అసలు పాటించటం లేదనే విషయాన్ని అధికారులు గుర్తించినట్లు తెలిపారు.

మొఖం చాటేసిన పూజారి :- ‘ప్రజాజ్యోతి’లో కథనం వెలువడిన



తర్వాత అధికారులు ఎలాగో విచారణకు వస్తారని గత కొంతకాలంగా ఆలయ పూజారి వాసుదేవ శర్మ ఆంధ్ర ప్రాంతానికి వెళ్ళాడని, గ్రామానికి రాకుండా ఏవో సాకులు చెబుతున్నాడు అంటూ గ్రామస్తులు పేర్కొంటున్నారు. విచారణ సందర్భంగా అధికారులు ఫోన్లో సంప్రదించగా సొంత పనుల నిమిత్తం అందుబాటులో లేనట్టు తెలిపారని విచారణ అధికారులు వెల్లడించారు. భూమికి సంబంధించిన పత్రాలు, గుడికి సంబంధించిన%ట% ఆదాయ, వ్యయాల పత్రాలు తీసుకొని వారం రోజుల్లో దేవాదాయ శాఖ కార్యాలయానికి హాజరుకావాలని ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి పూజారిని ఆదేశించింది. ఈ సందర్భంగా విచారణ అధికారులు మాట్లాడుతూ తమ దృష్టికి వచ్చిన అంశాలను నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ చల్ల అంజిరెడ్డి, కొండ లక్ష్మణ్ గౌడ్, గ్రామస్తులు ఉన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపనకు ముస్తాబైతున్న పోచమ్మ తల్లి ఆలయం.



. నేడు సాటాపూర్ గ్రామంలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన.

**రెంజల్, ఫిబ్రవరి 09(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని సాటాపూర్ గ్రామంలో నూతనంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ నేటి రోజున సాటాపూర్ గ్రామంలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే ఉదయం 9 గంటలకు మహా యజ్ఞం అనంతరం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించి తరువాత భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.

## 1996-97 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** మోస్రా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1996-97 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. నగరంలోని నిఖిల్ సాయి హోటల్ లో పూర్వ విద్యార్థులందరూ ఒక్క చోట కలుసుకున్నారు. ఆనాటి చదువు చెప్పిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. మండల విద్యాధికారి నాగయ్య మాట్లాడుతూ 28 సంవత్సరాల తర్వాత అందరూ ఒకే వేదికపై కలుసుకుని వేడుక నిర్వహించుకుని, చదువు చెప్పిన విద్యార్థులను సన్మానించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమకు విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయుల వల్లనే తాము ఉన్నత స్థాయిలో ఉన్నామని, తమ ఎదుగుదలకు కారణమని చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మహేశ్వర్ రెడ్డి, గంగారెడ్డి, గణేష్, లక్ష్మణ్. మొగులయ్య, శంకర్ గౌడ్, వెంకటరెడ్డి, రవీందర్, స్వప్న, సుధాకర్ రెడ్డి, కవిత, సంగీత పాల్గొన్నారు.

## ఉత్తమ జోన్ చైర్మన్ అవార్డు అందుకున్న లయన్ విజయానంద్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** లయన్స్ క్లబ్స్ ఎంపవర్ రీజియన్ 7 మీట్ లో జరిగిన అవార్డ్స్ ఫంక్షన్ లో లయన్ విజయానంద్ కు ఉత్తమ లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ అవార్డు అందుకున్నరు. శనివారం నగర శివారులోని ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపోవర్ రీజియన్ 7 చైర్మన్ లయన్ అనిల్ పటేల్, ప్రత్యేక అతిథి లయన్ ప్రకాష్ రావులు అందచేశారు. ఈ సందర్భంగా విజయానంద్ మాట్లాడుతూ అవార్డు రావడానికి మంచి కార్యక్రమాలు చేసి తనకు సహకరించిన వారి జోన్ లోని లయన్స్ క్లబ్బు ఇందూర్, కామారెడ్డి, కామారెడ్డి వివేకానంద, సదాశివనగర్ అధ్యక్షులు, సభ్యులకు ధన్యవాదములు తెలిపారు.

## ఘనంగా శ్రీ కోదండ రామాలయం ఇంకే వాస్కోత్సవాలు.



**ప్రజా జ్యోతి ఆర్ సి, బీర్కూరు ఫిబ్రవరి 09 బీర్కూరు. :** శ్రీ కోదండ రామాలయ తృతీయ వార్షికోత్సవం 10-02-2025 సోమవారం ఉదయం 8 గంటలకు అభిషేకం,గణపతి పూజ,పుణ్య హవచనం,సర్వతోబాధ్ర మండపరాధన, నవగ్రహ మండపరాధన,ప్రధాన దేవత ఆరాధన. హెూమం, పూర్ణాహుతి,నీరాజనం,మంత్రపుష్పం, మహా అన్నప్రాసద వితరణ నిర్వహించబడును అని తెలిపారు . ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుడి కృపకు పాత్రులు కాగలరని కోరారు.దర్శనం అనంతరం భక్తులు అధిక సంఖ్యలో మహాన్నదన కార్యక్రమములో ,పాల్గొనాలని ఆలయకమిటీ సభ్యులు ప్రవీణ్ గుప్తా తెలిపారు.

# పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలపై బీజేపీ కార్యశాల

**రాజంపేట (కామారెడ్డి) ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి) :** ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కామారెడ్డి అసెంబ్లీ కార్యశాల బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా ఇన్చార్జి పెద్దోళ్ల గంగారెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఎంతో కీలకమని అన్నారు. వచ్చే పదిహేను రోజుల్లో ప్రతి బీజేపీ కార్యకర్త ఓటర్లను ప్రత్యక్షంగా కలిసి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలన్నారు. తాజా బడ్జెట్లో మధ్య తరగతి ప్రజలకు ఊరట కలిగించే విధంగా తీసుకున్న నిర్ణయాలు, ముఖ్యంగా పన్ను రాయితీ, తక్కువ వడ్డీ రేటుతో గృహ రుణాలపై ఇచ్చిన లబ్ధి వంటి అంశాలను ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం ఆరు హామీల పేరుతో ప్రజలను మోసం చేస్తోందని, నిరుద్యోగ భృతి చెల్లింపులోనూ, ఉద్యోగులకు రావాల్సిన ప్రయోజనాలను అందించడంలో




విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు, ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, రాష్ట్ర మండలి సభ్యుడు వీపుల్, బీజేపీ యువజన విభాగం అధ్యక్షుడు వేణు, ఓబీసీ విభాగం నాయకుడు బాల్ రాజు,



శ్రీకాంత్, భరత్, శ్రీనివాస్, నరేందర్, శ్రీధర్, సంపత్, సురేష్, అనిల్, రమేష్, ప్రవీణ్, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల,టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలి





-ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి హైమావతి రెడ్డి

**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి09(ప్రజాజ్యోతి):** రానున్న పట్టభద్రుల ,టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి హైమావతి రెడ్డి అన్నారు.ఆదివారం నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం, మాల్తుమ్మెద గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు బీజేపీ అభ్యర్థులకు వేసి గెలిపించాలని అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఎంతో కీలకమని అన్నారు. వచ్చే పదిహేను రోజుల్లో ప్రతి బీజేపీ కార్యకర్త ఓటర్లను ప్రత్యక్షంగా కలిసి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలన్నారు. గ్రాడ్యుయేట్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి అండగా గ్రాడ్యుయేట్ లు టీచర్ లు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించాలని అభ్యర్థించారు ప్రజాప్రతినిధులు,నాయకులు, విజ్ఞానవంతులైన పట్టభద్రులను కలిసి కరపత్రాన్ని అందజేసి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు మడపు శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు హన్మాండ్లు,ప్రధాన కార్యదర్శి కిషన్, బీజేపీ నాయకులు రాజు, విష్ణు,ప్రవీణ్ పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల దరఖాస్తు ప్రక్రియకు బ్రేక్-ప్రజల్లో నిరాశ

ప్రభుత్వ ప్రకటనతో ప్రజల్లో ఉత్సాహం

కానీ మరుసటి రోజే ప్రక్రియకు బ్రేక్

స్పష్టత లేక గందరగోళం - నిరీక్షణలో లబ్ధిదారులు

**రాజంపేట, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి) :** కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైందని తెలిసిన వెంటనే ప్రజలు ఉత్సాహంగా మీ సేవా కేంద్రాలకు క్యూ కట్టారు. అయితే, సర్వర్ సమస్యల కారణంగా అప్లికేషన్ల దాఖలీలో అంతరాయం ఏర్పడటంతో నిరాశ నెలకొంది. ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని, మార్పులు, చేర్పులకు అవకాశం కల్పిస్తామని ప్రకటించడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. కానీ మరుసటి రోజే ఈ ప్రక్రియకు తాత్కాలికంగా బ్రేక్ వేయడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. సర్వర్ సమస్యలు నిరీక్షణలో లబ్ధిదారులు మీ సేవా కేంద్రాలకు వెళ్ళిన ప్రజలు గంటల తరబడి వేచిచూసినా, సైట్ ఓపెన్ కాకపోవడంతో అప్లికేషన్ల ప్రాసెసింగ్ పూర్తికాలేదు. నిరుత్సాహంతో కొందరు వెనుదిరిగారు. అధికారుల క్లారిటీ లేకపోవడం గందరగోళానికి దారి



రేషన్ దరఖాస్తులపై మరింత స్పష్టత కోసం అధికారులు మార్గదర్శకాలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. జిల్లా సివిల్ సప్లై అధికారులకు ఈ విషయంపై స్పష్టమైన సూచనలు అందించాలని వాట్సాప్ మెసేజ్లు పంపినట్లు తెలుస్తోంది. ప్రజల్లో నెలకొన్న అసంతృప్తిని నివారించేందుకు ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు.

## మాజీ జెడ్పిటిసి కి ఘన సన్మానం

**రామారెడ్డి ఫిబ్రవరి 9 (ప్రజాజ్యోతి) :** సదాశివనగర్ ఉమ్మడి మండలం మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు ఆస్ట్రేలియా పర్యటన దిగ్విజయంగా ముగించుకొని ఇండియాకు చేరుకున్న సందర్భంగా వారికి రామారెడ్డి మండల బిఆర్ఎస్ నాయకులు ఆదివారం స్వగృహంలో వెళ్లే ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామారెడ్డి మాజీ ఎంపీపీ నా రెడ్డి దశరథ్ రెడ్డి, గొల్లపల్లి గ్రామ అధ్యక్షులు రెడ్డి మల్లేష్, సీనియర్ నాయకులు ఆటికెల పెద్ద మల్లేష్, రామరెడ్డి సీనియర్ నాయకులు జంగం




లింగం, ఇసనపల్లి బాలయ్య, కందూరి సుమన్, తదితరులు ఘనంగా సన్మానించారు.

## ఎల్లారెడ్డి మండల బంజారా యూత్ సంఘం అధ్యక్షుడిగా గణేష్ నాయక్



**నాగిరెడ్డిపేట్,(ఎల్లారెడ్డి)ఫిబ్రవరి 9 (ప్రజాజ్యోతి) :** ఎల్లారెడ్డి మండలంలోని ఆదివారం ఆల్ ఇండియా బంజారా భవనంలో ఆదివారం మండల బంజారాల యూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల బంజారాల యూత్ అధ్యక్షునిగా మాలోత్ గణేష్ నాయక్, ఉపాధ్యక్షుడిగా మాలోత్ సుభాష్, ప్రధాన కార్యదర్శిగా కోలా సేవ్య నాయక్, కోశాధికారులుగా దానవత్ బన్సీలాల్, సభావట్ సంగారం నాయక్, సహాయ కార్యదర్శులుగా ఆంగోత్ రాజేంద్రప్రసాద్, మెగావత్ సంతోష్, ప్రచార కమిటీ సభ్యులుగా రాంజీ నాయక్, ప్రధాన సలహాదారులుగా విజయ్, సాంస్కృతి కార్యదర్శులుగా పవర్ సాయి తరుణ్, బన్సీలాల్, క్రీడా కార్యదర్శులుగా సభావత్ కుమార్, విస్లావత్ లక్ష్మణ్ లను ఏకోరేగా ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా గణేష్ నాయక్ మాట్లాడుతూ.. బంజారా సమాజ అభివృద్ధి కోసం ఐక్యంగా పనిచేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ తండాల యువకులు నాయకులు పాల్గొన్నారు.

## టీవీ టెక్నీషియన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**రామారెడ్డి ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి) :** కామారెడ్డి టీవీ టెక్నీషియన్ అసోసియేషన్ సంఘం ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. గౌరవ అధ్యక్షులు గా షబ్బీర్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా ఎస్ వి. ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా కోట శ్రీనివాస్, సెక్రటరీగా టీ. నర్సింలు, కోశాధికారిగా ఎం.స్వామి, యాక్టీవ్ మెంబర్స్ గా ఎండి బాసిద్, కిరణ్, నియమితులయ్యారని తెలియజేశారు. తమని ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులందరికీ నూతన అధ్యక్షుడు ఎస్ వి. ప్రసాద్ ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే సంఘ సభ్యులకు ప్రతి విషయంలో సహాయ సహకారాలు అందిస్తూ, సంఘ అభివృద్ధికి తమ వంతు కృషి ఎల్లవేళలా ఉంటుందని, అన్నారు.ఇన్సూరెన్స్ తో పాటు సంఘ భవన నిర్మాణానికి కృషి చేస్తానని తెలియజేశారు.

## నేడు ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా



**రాజంపేట (కామారెడ్డి) ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి) :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా వేయబడింది. శాసన మండలి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు. ప్రజల విజ్ఞాపనలను స్వీకరించేందుకు కలెక్టరేట్లో రూం నంబర్ 25 వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత దరఖాస్తులు హెల్ప్ డెస్క్లో సమర్పించవచ్చని తెలిపారు.

## నీలి పురుగుల నివారణ మాత్రల పంపిణీ వాయిదా



**రాజంపేట ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి):** 19 సంవత్సరాల లోపు పిల్లలకు నట్టల నివారణ కోసం అందించే ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు రాజంపేట వైద్య అధికారిని డాక్టర్ విజయ మహాలక్ష్మి, తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు నేడు చేపట్టాల్సిన ఈ కార్యక్రమాన్ని, కొత్త ఆదేశాలు వచ్చిన తర్వాత మాత్రమే కొనసాగిస్తామని ఆమె వెల్లడించారు. ప్రజలు సహకరించాలని, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కోసం మాత్రల పంపిణీ కీలకమైనదని ఆమె సూచించారు.

## యువతను బానిసలుగా మార్చిన ముఠా పోలీసుల అదుపులో



**రాజంపేట (బిక్కనూర్) ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి) :** బిక్కనూర్ మండలంలో గంజాయి విక్రయిస్తున్న ఎనిమిది మందిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. బిక్కనూర్ ఎస్ఐ ఆంజనేయులు వెల్లడించిన వివరాల ప్రకారం, మండల కేంద్రం, జంగంపల్లి, రామేశ్వర్పల్లి గ్రామాలకు చెందిన కొంత మంది యువకులు మహారాష్ట్ర నుంచి గంజాయి తెచ్చి విక్రయించడంతో పాటు, దాన్ని సేవిస్తూ పలువురు యువకులను బానిసలుగా మార్చారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు చర్యలు చేపట్టి, నిందితులను అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణ అనంతరం నిందితులను రిమాండ్కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.

పోలీసుల హెచ్చరిక: గంజాయి విక్రయాలు, వినియోగం యువతను చెడు మార్గంలో నడిపిస్తాయని పోలీసులు హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై నిఘా పెట్టి, వారు సరైన మార్గంలో నడవాలని చూడాలని సూచించారు. గంజాయి విక్రయం, రవాణా చేసే వారి గురించి సమాచారం అందించిన వారికి భారీ పారితోషికం ఇచ్చే అవకాశం ఉందని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పోలీసు అధికారులు తెలిపారు. చట్టపరమైన చర్యలు: గంజాయి వంటి మాదక ద్రవ్యాల విక్రయాలు, వినియోగం చట్టరీత్యా నేరమని పోలీసులు స్పష్టం చేశారు. ప్రజలు ఇలాంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తుల గురించి సమాచారం పోలీసులకు అందించాలని సూచించారు.

## దరఖాస్తుల పేరిట ఇంకెన్ని సార్లు ప్రజలకు మోసం

తాజా మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్



**జహీరాబాద్, ఫిబ్రవరి 09( ప్రజా జ్యోతి న్యూస్ )**సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం తాజా మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్. పాత్రికేయులతో మాట్లాడుతు దరఖాస్తుల పేరిట ఇంకెన్ని సార్లు ప్రజలను మోసం చేస్తారు అని మండి పడ్డారు. ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్నరు. కుల గణనలో వివరాలు తీసుకున్నరు. ఇప్పుడు మల్లా మీసేవలో దరఖాస్తులు అంటున్నరు. గ్రామ సభల పేరిట డ్రామా చేశారు. పథకాల పేరిట ఇన్నాళ్లు మీరు చేసిన హడావుడి స్థానిక సంస్థల ఎన్నికల కోసం చేసిన గారడీ నేనా? ప్రజా పాలన, గ్రామ సభల దరఖాస్తులకు విలువ లేదా? బిఆర్ఎస్ పాలనలో దరఖాస్తు లేకుండా, దస్త్రం లేకుండా తెలంగాణలో పథకాల అమలు జరిగింది. కాంగ్రెస్ పాలనలో దరఖాస్తులు అంటూమోసం చేస్తున్నారు. జనాల్లో గందరగోళం సృష్టిస్తున్నారు. పేదలకు రేషన్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలు అందించాలనే ఆలోచన కంటే, కోతలు పెట్టి ఎలా అందకుండా చేయలన్న దానిపైనే మీ ప్రభుత్వ దృష్టి ఉంది.దరఖాస్తుల పేరిట దగా చేయడం తప్పు, 14 నెలల పాలనలో మీరు చేసిందే ముంది. దరఖాస్తుల పేరిట కాలం వెళ్ల దీయడం మానేసి, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయండి అని కోరుతూ... ప్రజా పాలనలో దరకాస్తు చేసుకున్న లబ్దిదారు లకు రేషన్ కార్డు లే కాకుండా ఇందిరమ్మా ఇళ్ళు కౌలు రైతులకు 12000 రూపాయ లు కుడా అందించా లని ఈసందర్భంగా వారు కోరారు.

## రాత్రి వెబ్ సైట్ ఓపెన్ ... ఉదయం క్లోజ్




కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తులు చేసుకోవాలని
రాత్రికిరాత్రే జీవో జారీ చేసిన ప్రభుత్వం
కొత్తగా పేర్లు నమోదు, కొత్త కార్డు కోసం రాత్రి వెబ్ సైట్ ఓపెన్
ఉదయం మీసేవ కేంద్రాలకు వెళ్తే క్లోజ్

**జహీరాబాద్, ఫిబ్రవరి 09( ప్రజా జ్యోతి న్యూస్ )** ఆహార భద్రత పథకం కింద రేషన్ సరుకులు పొందేందుకు ప్రభుత్వం రాత్రికి రాత్రే జీవోను జారీ చేసింది. ఈ విషయాన్ని అధికార పార్టీకి చెందిన నాయకులు, సంబంధిత అధికారుల సెల్ఫోన్లలో స్టేటస్ చక్కరు కొట్టాయి. దీంతో రేషన్ కార్డుకు దరఖాస్తు చేసు కునేందుకు ఝరాసంగం మండలంలోని మీసేవ కేంద్రాలకు శనివారం ప్రజలు పరుగులు పెట్టారు. తీరా.. మీసేవ కేంద్రా లకు వెళి రేషన్కార్డులో పిల్లల పేర్ల నమోదుతోపాటు కొత్త రేషన్కార్డు కోసం దరఖాస్తు చేసుకుందామంటే వెబ్సైట్లో అప్లి కేషన్ నాట్ అవేలబుల్ అని రావడంతో ప్రజలు కంగుతిన్నారు. ఇది వరకే ప్రజాపాలనలో దరఖాస్తు చేసు కున్నామని, ఇటీవల నిర్వహించిన గ్రామసభల్లో రేషన్ కార్డు మంజూరు జాబితాలో పేర్లు రాని వారు అధికారుల సూచనల మేరకు మళ్లీ దరఖాస్తు చేసు కున్నామన్నారు. కానీ మళ్లీ రాత్రికి రాత్రే మీసేవలో దరఖాస్తు చేసుకోవాలని చెప్పడం. రాత్రికి రాత్రే వెబ్సైట్లో పేర్ల నమోదు అవకాశం కల్పించి, ఉదయమే నిలి పివేయడంపై ప్రజలు మండిపడు తున్నారు. ప్రభుత్వం రేషన్ కార్డుల జారీలో రోజుకు ఒక జీవో జారీ చేస్తూ గందరగోళానికి గురిచేయడం సరి కాదన్నారు. కొత్త రేషన్ కార్డులు, పిల్లల పేర్ల నమోదుకు స్పష్టత ఇవ్వాలం టున్నారు. ఇప్పటికే ప్రజాపాల నలో రేషన్ కార్డుల కోసం చేసుకున్న దరఖాస్తు లు పరిశీలించి మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## తునికి నల్ల పోచమ్మ ఆలయం భక్తుల రద్దీ



**కౌడిపల్లి ప్రజా జ్యోతిఫిబ్రవరి9:** మండల పరిధి లోని తునికి గ్రామ శివా రులో వెలిసిన శ్రీ నల్ల పోచ మ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శిం చుకుని మొక్కులు చెల్లించు కున్నారు ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, రాజేష్ శర్మ లు అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ చేసి పూజ కార్యక్రమలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివశక్తుల పూనకాలు శ్రీ నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారుఆలయ ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి సేద తీరారు భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈ ఓ రంగా రావు ఏర్పాట్లు కల్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ,ఆలయ సిబ్బంది రాజు ,అశోక్ గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కౌడి పల్లి లో మల్లన్న జాతర ఉత్సవాలు




**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 9:** మండలం కేంద్రంలో శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు భాగంగా ఆదివారం గోకుల్ యాదవ్ సంగం సభ్యులు , ఒగ్గు పూజారులు శేఖర్ బృందం ఆధ్వర్యం లో ఆదివారం రోజున గంగ స్థానము బయలుదేరుట కార్యక్రమం నిర్వహించారు మూడవరోజు న సోమవారం దేవుని లగ్నం అగ్నిగుండం మరియు ధ్వజస్తంభం ఉక్కు గొలుసు బోనాలు తిరుగుట ఒగ్గు కళాకారుల ఒగ్గు కథ నాలుగవ రోజున మంగళవారం నాగవెల్లి బోనాలు అన్నసంతర్పణ ఐదవ రోజు బుధవారం ఎల్లమ్మ కళ్యాణం బోనాలు ఊరేగింపు ఉంటుందని పేర్కొన్నారు ఐదు రోజులు పాటు జరిగే జాతర ఉత్సవాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలి రావాలని గోకుల్ యాదవ్ సంగం సభ్యులు తెలిపారు.

# ఉపాధ్యాయుల జీవన ప్రమాణాలని పెంచడంలో పిఆర్టియు కృషి ఎనలేనిది

జిల్లా అధ్యక్షులు సుంకరి కృష్ణ
ఘనంగా పిఆర్టియు 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి గెలిపిద్దాం
ప్రధాన కార్యదర్శి సామ్యానాయక్




**మెదక్ (ప్రజాజ్యోతి )** పిఆర్టియు టి ఎస్ ఆవిర్భావ దినోత్సవంపురస్కరించుకొని. ఆదివారం నాడు మెదక్ జిల్లా కేంద్రంలోని పిఆర్టియు భవన్లో మెదక్ జిల్లా శాఖఆధ్వర్యంలో ఘనంగా పి ఆర్ టి యు 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కేంద్ర ఆవరణలో పిఆర్టియు టి ఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంఘ వ్యవస్థాపకులు కీ.శే సామల యాదగిరి చిత్రపటానికి నివాళులు అర్పించారు.అనంతరం పి ఆర్ టి యు మెదక్ జిల్లా అధ్యక్షులు సుంకరి కృష్ణ పతకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుమాట్లాడుతూ ఉపాధ్యాయుల జీవన ప్రమాణాలని పెంచడంలో పిఆర్టియు చేసిన కృషిని వివరించారు . ఉపాధ్యాయ సమస్యలను సాధించడంలో పిఆర్టియు ముందుంటుందని 54 సంవత్సరాలనుండి పిఆర్టియు ఎన్నో జీవోలను సాధించిన సంఘం అని ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయులకు అనేక రకాల సదుపాయాలను కల్పించడంలో పిఆర్టియు సంఘం ముందు వరుసలో ఉంటుందన్నారు.రాబోయే కాలంలో కూడా ప్రతి ఉపాధ్యాయునికి ఉన్న సమస్యల సాధనలో పిఆర్టియు కృషి చేస్తుందని పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను, మరియు 317 సమస్యను సాధించడానికి పి ఆర్ టి యు రాష్ట్ర శాఖ తీవ్రంగా కృషి చేస్తుందన్నారు. మరియు కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలను మోడల్ గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను , సాధించడానికి, సిపిఎస్ రద్దు గురించి పిఆర్టియు తీవ్రంగా పోరాటం చేస్తుందని ఆయన తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్యా నాయక్ మాట్లాడుతూ, ఉపాధ్యా యుల సమస్యల సాధనకై నిరంతరం పోరాటం చేస్తుందని మరియు ఈ నెల 27వ తేదీన జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్టియు టి ఎస్ అధికారిక అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి కి అధిక మెజార్టీ తెచ్చే విధంగా ప్రతి పిఆర్టియు కార్యకర్త కష్టపడాలని ఆయన కోరారు . మెదక్ జిల్లాలో సంఘ ఉన్నతికి శ్రమించి , సంఘ ఔన్నత్యం కోసం పనిచేసిన సీనియర్ ఉపాధ్యాయులు వెంకట్రాంరెడ్డి, దుర్గయ్య సత్యనారాయణ రెడ్డి మహేష్ , వీరేందర్ , సుధాకర్లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్.మల్లారెడ్డి, వెంకట్రాం రెడ్డి , అనిల్ రెడ్డి, పంతులు రాజు, హరిబాబు, జనార్ధన్, శ్రీనివాస్ , నవీన్, నరేందర్ రెడ్డి, సతీష్ రావు , చందర్ గురువనాయుడు , సురేష్ , త్యార్ల శ్రీనివాస్, తాళ్ల శ్రీనివాస్ జిల్లాలోని వివిధ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాష్ట్ర జిల్లా , బాధ్యులు పాల్గొన్నారు.

## భవిష్యత్ లో తెలంగాణ బీజేపీ దే

సమన్వయంతో కృషి చేయాలి
కాంగ్రెస్ చేసిందేమిటి.....?
కార్ల కొనుగోలు లో అవినీతికి పాల్పడింది కేసీఆర్ ప్రభుత్వం
మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఘాటు వ్యాఖ్య






**మెదక్ ప్రతినిధి ( ప్రజాజ్యోతి ):** ఢిల్లీలో కేజ్రివాల్ చెల్లె కవిత తో కలిసి సీసాలు అమ్మి శీష్ మహోల్ నిర్మించాడని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. మెదక్ లో బీజేపీ కార్యాలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మద్దతుగా మండల పార్టీ అధ్యక్షుల తో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపీ హాజరై మాట్లాడారు. అన్నా హజారే శిష్యుడిగా అవినీతిపై పోరాటం చేస్తానని వచ్చిన కేజ్రివాల్ పాలన అంతా అవినీతి బురదలో మునిగిందన్నారు. చెల్లె కవిత తో కలిసి సీసాలు అమ్మితే వచ్చిన డబ్బుతో కేజ్రివాల్ శీష్ మహోల్ పేరుతో అద్దాల మెడ నిర్మించాడని ఆరోపించారు. మహోల్ లో నిర్మించిన టాయిలెట్స్ కు రూ. 50 కోట్లు ఖర్చు చేయడం పై ఢిల్లీ ప్రజల్లో ఆగ్రహం తెచ్చేందుకు ప్రధాన కారణంగా చెప్పారు. అవినీతి మరక ఉన్నా ఏ పార్టీకి ప్రజలు దగ్గరకు తీయలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తో పాటు కేసీఆర్ ప్రభుత్వం కార్ల కొనుగులు లో కూడా అవినీతికి పాల్పడిందని విమర్శించారు.బీ అర్ ఎస్ పార్టీ చేసిన అవినీతి, కుటుంబ పాలన నుంచి ప్రజలు దూరం పెట్టారని అన్నారు. నేటి సమాజంలో కష్టపడి నిజాయితీగా అంటేనే ప్రజలు మళ్ళీ అవకాశం ఇస్తారని, లేదంటే అధఃపాతాళానికి తొక్కుతారని ఢిల్లీ లో వచ్చిన ఫలితాలే నిదర్శనం గా అభివర్ణించారు. పప్పు యాదవ్ గురించి మాట్లాడడానికి ఏమి లేదన్నారు. ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఈ సారి కూడా కాంగ్రెస్ కు గాడిద గుడ్డు సున్నానే వచ్చిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఢిల్లీ లో ఉన్న ఏడు సీట్లకు ఏడు బీజేపీ యే గెలిచిందని, గత కొన్ని పర్యాయాలుగా అక్కడి ప్రజలకు కాంగ్రెస్ కు గుండు సున్నా కే పరిమితం చేస్తున్నారన్నారు. మూడు రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వం వస్తే ముక్త్ భారత్ సాధిస్తామని చెప్పారు. రెండు సీట్లే అన్నప్పుడు అందులో తెలంగాణ నుంచి ఒక్క సీటు, గుజరాత్ నుంచి ఒక ఎంపీ సీటు ఉందని, కానీ తెలంగాణ లో మాత్రం ఇప్పటికీ ప్రభుత్వం రాలేదని అన్నారు.అందరూ కష్టపడితే భవిష్యత్ లో తెలంగాణ లో పక్క బీజేపీ సర్కార్ వస్తుందని ధీమా గా చెప్పారు. 125 ఏళ్ల చరిత్ర ఉన్న పార్టీగా చెప్పే కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేసిందని ప్రశ్నించారు. బీజేపీ పాలనలో మోడీ 370 ఆర్టికల్ రద్దు చేశాడని, రామ మందిరం నిర్మాణం చేశాడని, రోజుల ఆరు కోట్ల మంది వస్తున్న మహా కుంభమేళా ను విజయవంతంగా అక్కడి ప్రభుత్వం కొనసాగిస్తుందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నింటా విఫలమైందని ఆరోపించారు. 8 వేల మంది ఉద్యోగులు రిటైర్డు అయితే ఒక్కరికీ బెనిఫిట్స్ ఇవ్వకపోగా ప్రభుత్వం ఇస్తామని చెప్పిన డిఏ ను కూడా ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డి, బీజేపీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, విష్ణు వర్ధన్ రెడ్డి, పంజా విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మొదలైన స్థానిక సంస్థల ఎన్నికల సందడి

రిజర్వేషన్ల కేటాయింపులపైనే ఉత్కంఠ లి ఎన్నికల
ఏర్పాట్లలో నిమగ్నమైన జిల్లా యంత్రాంగం
వారంలోగా ఎన్నికల షెడ్యూల్




**జహీరాబాద్, ఫిబ్రవరి 09( ప్రజా జ్యోతి న్యూస్)**సంగారెడ్డి జహీరాబాద్ మొగుడం పల్లి కోహిర్ న్యాల్కల్ ఝరాసంగం మండలాలలో స్థానికసంస్థల ఎన్నిలకు సంబంధించి నోటిఫికేషన్ త్వరలో వెలువడే అవకాశం ఉన్న నేపథ్యంలో ఇప్పటికే గ్రామాల్లో ఎన్నికలసందడి మొదలైంది. ఎంపిటిసి, జడ్పిటిసి గ్రామ పంచాయతీలకు, వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. ఈసారికేటాయించే రిజర్వేషన్ల పైనే అందరి దృష్టి ఉంది. ఆశావహులు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. గ్రామాల్లో సామాజిక వర్గాలనుబట్టి రాజకీయపార్టీల నాయకు లు రిజర్వేషన్లను ఎవరికివారే అంచనా వేసుకుంటు న్నారు. రిజర్వేషన్లు వెలు వడిన వెంటనే పోటీ చేసేందుకు ఇప్పటి నుంచి సంసిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో ఇప్పటి నుంచే ఆశావహులు గ్రామాల్లో ప్రజలతో మమేకమవుతూ ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. అంతేగాకుండా ప్రస్తుతం ఉన్న పార్టీలోనే కొనసాగాలా... లేదా వేరే పార్టీలోకి మారాలా అనే ఆలోచనల్లో కొంతమంది ఉన్నట్లు వినిపిస్తుంది. ఇది ఇలా ఉంటే మరికొంత మంది పార్టీలతో సంబంధం లేకుండా ఓటర్లను వలకరి స్తున్నారు. సంగారెడ్డి జిల్లాలో 633 గ్రామ పంచాయ తీలు, 276 ఎంపిటిసిలకు ఎన్నికలు జరగ నున్నాయి. ఇప్పటికే జిల్లా యంత్రాంగం ఎన్నికల ఆ నిర్వహణపై అవసరమైన ఏర్పాట్లు నిమగ్నమై ఉంది. రిజర్వేషన్లు తమకు అనుకూలంగా వస్తాయో, లేదోనని భావిస్తూనే మరోవైపు కీలక నేతలు సర్పంచ్లు, ఎంపిటిసిలుగా పోటీ చేయడానికి సిద్ధ మవుతున్నారు. అధికార కాంగ్రెస్పార్టీ నాయకులు జోష్ పెంచుకుంటున్నారు. గతంలో సర్పంచు లు, ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, ఎంపిపి లుగా ఎక్కువ మంది బిఆర్ఎస్కు చెందినవారే గెలుపొందారు. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉంది. ఎన్నో సంవత్సరాల నుంచి పార్టీకి పనిచేసిన వారు ఈసా రైనా స్థానిక ఎన్నికలలో తమకు పదవీయోగం ఉంటుందని ఆశలో ఉన్నారు. సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి వదవులపై ఆశలు పెంచుకొని వివిధ పార్టీలనాయకులు పార్టీపెద్దల మద్దతు కూడగట్టు కునే ప్రయత్నంలో ఉన్నారు. అధికారంలో ఉన్న పార్టీ మద్దతు ఉంటేనే గెలువు సాధ్యమవు తుందని ఆపార్టీ నుంచి టికెట్ పొందేందు కు ఆశావహులు ప్రయత్నాలు మొదలు పెడుతున్నారు. స్థానికసంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్పార్టీ అధికారంలో ఉండదం కలి సొస్తుందని కాంగ్రెస్లోని ఆశావహు లున్నారు.ప్రతిపక్షపార్టీ అయిన బిఆర్ఎస్ పంచాయతీ ఎన్నిక లపై దృష్టిపెట్టింది. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధా నాలు, ఎన్నికలలో కాంగ్రెస్పార్టీ ఇచ్చిన గ్యారెం టీలు అమలుచేయకపోవడం వంటి అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తేనే స్థానిక ఎన్నికలలో పట్టుసాధిస్తామని ధీమాలో ఉంది. స్థానిక సంస్థల ఎన్నిక లలో వ్యక్తి ముఖ్యమని పార్టీ కాదని మరి కొందరు వాదిస్తున్నారు. ఏపార్టీమద్దతుతో ఎవరె వరికి పోటీ ఉంటుందో గ్రామాల్లో చర్చించుకుంటు న్నారు. రిజర్వేషన్లు అనుకూలిస్తే సర్పంచ్ నీకు, ఎంపిటిసి నాకంటూ లెక్కలేసుకుంటున్నారు.

## మరమ్మతులకు నోచుకోని వనంపల్లి బీటీ రోడ్డు



జహీరాబాద్, ఫిబ్రవరి 09( ప్రజా జ్యోతి న్యూస్ )ఝరాసంగం మండలంలోని వనంపల్లి నుండి సిద్దాపూర్ వైపుగల బీటీ రోడ్డు ధ్వంసం కావడంతో ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారు. అలాగే వనంపల్లి నుండి న్యాల్ కల్ మండలం లోని మిర్జాపూర్ గ్రామం వైపు ఉన్న బీటీ రోడ్డు కూడా ఇదే పరిస్థితి ఉండటంతో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. దాదాపు 10 సంవత్సరాల క్రితం మి ర్జాపూర్ నుండి వనంపల్లి, సిద్దాపూర్ గ్రామాల మీదుగా ఝరాసంగం వరకు బీటీరోడ్డు మరమ్మతు పనులు చేపట్టారు. ఈ పనులు నాసి రకంగా చేపట్టడంతో ఆరు నెలలు కాక ముందే బీటీ లేచిపోయి కంకర కనిపించ డంతో వెంటనే అక్కడక్కడ బీటీతో నామమాత్రంగా పనులు చేశారు. కానీ నాణ్యత లోపం మూలంగా ఈ రోడ్డు వెంటనే ధ్వంసమై కంకర తేలడంతో అప్పటి నుండి ప్రజలు ఇబ్బందులు పడు తూనే ఉన్నారు. ప్రస్తుతం బీటీ పూర్తిగా లేచిపోయి కంకరరోడ్డుగా దర్శనమిస్తుంది .ఈ రోడ్డుపై విపరీతమైన కంకర తేలి పోవడంతో పాటు గుంతలు పడడంతో రాకపోకలు సాగించడానికి ప్రజలుముప్పు తిప్పలు పడుతున్నారు. వర్షాకాలం లోనైతే గుంతల్లో నీరు నిల్చుని వాహ నాలు ప్రమాదానికి గురైన సంఘటనలు ఉన్నాయి.ఈ రోడ్డు కిరు వైపులా ముళ్ళ పొదలు కూడా విపరీతంగా ఉండటంతో ఎదురెదురుగా వాహనాలు వస్తున్న సమయంలో ప్రమాదాలు చోటు చేసుకుం టున్నాయి. దీంతో వాహనాల మాట అటుంచితే కనీసం కాలినడకన వెళ్లా లన్నా ఈ రోడ్డు ఏమాత్రం అనువుగా లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సిద్దాపూర్ ఝరాసంగం మధ్య ఉన్న బీటీ రోడ్డుపై కూడా విపరీత మైన గుంతలు పడడంతో గతంలో మట్టి పోసి తాత్కాలికంగా గుంతలను పూడ్చి వేశారు. కాగా సిద్దాపూర్ నుండి రుక్మా పూర్ వైపు ఉన్న రోడ్డు కూడా ధ్వంసమై కంకర తేలిపోయింది. ఆయా రోడ్ల పై వివిధ మండలాల ప్రజలతో పాటు కర్ణాటక, మహా రాష్ట్రలకు చెందిన భక్తులు ప్రయాణిస్తూ ఝరాసంగంలోని కేతకి సంగమేశ్వర స్వామి ఆలయానికి వచ్చి పోతుంటారు. కానీ ఇటు ప్రజా ప్రతినిధులు గాని, అటు అధికారులు గానీ ఈ రోడ్ల మరమ్మతుపై శ్రద్ధ చూపడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అయితే గత సంవత్సరం రుక్మాపూర్ నుండి కొద్ది దూరం మాత్రమే బీటీ రోడ్డు ( బీటీ రెన్యువల్ )వేసి అక్కడినుండి సిద్దాపూర్ వైపు రోడ్డు మరమ్మతులు చేయకపోవడం పట్ల ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన ధ్వంసమైన ఈ బీటీ రోడ్లను మరమ్మతులు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**నారాయణఖేడ్:** మండలంలోని సత్యగామ గ్రామానికి చెందిన పుప్పాలా రామయ్య భార్య ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 27000రూపాయల చెక్కును ఆదివారం లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్తను గుండెలో పెట్టుకొని చూసుకుంటానని అన్నారు. ఎవరు అధైర్య పడవద్దు ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండి మీ సమస్య కోసం కృషి చేస్తానని అన్నారు. వారితోపాటు గ్రామ తాజా మాజీ సర్పంచ్ వెంకటేశం, రాజిరెడ్డి, సాయిరెడ్డి, చాకలి అంజయ్య, మల్లయ్య, గైని నాగయ్య, అంపయ్య, గైని రాజు తదితరులు ఉన్నారు.

# వాణి కాన్వెంట్ స్కూల్ లో వండర్ కిడ్స్ వైజ్ఞానిక ప్రదర్శనలు

**సికింద్రాబాద్ /కంటోంమెన్ట్ 9 .(ప్రజా జ్యోతి ). :** విద్యార్థులు రూపొందించిన నూతన ఆవిష్కరణలు ప్రదర్శించడానికి , విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో పరిశోధన, ప్రాజెక్టులను రూపొందించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహద పడుతాయని కంటోంమెన్ట్ mal శ్రీ గణేష్ అన్నారు . ఈ విద్యా సంవత్సరంలో మండల , జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యం లో కంటోంమెన్ట్ 6వ వార్డ్ లోగల వాణి కాన్వెంట్ లో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు , ఈ కార్యక్రమానికి కంటోంమెన్ట్ mal శ్రీ గణేష్ , కంటోంమెన్ట్ బోర్డు 6వ వార్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్, ముఖ్య అతిధులుగా ఫల్గుణి పాటశాల ప్రిన్సిపాల్ మంజుల వాణి, కరస్పాండెంట్ శ్రీనివాస్ లతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు .ఈ నేపథ్యం లో విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల అద్భుత ఆవిష్కరణలు ప్రాజెక్టులను వారు తిలకిస్తూ వివరాలను అడిగి తెలుసుకుంటూ ప్రతి ఒక విద్యార్థిని పలకరించి వారిని అభినందించారు . ఈ సందర్భంగా malమాట్లాడుతూ .. విద్యార్థులను విజ్ఞానశాస్త్రం వైపు మళ్లించి ఏటా ఒక అంశాన్ని ఎంచుకుని అందుకు అనుగుణంగా విద్యార్థులు ప్రాజెక్టులు రూపొందించేలా చేయాలనీ అన్నారు చిన్ననాటి నుండి విద్యార్థులకు పలు వైజ్ఞానిక అంశాల పట్ల అవగాహన కల్పిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విజ్ఞానం పట్ల విద్యార్థులకు అవగాహన ఉంటే వారు భవిష్యత్తులో ఏ విధంగా తయారు కావాలో ఇప్పట నుంచి నేర్చుకుంటారని ఆయన వ్యక్తం చేశారు తరగతి గదులలో ఉపాధ్యాయులు ఆసక్తి గల విద్యార్థులను గుర్తించి ఆయా రంగాలలో వారిని




ప్రోత్సహిస్తే అద్భుత సృష్టిస్తారని అన్నారు , అనంతరం పాండుయాదవ్ మాట్లాడుతూ .. విద్యార్థుల మేధస్సు, సృజనాత్మకతకు ఇవి దోహదపడుతయని , ఉపాధ్యాయుల మార్గదర్శకంలో వివిధ రకాల ప్రాజెక్టులను రూపొందించి నిత్యం ఎదుర్కొంటున్న పలు సమస్యలకు పరిష్కారం చూపే అవకాశముంది.అన్నారు శాస్త్ర, సాంకేతిక అంశాలపై అభిరుచి చూపుతున్న బాలలు భవిష్యత్తులో ఆయా రంగాల్లో శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు ఈ లాంటి వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడుతాయన్నారు . కార్యక్రమం లో స్థానిక బీజేపీ నాయకుడు బానుక మల్లికార్జున్ , రాయల్ కుమార్ , బోయినపల్లి మార్కెట్ కమిటీ సభ్యులు , ప్రభాకర్ , సాయి శరత్ , పాటశాల యాజమాన్యం సభ్యులు ఉతేజ్ , శ్రీనికేత్ పాటశాల వైస్ ప్రిన్సిపాల్ రశ్మిత రాజ్ , వివిధ పాటశాల ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు .

## విజయవంతంగా ముగిసిన ప్రమాణ

**-అలరించిన సాంకేతిక-సాంస్కృతికోత్సవాలు- విద్యార్థులలో మిన్నంటిన కోలాహలం**

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి :** హైదరాబాద్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న వార్షిక సాంకేతిక-సాంస్కృతికోత్సవాలు ఆదివారం నిర్వహించిన ఈడీఎం - డీజే నైట్ తో విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన పలు కార్యక్రమాలలో విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాల విద్యార్థులు తమ ప్రతిభ, నైపుణ్యాలను ప్రదర్శించి, ప్రేక్షకుల మన్ననలను చురగొన్నారు,ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ కుమార్,ఆత్మీయ అతిథిగా పాల్గొన్న SYNYCS గ్రూపు ముఖ్య కార్యనిర్వహణాధికారి, వ్యవస్థాపకుడు శ్రహంజ్ ప్రమాణ-2025ను లాంఛనంగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి, విద్యార్థులను ఉన్నతాశయాల వైపు ప్రేరేపించేలా ప్రసంగించారు.మూడు రోజుల పాటు జరిగిన ఈ వేడుకలలో విద్యార్థుల ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీసేలా పలు కార్యక్రమాలను నిర్వహించారు. పలు కార్యశాలలు, ఆటో ఎక్స్ పో. బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్ తో పాటు




వివిధ పోటీలు, ర్యాంప్ వాక్, నృత్యాలు, పాటల పోటీలను నిర్వహించారు. ఇవన్నీ విద్యార్థులలో నిబిడీకృతంగా ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఉపకరించాయనడంలో సందేహం లేదు. కళాకారుల ప్రతిభా ప్రదర్శన విభాగంలో నికితా గాంధీ, మంగ్లీ తమ హుషారు పాటలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.
ఇక చివరి రోజు ప్రపంచ ప్రసిద్ధ జూలియా బ్లిస్, పీఆర్ వో బ్రదర్స్ యొక్క అద్భుతమైన ఈడీఎం- డీజే నైట్ ప్రదర్శనతో ప్రమాణ-2025 విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమం విద్యార్థులందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి వారి గమనాన్ని కొత్త



కోణంలోకి తీసుకెళ్లింది. ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీలు, ఇతరత్రా కార్యక్రమాలలో హైదరాబాద్ నగరం లో ఉన్న పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు కూడా పాల్గొని తమ ప్రతిభా ప్రదర్శించారు,ఈ కార్యక్రమంలో గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు పర్యవేక్షణలో రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆధ్యాపక సలహాదారు ప్రొఫెసర్ పి త్రినాథరావు, డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ ప్రతినిధి రాహుల్ మండల్, పలువురు అధ్యాపకులు, ప్రమాణ కోర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ ను నిరసిస్తూ చలో ఇందిరాపార్క్

**- సీపీఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్**



**చేవెళ్ల ఫిబ్రవరి 09(ప్రజా జ్యోతి):** బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ చలో ఇందిరా పార్క్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు.బిజెపి ప్రభుత్వం బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయాన్ని నిరసిస్తూ సిపిఎం పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పదివేల మందితో రేపు అనగా 10 వ తేదీన చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని చేవెళ్ల డివిజన్ లోని కార్మికులకు, కర్షకులకు, పేద ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ... కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మాత్రమే బడ్జెట్ లో కేటాయింపులు చేస్తున్నారని కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణ నుంచి 8 మంది బిజెపి పార్లమెంటు సభ్యులు, ఇద్దరూ కేంద్ర మంత్రులు ఉన్న తెలంగాణకు ఒరిగిందేమీ లేదని అన్నారు. బిజెపి పార్లమెంట్ సభ్యులకు చిత్తశుద్ధి ఉంటే నరేంద్ర మోడీతో కొట్లాడి అధిక నిధులు తీసుకురావాలని లేనిపక్షంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిన వారు అవుతారని అన్నారు. రేపు జరిగే ధర్నాలో పెద్ద సంఖ్యలో కార్మికులు కర్షకులు పేద ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## పథకాల విజేతలకు అభినందనలు తెలియజేసిన కొండ విజయకుమార్



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి):** కేరళ రాష్ట్రంలో నిర్వహించిన జాతీయ మాస్టర్స్ పోటీల్లో పథకాలు సాదించిన విజేతలను తెలంగాణ సంయుక్త కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ అభినందించారు.చందానగర్ హుడాకాలనీ లో నిర్వహించిన కార్యక్రమంలో పథకాలు సాదించిన వారిని అభినందిస్తూ రానున్న పోటీల్లో మరిన్ని పథకాలు సాగించేందుకు స్టేడియాలలో శిక్షణ అందచేస్తామని కొండ విజయ్ తెలిపారు. పీజేఆర్ స్టేడియం తో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో శిక్షణ పొందిన ఆజయ్ కుమార్,రామారావు, ఏసురత్నం, నాగలక్ష్మి, స్వాతి, మానసపతి, శివాలీలరెడ్డి, స్వాతి గౌడ్,జయలక్ష్మి, మల్లేశ్వరి, శైలజ, భావాని తదితరులు పథకాలు సాదించిన వారిలో ఉన్నారు.మొత్తం 21 పథకాలు రాగా,7 బంగారు,7 రోజంతా,7 కాంస్య పథకాలు సాదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నూనె సురేందర్ ,ట్రెజరర్ స్వాతి తో పాటు మాస్టర్స్ పాల్గొన్నారు.

## దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం





ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి :** దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ లో గల మహాదేవుని ఆలయంలో వంటశాల షెడ్ నిర్మాణ పనులకు ఆదివారం నాడు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, ప్రతాప్ గౌడ్, వెంకటేష్, మల్లేష్ యాదవ్, శ్రీరాములు, శంకర్, ఆలయ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## కూన శ్రీశైలం గౌడ్ కలిసిన దుండిగల్ మున్సిపల్ నూతన కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 9(ప్రజా జ్యోతి ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో తన నివాసం వద్ద మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ దుండిగల్ మున్సిపల్ నూతన కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ శాలువాతో సత్కరించి..పుష్పగుచ్చం అందజేశారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ వెంకటేశ్వర్ నాయక్ శుభాకాంక్షలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



25 ఏళ్ల తర్వాత కలుసుకున్న చిన్ననాటి విద్యార్థులు

**శామీర్ పేట్, ఫిబ్రవరి 09,(ప్రజాజ్యోతి):** శామీర్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదివిన పూర్వ విద్యార్థులు అపూర్వ ఆత్మీయ సమ్మేళనం చేసుకున్నారు. మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ లోని జిల్లా ఉన్నత పాఠశాలలో చదివిన 1999-2000 బ్యాచ్ కు చెందిన విద్యా సంవత్సరం 10వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఉప్పర్ పల్లి లోని లియోనియా రిసార్ట్స్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. 25 ఏండ్ల తరువాత పూర్వ విద్యార్థులు అందరు కలుసుకోవడంతో విద్యార్థి దశ నాటి తరగతి గదుల్లోని తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కుటుంబ వివరాలను ఒకరిని ఒకరు అడిగి తెలుసుకున్నారు. మధుర జ్ఞాపకాలను పంచుకుంటూ రోజంతా ఎంతో ఉత్సాహంగా గడిపారు. తమకు విద్యా బుద్ధులు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదం పొందారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై. నాగేశ్వర్ రావు,ఉపాధ్యాయులు కృష్ణా రెడ్డి, వినల్, రవి, అనురాధ, పుష్పలత, పద్మ, లలిత, జనార్దన్ చారి,శ్రీరాములు, కృష్ణ గురువులను చిరు సన్మానం చేసి గురు భక్తిని చాటుకున్నారు.

## భవన నిర్మాణ రంగ కార్మికులకు పెన్షన్ సౌకర్యము కల్పించాలి

- లేబర్ అడ్డాల దగ్గర మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి
- ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి

**చేవెళ్ల ఫిబ్రవరి 09(ప్రజా జ్యోతి):**భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామిఅన్నారు.చేవెళ్ల మండల కేంద్రంలోని భూ పోరాట కేంద్రం సిపిఐ కాలనీ పేస్ 2 లో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల మూడవ మహాసభలను బి ఓ సి మండల అధ్యక్షుడు రామచందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటియూసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామస్వామి హాజరై మాట్లాడుతూ... భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియో ఇవ్వాలని లేబర్ అడ్డాల దగ్గర మౌలిక వసతులు మంచినీటి సౌకర్యము మొబైల్ టాయిలెట్స్ 5 రూపాయలకే భోజనము ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా బిఓసి కార్మికులందరూ లేబర్ కార్డులను తప్పకుండా తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా భవన నిర్మాణ రంగ కార్మికుల మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిఓసి ప్రధాన



కార్యదర్శి ఎస్ మల్లేష్ ఏఐటియుసిజిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి స్వామి బిఓసి జిల్లా కార్యవర్గ సభ్యులు రామచందర్ శ్రీను ఏఐటియుసి జిల్లా కౌన్సిల్ సభ్యురాలు వడ్ల మంజుల మరియు కార్మికులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం మండల నూతన కమిటీ

బిఓసి మండల అధ్యక్షుడిగా శ్రీను ఉపాధ్యక్షులుగా యాదగిరి, బాబు, హనుమంతు ప్రధాన కార్యదర్శిగా రామచందర్ ఉప ప్రధాన కార్యదర్శిగా శ్రీను కార్యవర్గ సభ్యులుగా అంజమ్మ సావిత్రి రామచంద్రయ్య కృష్ణ మురళి శ్రీకాంత్ సుగుణమ్మ మరియు 15 మంది కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ తల్లీ మరియు శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లీ జాతర



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 9(ప్రజా జ్యోతి ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సూరారం శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ తల్లీ మరియు శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లీ జాతర మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ:సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సంతోష్ ముదిరాజ్, 130 డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, నిఖిల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, కరణ్, హరికిరణ్, భాస్కర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, రాజు చారీ, నగేష్ రెడ్డి, తులసి, మౌనిష్ యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో గౌరీ శంకర్ ప్రతిభ

**- ప్రతి ఒక్కరు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలి : మాస్టర్ మురళీధర్ ముదిరాజ్**

**అమీర్ పేట్, ఫిభ్ర వరి 9(ప్రజాజ్యోతి) :** సీనియర్ జర్నలిస్ట్ గోనెల కుమారస్వామి ముదిరాజ్ కుమారుడు గోనెల గౌరీ శంకర్ ముదిరాజ్ కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచాడు.ప్రస్తుతం అమీర్ పేటలోని గురుగోబింద్ సింగ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో ఆదివారం జరిగిన పోటీల్లో పర్పుల్ బెల్ట్ గెలుచుకున్న ఈ చిచ్చర పిడుగు గతంలో కూడా అనేక విజయాలను సాధించాడు.చిన్ననాటి నుంచి ఆత్మ రక్షణ విద్య పట్ల ఆసక్తి ఉన్న గౌరీ శంకర్ పెరుగుతున్న కొద్ది కరాటే పై పట్టు సాధిస్తూ ఉన్నాడని తల్లిదండ్రులు చెబుతున్నారు.మాస్టర్ ముత్యాల మురళీధర్ ముదిరాజ్ శిక్షణలో రాటు దేలుతున్నాడు అని గోనెల కుమారస్వామి ముదిరాజ్ చెప్పారు. ప్రస్తుతం ఏడో తరగతి చదువుతున్నాడని పేర్కొన్నారు.ఈ అపూర్వ సందర్భాన్ని పురస్కరించుకొని మురళీధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని అన్నారు. తద్వారా తమ





ను తాము రక్షించుకోవడంతో పాటు ఇతరులకు రక్షణ కల్పించే మానసిక ధైర్యం ఏర్పడుతుందన్నారు.అది స్వీయ భద్రతతో పాటు సమాజానికి కూడా మేలు చేస్తుందని పేర్కొన్నారు.బాల బాలికలు విద్యార్థి దశ నుంచే కరాటే,కుంగ్ ఫు, జూడో వంటివి నేర్చుకోవడం వల్ల వారిలో సెల్ఫ్ కాన్ఫిడెన్స్,దేహ ధారుద్యం,మానసిక పరిపక్వత పెరుగుతాయని వివరించారు.పాఠశాలల్లో కూడా అందుకోసం ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయాలని అభిప్రాయపడ్డారు.తన శిష్యుడు గౌరీ శంకర్ ముదిరాజ్ పర్పుల్ బెల్ట్ గెలవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.బాబు రాజ్,మోహన్ లతో కలిసి బెల్ట్ ను బాలుడికి ప్రదానం చేశారు.ఈ పోటీల్లో లాశ్వవి పర్పుల్, స్నేహ, అర్జున్ గ్రీన్ బెల్ట్, శశాంక్, కరిష్మా బ్రౌన్ బెల్ట్ అందుకున్నారు.పలువురు మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## వి ఆర్ కమాన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి




**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 9(ప్రజా జ్యోతి ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ లోని కే వి ఆర్ కాలనీ వాసులు నూతనంగా ఏర్పాటు చేసుకున్న కె వి ఆర్ కమాన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ బొంగునూరి కిషోర్ రెడ్డి, కోలన్ శ్రీనివాస్ రెడ్డి, దూసకంటి పద్మ రావు, శామీర్పేట్ ప్రకాష్, క్యాసరం సత్యనారాయణ, మహేందర్ వంశీ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్షురాలుగా చిలుముల స్వప్న



**చొప్పదండి, ఫిబ్రవరి 9 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఆర్నకొండ గ్రామానికి చెందిన చిలుముల స్వప్న రెండవసారి తిరిగి ఎన్నికైనారు. హైదరాబాద్ లో జరిగిన మహిళా కాంగ్రెస్ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని తీసుకున్నారు. రాబోవు రోజుల్లో పార్టీ పటిష్టతకు కృషి చేయడంతో పాటు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి చెందిన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా చిలుముల స్వప్న తన నియామకానికి సహకరించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉత్తమ గాయకునికి సత్కారం



**చొప్పదండి, ఫిబ్రవరి 9 ( ప్రజా జ్యోతి):** కరీంనగర్ లో జరుగుతున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో చొప్పదండి హనుమాన్ భజన మండలి సభ్యుడు, ఉత్తమ గాయకుడు చీకట్ల లచ్చయ్యను ఆదివారం మెమెంటో తో సత్కరించారు. బ్రహ్మోత్సవాల కల్చరల్ ప్రోగ్రామ్ ఇంచార్జ్ గోకుల ప్రసాద్ చేతుల మీదుగా మెమెంటో అందుకున్నారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన భజన కార్యక్రమాల్లో వేములవాడ హనుమాన్ భజన మండలి, సుందర చైతన్య భజన మండలి కరీంనగర్ భక్తులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కల్చరల్ ప్రోగ్రామ్ ఇంచార్జ్ ప్రసాద్ మాట్లాడుతూ అయోధ్య రామ మందిరం, నమో వెంకటేశా నమో శ్రీనివాసా, శ్రీకృష్ణ పరమాత్మపై చీకట్ల లచ్చయ్య పాడే పాటలు హృదయానికి హత్తుకుంటాయని ప్రశంసించారు. కార్యక్రమంలో ఆయా భజన మండలిల సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రపంచ వినియోగదారుల హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి గా అంబాల రాజు




**జమ్మికుంట, ఫిబ్రవరి09, ( ప్రజా జ్యోతి ):** జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల రాజు కుమార్ ను వరల్డ్ కన్జ్యూమర్ రైట్స్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి గా నియమిస్తున్నట్లు వరల్డ్ కన్జ్యూమర్ రైట్స్ ఛైర్మెన్ డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు.. ఈ సందర్భంగా అంబాల రాజు మాట్లాడుతూ వినియోగదారులకు నష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసేలా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కమిటీ సభ్యులకు అంబాల రాజు కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయునికి సన్మానం



**చొప్పదండి, ఫిబ్రవరి 9 ( ప్రజా జ్యోతి):** ప్రభుత్వ ఉపాధ్యాయునిగా శంకరపట్నం మండలంలో పదవి విరమణ చేసిన చొప్పదండి కి చెందిన ఉడుత శంకరయ్య ను ఆదివారం వైశ్య భవన్ లో సన్మానించారు. రామకృష్ణ సేవా సమితి, లయన్స్ క్లబ్, పిరమిడ్ స్పిరిచువల్ సైన్స్ మూమెంట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. 2001 డిఎస్సి లో ఎంపికై 23 సంవత్సరాలుగా ఉపాధ్యాయులుగా అంకితభావంతో పని చేశారని కొనియాడారు. కార్యక్రమంలో, సేవా సమితి సభ్యులు, లయన్స్ క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాలి

**విద్యా ప్రమాణాల్లో 35వ స్థానానికి దిగజారి పోవడం శోచనీయం**

**టిఎస్ఈసి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు ఎన్.తిరుపతి**




**కరీంనగర్ బ్యూరో,ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులుకేటాయించాలని తెలంగాణ విద్యా పరీక్ష కమిటీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు ఎన్ తిరుపతి డిమాండ్ చేశారు.ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ప్రదర్శనకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.గత ప్రభుత్వం పదేళ్ల తమ పాలన కాలంలో అరకొర నిధులను కేటాయించి పాఠశాల స్థాయి నుండి విశ్వవిద్యాలయ స్థాయి వరకు విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఆరోపించారు.అత్యంత ప్రాధాన్యమైన ఈ రంగానికి నిధుల కేటాయింపులో జరిగిన అన్యాయం ఫలితంగా విద్యారంగ నాణ్యత ప్రమాణాలు పడిపోయాయన్నారు.ప్రస్తుత ప్రభుత్వం 2025, 2026 బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించి, ఆనిధులను పూర్తిగా ప్రభుత్వ విద్యారంగానికే వినియోగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.రఘుశంకర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఇతర రాష్ట్రాలు విద్యకు 14.7 శాతం నిధులు కేటాయిస్తుండగా, అందులో సగానికన్న తక్కువగా కేవలం 7.3 శాతం నిధులు మాత్రమే తెలంగాణ ప్రభుత్వం విద్యకు కేటాయించిందన విషయాన్ని గుర్తు చేశారు.కేటాయింపులు తక్కువగా ఉండటం వల్లనే విద్యా నాణ్యతలో తెలంగాణ రాష్ట్రం 35వ స్థానానికి దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు.కళాశాలల్లో,విశ్వవిద్యాలయాల్లో మౌలిక వసతులు, వనరులు లేక, బోధన, బోధనేతర సిబ్బంది నియామకాలు లేక విద్యా ప్రమాణాలు అడుగంటి పోతున్నాయని విమర్శించారు.మరో వైపు విద్యారంగంలో ప్రైవేటీకరణ, కార్పోరేటీకరణ వేగంగా జరుగుతోందని, ఈ పరిస్థితుల్లో విద్యా రంగంతో ప్రత్యక్ష సంబంధం కల్గిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉద్యమించడం ద్వారానే ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించు కోగలుగుతామని అన్నారు.తెలంగాణ విద్యా పరిరక్షణ రాష్ట్ర కమిటీ సభ్యులు వి.రాజిరెడ్డి మాట్లాడుతూ దేశంలో భీమారు రాష్ట్రాలుగా పిలువబడుతున్న ఉత్తర ప్రదేశ్ 13 శాతం, రాజస్థాన్ 18 శాతం, మధ్యప్రదేశ్ 16 శాతం, బీహార్ 18.4 శాతం నిధులను విద్యకు కేటాయించాయన్నారు. అలాగే దక్షిణాది రాష్ట్రాలలో తమిళనాడు 13.4 శాతం, కేరళ 14.8 శాతం, కర్ణాటక 12.9 శాతం, చివరికి ఆంధ్రప్రదేశ్ కూడా 12.75 శాతం ఖర్చుపెట్టగా కేవలం తెలంగాణ రాష్ట్రం మాత్రమే విద్యకు 7.3 శాతం కేటాయించడం వల్ల ప్రభుత్వ విద్య పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే పాఠశాల అభివృద్ధి పనులు కూడా పూర్తి కావడంలేదని, మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా విద్యారంగాన్ని ప్రాధాన్యతా రంగంగా గుర్తించిరాబోయే బడ్జెట్లో 20 శాతం నిధులు కేటాయించాలని, పాఠశాల స్థాయి నుండి యూనివర్సిటీ స్థాయి వరకు బోధన ,బోధనేతర సిబ్బంది ఖాళీలు పూరించాలని, ప్రతి సంవత్సరం వేసవి సెలవులలో బదిలీలు, పదోన్నతులు నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రదర్శనలో టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.తిరుపతి, డిటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఎం.రఘుశంకర్ రెడ్డి,డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.రాజిరెడ్డి, డిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ పి.ఈశ్వర్ రెడ్డి, డిటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కె.నారాయణ రెడ్డి , పూర్వ కార్యదర్శి కె. చంద్రమౌళి, పూర్వ ఆడిట్ కమిటీ కన్వీనర్ డి.ఏసురెడ్డి ,టిపిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు జానకి దేవి,తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ కరీంనగర్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు, డిటిఎఫ్,టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష , ప్రధాన, కార్యదర్శులు ఆవాల నరహరి,జంకె రాంచంద్రారెడ్డి, తూముల. తిరుపతి,వేల్పుల బాలయ్య, డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కె.రాజమౌళి, కార్యదర్శి ఎస్.అంజయ్య ,డిటిఎఫ్ ,టిపిటిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్లు ఏ.శ్రీనివాస్, టి.తిరుపతి, బి.రమేష్, టిపిటిఎఫ్ జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్, సీనియర్ ఉపాధ్యాయ నాయకులు కోల రాజమల్లు, డిటిఎఫ్ మండలాల ప్రధాన బాధ్యులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించిన వారికే మా మద్దతు...

**ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు వినతి.**

**టిపిటిఎల్ఏ ప్రెసిడెంట్ రహమాన్.**



**జమ్మికుంట,ఫిబ్రవరి09,( ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్రంలో రానున్నటువంటి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రైవేటు ఉపాధ్యాయుల, లెక్చరర్స్ సమస్యల ను పరిష్కరించినటువంటి వారికే మా మద్దతు ఉంటుందని టిపిటిఎల్ఏ అధ్యక్షులు రహమాన్ అన్నారు. ఆదివారం జమ్మికుంట పట్టణానికి ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ విచ్చేసిన సందర్భంగా వారికి ప్రైవేటు ఉపాధ్యాయుల డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. దీనిలో భాగంగా ప్రైవేటు ఉపాధ్యాయులకు హెల్త్ ఇన్సూరెన్స్ ప్రమాద బీమా, డబుల్ బెడ్ రూమ్ వసతి, ఉద్యోగ భద్రత,ఆరోగ్య భద్రత కల్పించాలని అటువంటి వారికే మా యొక్క మద్దతు ఉంటుందని ప్రసన్న హరికృష్ణకు వినతిపత్రం సమర్పించారు. పలు సమస్యలు, అభ్యర్థనలు విన్న ప్రసన్న హరికృష్ణ సానుకూలంగా స్పందించి తనను గెలిపించినట్లయితే భవిష్యత్తులో ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడం కోసం తన వంతుగ కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎల్ఏ వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, రాజేందర్, సతీష్, ప్రధాన కార్యదర్శి చల్లూరి సదయ్య , కోశాధికారి ఆకుల పద్మ , మీడియా కన్వీనర్ మహమ్మద్ అంకూస్, ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతి ప్రధానం

**గ్రామాల్లోని యువతను క్రీడల పట్ల ప్రోత్సహిస్తాం.**

**టోర్నమెంట్ నిర్వహుకులను అభినందిచిన ప్రణవ్..**



**జమ్మికుంట, ఫిబ్రవరి09 ( ప్రజాజ్యోతి ):**గ్రామాల్లోని క్రీడాకారులను వెలికితీసేందుకు ఆర్ఆర్ లాంటి క్రికెట్ టోర్నమెంట్ లు ఉపయోగపడతాయని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు... ఆదివారం జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన ఫైనల్ మ్యాచ్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులను అభినందించి,బహుమతులను అందజేశారు . హోరాహోరీగా తలపడిన ఫైనల్ మ్యాచ్ లో విజేతగా కరీంనగర్ జట్టు,రన్నర్ గా హుజురాబాద్ జట్లు నిలిచాయి.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ క్రీడలకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని,యువకుల్లో క్రీడ నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఇలాంటి టోర్నమెంట్ మరెన్నో నిర్వహించాలని దానికి నా వంతు సహాయ,సహకారాలు అందజేస్తానని తెలిపారు.క్రికెట్ తో పాటు ఇతర క్రీడలకు మరింత ప్రోత్సాహం అందజేస్తామని తెలిపారు .టోర్నమెంట్ లో పాల్గొన్న ప్రతీ క్రీడకారున్ని ప్రణవ్ అభినందించారు... కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు...

## కాకతీయ విద్యార్థుల అ'పూర్వ' సమ్మేళనం..

**25 ఏళ్ళ తరువాత ఒకే వేదికపై ఒక్కటైన విద్యార్థులు**

**రాష్ట్ర స్థాయిలో ర్యాంక్ సాధించిన మొదటి ఎస్ఎస్ సి బ్యాచ్**

**ముఖ్యఅతిథిగా కాకతీయ విద్యాసంస్థల అధినేత**



**జమ్మికుంట, ఫిబ్రవరి09,( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలోని కాకతీయ పాఠశాలలో 1999-2000 సంవత్సరానికి చెందిన 10వ తరగతిలో విద్యనభ్యసించిన విద్యార్థులు 25 సంవత్సరాలకు జమ్మికుంట పట్టణంలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు... 25 సంవత్సరాల క్రితం కలిసి చదువుకున్న విద్యార్థులు కలుసుకొని వివిధ ప్రాంతాలలో వృత్తులలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకొని తమ మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. పూర్వ విద్యార్థులు తమ బాల్య మిత్రులను, ఉపాధ్యాయులను కలుసుకోవడంతో చిన్ననాటి విశేషాలు ఆడిన ఆటలు పాడిన పాటలు చిలిపి చేష్టలు నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయ పలకరింపులతో ఆనందంగా గడిపారు. పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పి పాఠాలు బోధించి మార్గ దర్శకులుగా నిలిచిన ఆనాటి గురువులు ఆహ్వానించి కాలువాలతో ఘనంగా సత్కరించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాకతీయ విద్యాసంస్థల అధినేత, చైర్మన్ అవిర్నేని సుధాకర్ రావు మాట్లాడుతూ కాకతీయ హైస్కూల్ లో పదవ తరగతి చదివిన ఈ బ్యాచ్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను కనబరచడం వల్ల రాష్ట్ర జిల్లా స్థాయిలో పేరు మారుమోగిపోయిందని పేర్కొన్నారు. ఈ బ్యాచ్ నుండి ప్రభుత్వ ఉద్యోగాలను సాధించిన విద్యార్థులు అధికంగా ఉన్నారని, విద్యతోపాటు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని నేటి భావి జీవితంలో ఉన్నతమైన ఉద్యోగాలు చేస్తున్నారని వారి జీవితకాలం అంతా కూడా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు... ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుల్లూరి దయాకర్ రావు, వెంకటేశ్వర్లు,రమేష్,లక్ష్మణ్,కొండల్ రెడ్డి,శ్రీనివాస్,సతీష్ తో పాటు పూర్వ విద్యార్థులు వంశీధర్ రావు,విజయ్ భాస్కర్, పిన్ రెడ్డి భాస్కర్ రెడ్డి,సంధ్యా,సుజాత,విజయ్,మురళీ కృష్ణ,సుస్మిత,రమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## శాత్రాజు పల్లి గ్రామాన్ని ముత్తారం మండలంలో కలపాలని ఆదేశాలు జారి..



మంత్రి శ్రీధర్ బాబుకు శాత్రాజ్ పల్లి గ్రామస్తుల కృతజ్ఞతలు..

**ముత్తారం ఫిబ్రవరి 09 (ప్రజా జ్యోతి)** మండలంలోని పారుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని శాత్రాజ్ పల్లి గ్రామాన్ని గత ప్రభుత్వంలో భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో కలుపుతూ అప్పటి ప్రభుత్వం జీవో తీసుకువచ్చింది. దీంతో తమ గ్రామాన్ని పెద్దపల్లి జిల్లాలోని ముత్తారం మండలంలోనే ఉంచాలని మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు కు తెలుపగా గ్రామాన్ని ఇంతకముందు ఉన్న ప్రకారంగా మండలంలోనే కలుపులని ఉండేటట్లు చేయాలని జగన్మోహన్ రావు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకుపోగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు శాత్రాజ్ పల్లి గ్రామాన్ని మండలంలోనే కలపాలని జీవో తీసుకువచ్చారు. దీంతో శాత్రాజ్ పల్లి తో పాటు పలు గ్రామాలకు అందుబాటులో ఉండి సహకరించిన మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు కు తమ గ్రామాన్ని మళ్లీ ముత్తారం మండలంలోనే కలుపుతూ ప్రత్యేక జీవో తీసుకొచ్చిన మంత్రి శ్రీధర్ బాబుకు గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# భారీ మెజారిటీతో నరేందర్ రెడ్డి మండలికి వెళ్ళడం ఖాయం.

**మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి.**

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో హుజురాబాద్ నుంచి మెజారిటీ ఇస్తాం.**

**నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్**








**జమ్మికుంట, ఫిబ్రవరి09, ( ప్రజాజ్యోతి ) :** పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందేర్ రెడ్డి భారీ మెజారిటీతో మండలికి వెళ్లడం ఖాయమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం సభకు ఆయన ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి తో పాటు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ పట్టభద్రులు ఓటును వృధా చేసుకోవద్దని,ఓటు వేసేటప్పుడు జాగ్రత్తగా వేయాలని సూచించారు. హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా 13వేల పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఎన్.ఎస్.యు.ఐ,యూత్ కాంగ్రెస్,కాంగ్రెస్ అనుభంద సంఘాలు పనిచేసి హుజురాబాద్ నుండి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని కోరారు. 42 నియోజకవర్గాలకంటే హుజురాబాద్ నుండే అధిక మెజారిటీ వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు.మండలికి వెళ్లిన తదుపరి హుజురాబాద్ నియోజకవర్గానికి విద్యారంగంపై తగిన నిధులు కేటాయించాలని కోరారు.విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అధిక ప్రాధాన్యత ఇచ్చిందని దాంట్లో భాగంగానే ఏడాది కాలంలోనే 55,000 మందికి నియామకపత్రాలను అందజేశామని తెలిపారు.54 ఏళ్ల వయసులో 54 విద్యాసంస్థలను నెలకొల్పడం ద్వారా విద్యారంగం పట్ల నరేందర్ రెడ్డికి ఉన్న శ్రద్ధ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చని తెలిపారు.

**విద్యారంగ సమస్యలపై కృషి చేస్తా..నరేందర్ రెడ్డి..**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి కోరారు.ఎన్నో ఏళ్లుగా విద్యారంగంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని,లైబ్రరీల విషయంలో ప్రణాళికతో ముందుకు వెళ్తానని అన్నారు.హుజురాబాద్ లైబ్రరీకి 70000 తో షెడ్డు వేయడం జరిగిందని,12 సంవత్సరాలుగా గురుకులాల్లో జరగని బదిలీలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక జరిగినాయని ఇది రేవంత్ రెడ్డి పనితీరుకు నిదర్శనమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యూనివర్సిటీలకు తగినన్ని నిధులు కేటాయించడంతోపాటు విద్యా వ్యవస్థను చక్కదిద్దుతున్నారని అన్నారు.ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత గుర్తు ఒకటో నెంబర్ పై వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సత్య ప్రసన్న రెడ్డి,హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరి రాజేశ్వరి-స్వామిరెడ్డి,సింగిల్ విండో చైర్మెన్ సుగుణాకర్ రెడ్డి,ఆంజనేయ స్వామి దేవస్థాన చైర్మన్ కోలిపాక శంకర్,హుజురాబాద్ మండల అధ్యక్షుడు కిరణ్ కుమార్,హుజురాబాద్ పట్టణ,మండల మహిళా అధ్యక్షురాలు పుష్పలత,రాధ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాహుల్, ,సొల్లు బాబు,లావణ్య,లక్ష్మారెడ్డి,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోస్కుల శ్రీనివాస్, మిద్దోడి రాజు.మాజీ ఎంపీటీసీ సభ్యులు దండ శోభ-విక్రమ్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ రాజేంద్ర ప్రసాద్,వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,మైనారిటీ నాయకులు ,అఫ్సర్,ఉస్మాన్ పాష,వివిధ విద్యాసంస్థల ప్రిన్సిపల్ లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కుల గణన కాదు కుట్రల గణన

**ప్రభుత్వం విడుదల చేసిన సర్వే తప్పులు తడకగా ఉన్నది : ఖమ్మం జిల్లా టిడిపి నాయకులు ఫైర్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు విషయంలో కాంగ్రెస్ ఎలాగైతే ప్రజలకు మోసం చేసిందో, సమగ్ర కుటుంబ బీసీ కుల గణన విషయంలోనూ అలానే మోసం చేసిందనీ ప్రజలను నమ్మించి గొంతు కోసిందని అసెంబ్లీలో ప్రభుత్వం విడుదల చేసిన కుల గణన సర్వే తప్పుల తడకగా ఉన్నదని ఈ కుల గణనతో బీసీలకు న్యాయం జరుగుడు మాట దేవుడెరుగు పూర్తిగా అన్యాయం జరిగినట్టు స్పష్టంగా కనిపిస్తున్నదని తెలిపారు, గతంలో 51శాతంగా ఉన్న బీసీలు ఇప్పుడు 46 శాతానికి ఎలా పడిపోయారని ప్రశ్నిస్తున్నారు. కొత్తగా ముస్లిం బీసీలుగా రిపోర్టులో చేర్చడం బీసీల జనాభా పెరిగిందని చెప్పే ప్రయత్నమే తప్ప మరోటి కాదు. బీసీ జనాభాను తక్కువ చేసి చూపెట్టడం అంటే బీసీలకు హక్కుగా రావాల్సిన రాజకీయ ఆర్థిక సామాజిక అవకాశాలను అందకుండా చేయడమే అవుతుందని రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానంలో




మరో వైఫల్యం కూడా స్పష్టంగా కనిపించింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా హిందూ బీసీలు, ముస్లిం బీసీలని తెరపైకి తీసుకొచ్చింది. కాబట్టి భవిష్యత్తులో వారికి ఏ క్యాటగిరీలో రిజర్వేషన్లు ఇస్తుందో రేవంత్ ప్రభుత్వం వివరణ ఇవ్వాలి. ప్రవేశపెట్టిన కుల నివేదికతో బండారం బయటపడిందనీ టిడిపి శ్రేణులు మండిపడ్డాయి,ఎస్సీ వర్గీకరణ బిల్లుపై గవర్నర్ ఆమోదించి సంతకం చేయకుండా వర్గీకరణ చేసామని చెప్పుకోవటం ఎస్సీ లను మోసగించటం కాదా అని మేము ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నామని, ఏపీలో మా ప్రభుత్వం మా నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు వెనుకబడిన కులాలకు అన్ని రంగాలలో పెద్దపీట వేసారని వారిని చూసి నేర్చుకోవాలని మేము ఈ వేధికగా ప్రభుత్వాన్ని కోరుతున్నాము. రిజర్వేషన్ ల విషయంలో గందరగోళం సృష్టించద్దని ప్రజలను మోసం చేయొద్దని తెలుగుదేశంపార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు, లేని పక్షంలో వెనుకబడిన వర్గాలను కలుపుకోని తెలుగుదేశంపార్టీ వారికి రావలసిన రిజర్వేషన్ కోటా వచ్చేవరకు ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని అన్నారు, ఈ సమావేశంలో ఖమ్మం పార్లమెంట్ హడ్ హక్ కమిటి సభ్యులు కేతినేని హరీష్, కొండబాల కరుణాకర్, మల్లెంపాటి అప్పారావు, నాగార్జున శ్రీనివాస్, మందపల్లి కోటేశ్వరరావు, చుండూరు రాజరాజేశ్వరి, పాలడుగు కృష్ణ ప్రసాద్, కర్నాటి అశ్విని కుమార్, మల్లెంపాటి లహరిన్, నాగాండ్ల లక్ష్మణ్, బోడేపూడి రవి, వేంకటేశ్వర రావు, నూకరపు కోటి, మద్దినేని శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి.





**పాలేరు ఫిబ్రవరి 9 ప్రజా జ్యోతి :** కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామానికి చెందిన అయితగాని అయోధ్య(85) గ్యాస్ స్ట్రోక్ తో చనిపోగా ఆయన పార్థివదేహానికి పాలేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. జీళ్ళచెరువు గ్రామానికి చెందిన తాజా మాజీ వార్డు సభ్యుడు అయితగాని రంగయ్య తండ్రి అయోధ్య మృతి చెందినట్లు కాంగ్రెస్ గ్రామ పార్టీ నాయకులు గౌరవ రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత సహాయకులు తుంబూరి దయాకర్ , కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డికి సమాచారం అందించగా స్పందించిన వారు అయోధ్య నివాసానికి వెళ్ళి పార్థివదేహానికి నివాళ్ళు అర్పించారు. అనంతరం వారి కుమారులు అయితగాని శేఖర్, రంగయ్యలను పరామర్శించారు. ధైర్యం చెప్పారు. అయోధ్య ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పెండ్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, అంబాల లింగయ్య, అయితగాని నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ చాట్ల పరుశు రాం, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, గ్రామశాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, మాజీ ఎంపీటీసీ కాసాని వెంకన్న, నాయకులు గోపగాని వీరబాబు, శేఖర్ రెడ్డి, మద్దెల ఉపేందర్, అయితగాని ప్రభాకర్, ఐ.సైదులు, ఐ.నాగరాజు, జి.రవి తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ గౌడులకు సియం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



**ఇల్లందు, ఫిబ్రవరి 9, ప్రజాజ్యోతి:** ఏజెన్సీ గౌడులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఏజెన్సీ గౌడుకుల పరిరక్షణ కమిటి రాష్ట్ర నాయకులు రాం కొటయ్య, తెలంగాణ రాష్ట్ర ఏజెన్సీ గౌడ్ కుల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ నరాటి వెంకటేశ్వర్లు, ముఖ్య సలహాదారుడు కొత్త వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు బందం నాగయ్య లు కోరారు. ఆదివారం మండలంలోని ముకుందాపురంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 16న ముకుందాపురంలో జరుగు ఏజెన్సీ గౌడుకుల పరిరక్షణ కమిటి సంఘీభావ సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలోని గౌడు కులస్తులకు ఆర్టికల్ 342 5వ షెడ్యూల్ ప్రకారంగా గౌడలకు ఎస్టీ సర్టిఫికెట్ ఇవ్వాలని, సొసైటీలు పునరుద్ధరించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గౌడు లకు రాజ్యంగ పరమైన అన్ని %ఎ%హక్కులను అమలు చేస్తామని ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా హామీలు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఏజెన్సీ ప్రాంతంలోని గౌడు కుల సమస్యలను ఎన్ని సార్లు వినతి పత్రాలు అందించిన పట్టించుకునే నాధుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రాంతంలోని ఏజెన్సీ గౌడ్ లు ఐక్యంగా ఉద్యమించాలని, ప్రతి మండలంలో మండల స్థాయి గౌడ్ కులస్తుల ఆత్మీయ సదస్సు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఇల్లందు మండలంలొని గౌడు కులస్తుల పరిరక్షణ కమిటి ముఖ్య నాయకులు, గౌడు కులపెద్దలు గాదే వెంకటేశ్వర్లు, పబ్బు శ్రీను, అయిలు యాకయ్య, అయిలు నారాయణ, అయిలు శ్రీను, పబ్బు వెంకటేశ్వర్లు, మొడెం కొటయ్య, కుర్రా వెంకన్న, బజారు అంజనేయులు, ఉప్పునూతల నాగేశ్వరరావు, బజారు సత్యనారాయణ, భరతపురం మల్లేష్. బండారు సత్యనారాయణ, వేముల యాదగిరి, బండి కిరణ్, ఇల్లందుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పటేల్ రిజియన్ మీట్



–హైడ్రా కమిషనర్ ను సన్మానించిన మిరియాల దంపతులు

**ఇల్లందు, ఫిబ్రవరి 9, ప్రజాజ్యోతి:** పటేల్ రిజియన్ క్లబ్ (320 హెచ్) మీట్ ను సికింద్రాబాద్ లోని లయన్ భవన్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పటేల్ రీజినల్ క్లబ్ మీట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. అన్ని వర్గాల




ప్రజలకు సేవ చేసేందుకు ఈ క్లబ్ అగ్రభాగాన ఉండాలని ఆకాంక్షించారు. మానవసేవే మాధవసేవ అనే దానికి ఈ క్లబ్ ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. అనంతరం హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ ను పటేల్ రీజియన్ చైర్ పర్సన్ మిరియాల చంద్రమోహన్ – ఫస్ట్ లేడీ ఆఫ్ రీజియన్ వినయ లత దంపతులు మెమెంటో, శాలువాతో ఘనంగా సన్మానించారు. కాగా మిర్యాల చంద్రమోహన్ కుటుంబ సభ్యులను హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సహస్ర ను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మట్టా.



**సత్తుపల్లి ఫిబ్రవరి9 ప్రజా జ్యోతి. :** పట్టణంలోని ఓ ప్రముఖ ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ మందపాటి ప్రభాకర్ రెడ్డి కవితల మనమరాలు సహస్ర అన్నప్రాసన సిద్దారం రోడ్ లో ఎమ్మార్ గార్డెన్ లో ఆదివారం ఏర్పాటు చేసినారు. ఈ అన్నప్రాసన కార్యక్రమానికి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఆమె వెంట, ఉడతనేని అప్పారావు,కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ఎల్వీఆర్ హాస్పిటల్స్ సేవలు అభినందనీయం మట్టా.



**సత్తుపల్లి ఫిబ్రవరి9 ప్రజా జ్యోతి. :** పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్త వనమా వాసు వారి తనయుడు ఎల్వీఆర్ సూపర్ స్పెషాలిటీ అధినేత డాక్టర్ వనమా లక్ష్మణ్ సాయి ఎండి జనరల్ మెడిసిన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని బుగ్గాపాడు గ్రామంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి బుగ్గపాడు పరిసర ప్రాంతాల్లో ప్రజలు హాజరయ్యారు. వారందరికీ రక్త పరీక్షలు,ఈసీజీ,షుగర్ టెస్ట్ లు,బిపి వంటివి చూసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయటం ఎల్వీఆర్ హాస్పిటల్స్ సేవలు అభినందనీయమని, నిరుపేదలకు ఈ వైద్య శిబిరం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆనందం వ్యక్తం చేశారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు,మహమ్మద్ కమల్ పాషా,కీసర రాంబాబు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఐఎన్టియుసిని విమర్శించే స్థాయి రాజిరెడ్డికి లేదు





**ఇల్లందు, ఫిబ్రవరి 9, ప్రజాజ్యోతి:** ఐఎన్టియుసిని విమర్శించే స్థాయి టిబిజికెఎస్ నేత మిర్యాల రాజిరెడ్డి కి లేదని ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ జనరల్ సెక్రటరీ, సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్సింగ్ లేబర్ యూనియన్ ఇల్లందు బ్రాంచ్ ఇంచార్జ్ గోచికోండ సత్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కార్మికుల చందా డబ్బుల కోసం జైలుకెళ్ళిన చరిత్ర నీకే ఉందని తెలిపారు. కార్మికుల డబ్బులతో కార్లు కొనుక్కుని ఎంజాయి చేసిన చరిత్ర మీదని, ఆనాడు కెంగర్ల మల్లయ్య కు నీకు బలనిరూపణ జరిగితే ఐఎన్టియుసి నాయకత్వం వద్దకు వచ్చి తనకు మద్దతు ఇవ్వాలని కాళ్లు పట్టుకొని బ్రతిమిలాడిన చరిత్ర నీది కాదా అని ప్రశ్నించారు. ప్రస్తుతం నువ్వు మా నాయకుడు జనక్ ప్రసాద్ ను విమర్శిస్తావా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణిలో నీ కనుసన్నల్లో అవినీతి ఎంతో పెరిగిందని విమర్శించారు. గతంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేనే అవినీతి పరుడైన రాజిరెడ్డికీ తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని పత్రికల్లో బహిరంగ ప్రకటించిన విషయం మరచిపోయారా అని గుర్తు చేశారు. అంతే కాకుండా నీకు నువ్వే టీబీజీకేఎస్ ప్రెసిడెంట్ గా ప్రకటించుకున్నావని,సింగరేణిలో కార్పొరేట్ మెడికల్ బోర్డులో పైరవీలు చేసుకొంటూ రూ. లక్షలను సంపాదిం చుకున్నావని ఆరోపించారు. ఏరియాకు ఒక ఏజెంట్ ను పెట్టుకొని సామాన్య కార్మికుడు, అనారోగ్యం బాధపడే కార్మికుడు బోర్డులో అన్ఫిట్ కాకుండా రూ. క్షలు ఇస్తే తప్ప అన్ఫిట్ కానీ దుస్థితికి తెచ్చిన ఘనుడిని నీవు కాదా అని విమర్శించారు. 10 ఏళ్ల కాలంలో నీకు చేతగాని తనానికి రాజకీయ జోక్యం పెరిగి ఈరోజు సింగరేణి సంస్థ ఉనికిని కోల్పోయే దిశలో ఉందని, నీ హయాంలో ప్రైవేటీకంణ విచ్చలవిడి గా పెరిగిందని ఆరోపించారు. ప్రస్తుతం సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులు 35 వేల మంది ఉన్నారంటే దానికి కారకుడివి నువ్వు కాదా అని ప్రశ్నించారు.సింగరేణిలో క్లర్క్ పోస్ట్ లకు రూ. 10 నుండి 20 లక్షలకు అమ్ముకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. ప్రతి మెడికల్ బోర్డులో 20 నుండి 30 కేసులు చేసుకొని అనారోగ్య కార్మికుల ఉసురు పోసోకొన్నది ఎవరో అందరికి తెలుసని విమర్శించారు. కార్మికుల సమస్యల పరిష్కారం నిరంతరం కృషి చేస్తున్న ఐఎన్టియుసిని, ఆ సంఘ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ గురించి మాట్లాడడం సరి కాదని హితవు పలికారు. మరల ఐఎన్టియుసిని విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

## వెంకటేశ్వర ఆలయ ప్రతిష్టకు రు. లక్ష వితరణ.



**సత్తుపల్లి ఫిబ్రవరి9 ప్రజా జ్యోతి. :** పట్టణంలోని ద్వారకాపురి7వ లైన్ కాలనీలో ఇటీవల నూతనంగా నిర్మించిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రతిష్ట సందర్భంగా డాక్టర్ పుతుంబాక అనిల్ కుమార్ లక్ష్మీ ప్రశాంతి,చిరంజీవి మనిషా తల్లిదండ్రులు సీతాపతిరావు,నాగమాంబ కుటుంబ సభ్యులు ఆదివారం నిర్మించిన దేవాలయంలోకి వచ్చి రూ 1,11,116 రూపాయలను ఆలయ ప్రతిష్టకు విరాళముగా అందజేశారు. ఈ విధంగా విరాళం అందించిన ఆలయ నిర్మాణ బాధ్యులు ద్రోణం రాజు మల్లికార్జున శర్మ, వందనపు సత్యనారాయణ, దేవాలయ నిర్మాణ వ్యవస్థాపకులు రాగాల చంద్రారెడ్డి, చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్ దాతలకు అభినందనలు తెలియజేసి, స్వామివారి శేష వస్త్రంతో అభినందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాపతి:** ఆదివారం ఎదులాపురం మున్సిపాలిటీ,జలగం నగర్ కి చెందిన షేక్.హుస్సేన్ ప్యారి గార్ల కుమార్తె నయిమా వివాహ కార్యక్రమం ఖమ్మం కాల్వొడ్డు, మోతి నగర్ టీ ఏం ఫంక్షన్ హాల్ నందు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ కార్యక్రమంలో జలగం నగర్ నాయకులు, హుస్సేన్,గోరే, ,సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## నన్నూరి నర్సిరెడ్డిని కలిసిన టిడిపి నేతలు

**ఇల్లందు, ఫిబ్రవరి 9, ప్రజాజ్యోతి:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, టీటీడీ బోర్డు సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి ఆదివారం భద్రాచలం వెళ్తుండగా మార్గమధ్యలో మహబూబాబాద్ పార్లమెంట్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడిగా ఎంపికైనందున శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ కొండపల్లి రామచంద్రరావు, ఆడహాక్ కమిటీ సభ్యులు ముద్రగడ వంశీ లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేసేవారికి తెలుగుదేశం పార్టీ సమోచిత స్థానం ఇస్తుందని నర్సిరెడ్డిని చూస్తే తెలుస్తుందన్నారు. నన్నూరీ నర్సి రెడ్డి టిటిడి బోర్డు సభ్యునిగా ఎంపిక కావడం సంతోషకరమని పేర్కొన్నారు. అనంతరం నర్సిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ బలంగా ఉందని, ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తెలుగుదేశం పార్టీ ఎంతో



ముందంజలో ఉందని తెలిపారు. సభ్యత్వంలో కూడా పార్టీని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపారని, ఇక్కడ తెలుగు తమ్ముళ్లు రాష్ట్రానికే ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు, సీనియర్ నాయకులు ప్రేయంచంద్ వ్యాస్, కొడాలి శ్రీనివాస్, నల్లమల వేణు, మంచినేని రత్నాకర్, బుల్లెటు శ్రీను, దొడ్డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఓణీల అలంకరణ వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నేతలు



**పాలేరు ఫిబ్రవరి 09 ప్రజా జ్యోతి :** కూసుమంచి మండలం, జీళ్ళచెరువు గ్రామానికి చెందిన దొంతగాని విజయ్-విజయలక్ష్మి దంపతుల కుమార్తే హర్షిత, కుమారుడు శ్యామంత్ పంచెకట్టు వేడుక స్థానిక పంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పెండ్ర అంజయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, గ్రామస్థులు గుండమాల రాధాకృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

## సీతారావమ్మకు నివాళు లర్పించిన నాయకులు..



**తల్లాడ, ఫిబ్రవరి 9 ( ప్రజా జ్యోతి న్యూస్ ):** తల్లాడ మండలంలోని అన్నారు గూడెం గ్రామానికి చెందిన కొప్పుల సీతారావమ్మ ఇటీవల మృతి చెందారు. ఆదివారం ఆమె దశదినకర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు(కెవి), సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులు అర్పించిన వారిలో నాయకులు పేరసాని వెంకటయ్య, కూచిపూడి రమేష్, దొడ్డపిన్ని పాపయ్య, తుళ్లూరు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## గొల్లమందల రవికి అరుదైన గౌరవం..

డాక్టరేట్ బహుమతి అందజేత..


**తల్లాడ, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన వ్యక్తి గొల్లమందల రవికి శ్రీ సత్యసాయి జిల్లా ఆంధ్రప్రదేశ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్సిటీ డాక్టర్ కే నాగ జ్యోతి చేతులమీదుగా డాక్టరేట్ బహుమతిని ప్రధానం చేసింది.(ఎత్నో-బోటనీ) బోటనీ సస్టేబుల్ డెవలప్మెంట్ గోల్స్ మరియు గ్లోబల్ బయోడేవర్సిటీ ఫ్రేమ్ వర్క్ తో అనుసంధానం తెలంగాణ, భారత్ అనే పీహెచ్డీ పరిశోధనలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వృక్ష సంపద వాటి పరిరక్షణ అవసరాలు, ఆదివాసీలకు ఉపయోగించే వివిధ రకాలైన మందు మొక్కలపై పరిశోధనకు గాను పీహెచ్డీ చేయగా 2020 నుండి 2025 వరకు సాగిన ఈ విస్తృత అధ్యయనంలో1131 వృక్షజాతులు గుర్తించబడ్డాయి. వీటిలో 12 ఉప జాతులు, 13 వేరియేట్లు ఉన్నాయి అని కనిపెట్టి వాటిని అధ్యయనం చేసే ఇవి 626 ప్రజాతులు 137 కుటుంబాలకు చెందినవిగా ఆయన తెలియజేశారు. ఈ పరిశోధన ద్వారా తెలంగాణలోని ఉమ్మడి వరంగల్ జిల్లా తర్వాత రెండో అత్యధికమైన వృక్ష సంపద కలిగిన జిల్లాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుర్తించబడింది



అని ఆయన తెలిపారు. డాక్టర్ గొల్లమందల రవి తెలియజేశాడు. ఇందుకుగాను గొల్లగూడెం గ్రామ ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.

# వైల్డ్ యానిమల్స్‌తో శారీ బ్యూటీ అరాచకం

ప్రముఖ స్టిల్స్ ఫోటోగ్రాపర్ నవీన్ కళ్యాణ్ భారతీయ సినీ చరిత్ర లో తొలి సారిగా ఓ విప్లవాత్మక ఫోటో సిరీస్ కి శ్రీకారం చుట్టారు. ఆరాధ్య దేవి ప్రధాన పాత్రతో రామ్ గోపాల్ వర్మ నేతృత్వంలో తెరకెక్కిన 'శారీ' చిత్రం త్వరలో విడుదల అవుతున్న విషయం తెలిసిందే! ఆ చిత్ర హీరోయిన్ ఆరాధ్య దేవి తో నవీన్ కళ్యాణ్ 'యానిమల్ ఆరాధ్య' టైటిల్ తో ఫోటో సిరీస్ రూపొందించి సరికొత్త ప్రయోగం చేసాడు. హైదరాబాద్ లోని ఓ పబ్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామ్ గోపాల్ వర్మ హాజరై ఫోటో సిరీస్ ని ఆవిష్కరించారు.ఈ ఫోటో సిరీస్ లోని అత్యంత ప్రత్యేకత ఏమిటంటే ఇంతవరకూ భారతీయ సినీ చరిత్ర లో ఇంత వినూత్న తరహా లో ఫోటోలను తీయడం జరగలేదు. అందువల్ల ఇది సమ్ థింగ్ స్పెషల్ ఫోటో సీరిస్ అని ఫోటోగ్రాఫర్ నవీన్ కళ్యాణ్ చెబుతున్నారు. అందమైన ఆరాధ్యదేవిని ఒక వైల్డ్ యానిమల్ తో కంపేర్ చేస్తూ సరికొత్త క్రియేటివిటీ తో, ఆమెలోని అందాన్ని అడివి మృగాలతో మిక్స్ చేసిన హై ఫ్యాషన్ ఫోటో సీరిస్ గా రూపొందించారు.



ఈ వైల్డ్ ఫోటోలలో ఆరాధ్యని అడివి జంతువులైన మాకావు , ఇగువానా , కొండచిలువ, నల్ల హంస, ఆస్ట్రిచ్, రేస్ గుర్రంతో కలిసి కళ్యాణ్ ఈ అధ్భుతమైన చిత్రాలను తన కెమెరాలో బందిచారు. ఈ ఫోటో షూట్ కు ప్రణతి వర్మ కాస్టుమ్ డిజైనర్ గా వ్యవహరించారు. చూపు మరల్చనీయకుండా చేసే ఈ ఫోటో సీరిస్ స్వేచ్ఛకు, నిర్భయానికీ ప్రతీకగా ఉన్నాయి.



ఆవిష్కరణ తరువాత దర్శక నిర్మాత రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ .. "అడవి మృగలంటేనే అందరు భయపడతారు.. ఎందుకంటే అవి మనల్ని ఏం చేస్తాయన్నది మనం ఊహించలేము. అలాంటిది మా హీరోయిన్ ఆరాధ్య ఎంతో ధైర్యంగా వాటిని కలుపుగోలుగా మచ్చిక చేసుకుని ఈ ఫోటో సిరీస్ చేసింది. ఇలా అడివి జంతువులతో ఒక అమ్మాయి ఫోటో షూట్ చేయడం సమ్ థింగ్ స్పెషల్ భారతీయ సినీ చరిత్ర లో ఇంత వినూత్న తరహా లో చిత్రీకరించిన ఫోటోగ్రాఫర్ నవీన్ కళ్యాణ్ ను అభినందిస్తున్నాను. ఇక ఆరాధ్య దేవి గురించి చెప్పాలంటే కేరళకు చెందిన అమ్మాయి – ఇంతకు ముందు శ్రీలక్ష్మి అనే పేరుతో సాగింది. ఆరాధ్యను ఓ ఇన్ స్టా రీల్ లో తొలుత శారీలో చూశాను. ఆ తరువాత ఈ అమ్మాయి సైకలాజికల్ థ్రిల్లర్ కథ 'శారీ' చిత్రం లో కథానాయకి గా సరిపోతుందని సినిమా పూర్తి చేశాం. ఈ నెల 28న విడుదలకు సన్నాహాలు జరుగుతున్నాయి. అప్పుడు ఆ శారీ లో వున్నాఅమ్మాయి ఈ విధంగా చుడోచ్చనేది నవీన్ కళ్యాణ్ మదిలో మెదిలిన ఆలోచన. ఈ క్రెడిట్ అంతా అతనిదే!" అన్నారు.



# గార్జియస్ లుక్‌లో ప్రగ్యా జైస్వాల్!

మిర్చిలాంటి కుర్రాడు సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయమైన ముద్దుగుమ్మ ప్రగ్యా జైస్వాల్. ఈ బ్యూటీ గురించి ఎంత చెప్పినా తక్కువే. మొదటి సినిమాతోనే తన అందంతో తెలుగు అభిమానుల మనసు దోచుకుంది ఈ చక్కనమ్మ. అయితే ఈ సినిమా తర్వాత ఈ బ్యూటీకి అంతగా కలిసి రాలేదనే చెప్పాలి. చెప్పుకోదగ్గ ఆఫర్స్ ఏవీ రాలేదు. అయితే ఈ మూవీ తర్వాత ప్రగ్యా కంచె సినిమాలో వరుతేజ సరసన నటించి మంచి మార్కులు కొట్టేసింది. దీంతో ఈ బ్యూటీకి వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. ముఖ్యంగా నందమూరి బాలకృష్ణ సరసన ఛాన్స్ వచ్చింది. బాలయ్య సరసన అఖండ సినిమాలో నటించి మొదటిసారి బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో వేసుకొంది ఈ ముద్దుగుమ్మ.

అయితే ఈ సినిమా హిట్ అయినా కానీ ఈ అమ్మడుకు ఊహించిన రేంజ్‌లో అవకాశాలు రాలేదనే చెప్పాలి. ఇక రీసెంట్‌గా ఈ చిన్నది డాకు మహారాజ్ సినిమాతో మరోసారి అభిమానులను పలకరించింది. ఈ మూవీ కూడా మంచి హిట్ అందుకుంది. అయినా కూడా ఈ అమ్మడుకు అంతగా అవకాశాలు రావడం లేదని సమాచారం. అయితే డాకు మహారాజ్ సక్సెస్ ఎంజాయ్ మూడ్‌లో ఉన్న ప్రగ్యా వరస ఫొటోషూట్స్‌తో కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ మరోసారి బ్రౌన్ కలర్ డ్రెస్‌లో తన అందాలతో నెటిజన్స్‌కు చెమటలు పట్టించింది. బ్రౌన్ కలర్ స్కట్ ధరించి ఫొటోలకు ఫోజులిచ్చింది. ఇందులో ప్రగ్యా చూడటానికి చాలాఅందంగా, సింపుల్‌గా కనిపిస్తుంది. హాట్ హాట్‌గా చూస్తూ..తన గ్లామర్‌తో అందాల ట్రీట్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెటిజన్స్‌ను తెగ ఆకట్టుకుంటున్నాయి. ఇవి సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

స్పోర్ట్స్

## రెండో టెస్టులో శ్రీలంక ఓటమి..

# సిరీస్ క్లీన్ స్వీప్ చేసిన ఆసీస్

వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ సైకిల్ 2023–25ను ఆస్ట్రేలియా విజయంతో ముగించింది. గాలే వేదికగా శ్రీలంకతో జరిగిన రెండో టెస్టులో 9 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా ఘనవిజయం సాధించింది. దీంతో రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను 2–0 తేడాతో ఆసీస్ క్లీన్ స్వీప్ చేసింది. శ్రీలంక నిర్ధేశించిన 75 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కంగారులు కేవలం ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి చేధించింది. శ్రీలంక నిర్ధేశించిన 75 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కంగారులు కేవలం ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి చేధించింది. ఉస్మాన్ ఖావాజా(27), మార్నస్ లబుషేన్(26) ఆజేయంగా నిలిచి మ్యాచ్‌ను ముగించారు. అంతకుముందు 211/8 ఓవర్‌నైట్ స్కోరుతో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన శ్రీలంక తమ రెండో ఇన్నింగ్స్‌లో 231 పరుగులకే ఆలౌటైంది. దీంతో పర్యాటక ఆసీస్ ముందు కేవలం 75 పరుగుల లక్ష్యాన్ని మాత్రమే శ్రీలంక ఉంచగల్గింది. కాగా లంక బ్యాటర్లలలో సీనియర్ ఆల్‌రౌండర్ ఏంజెలో మాథ్యూస్ (149 బంతుల్లో 76బీ 4 ఫోర్లు, 1 సిక్స్) టాప్ స్కోరర్ కాగా... వికెట్ కీపర్ కుశాల్ మెండిస్ (50 బంతుల్లో 48 బ్యాటింగ్‌బీ 5 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు. ఈ మ్యాచ్ అనంతరం అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకనున్న సీనియర్ బ్యాటర్ దిముత్ కరుణరత్నే (14) ఎక్కువసేపు నిలువలేకపోగా... పతుమ్ నిషాంక (8), దినేశ్ చండిమాల్ (12), కమిందు మెండిస్ (14), కెప్టెన్ ధనంజయ డిసిల్వ (23) విఫలమయ్యారు. ఆస్ట్రేలియా



బౌలర్లలో మాథ్యూ కునేమన్, నాథన్? లియోన్ తలా నాలుగు వికెట్లు పడగొట్టగా.. వెబ్‌స్టెర్ రెండు వికెట్లు సాధించాడు. ఇక ఆస్ట్రేలియా తమ తొలి ఇన్నింగ్స్‌లో 414 పరుగుల భారీ స్కోర్ చేయగా..శ్రీలంక తమ మొదటి ఇన్నింగ్స్‌లో 257 పరుగులకే ఆలౌటైంది. ఈ మ్యాచ్‌లో ఆసీస్ స్పిన్నర్లు మాథ్యూ కునేమన్, నాథన్? లియోన్ సత్తాచాటారు. రెండు ఇన్నింగ్స్‌ల కలిపి కునేమన్, లియోన్ చెరో ఏడు వికెట్లు పడగొట్టారు. కాగా ఆస్ట్రేలియా ఇప్పటికే డబ్ల్యూటీసీ ఫైనల్‌కు అర్హత సాధించింది. బోర్డర్–గవాస్కర్ ట్రోఫీలో భారత్‌ను ఓడించి ఆసీస్ తమ డబ్ల్యూటీసీ బెర్త్‌ను ఖారారు చేసుకుంది. జూన్11 నుంచి జూన్ 15 వరకు లార్డ్స్ వేదికగా జరగనున్న డబ్ల్యూటీసీ ఫైనల్లో దక్షిణాఫ్రికాతో కంగారులు తలపడనున్నారు.

# కటక్ వన్డేలో టీమిండియా విన్... సిరీస్ కైవసం

**టీమిండియా–ఇంగ్లండ్ మధ్య రెండో వన్డే**

**4 వికెట్ల తేడాతో నెగ్గిన టీమిండియా**

**305 పరుగుల టార్గెట్ ను 44.3 ఓవర్లలో ఛేదించిన వైనం**

**రోహిత్ శర్మ సెంచరీ... రాణించిన అయ్యర్, అక్షర్ పటేల్**

ఇంగ్లండ్ పై టీ20 సిరీస్ గెలిచిన టీమిండియా... తాజాగా వన్డే సిరీస్ ను కూడా కైవసం చేసుకుంది. ఇవాళ కటక్ లోని బారాబతి స్టేడియంలో జరిగిన రెండో వన్డేలో టీమిండియా 4 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ పై జయభేరి మోగించింది. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 49.5 ఓవర్లలో 304 పరుగులకు ఆలౌట్ అయింది. 305 పరుగుల భారీ లక్ష్యాన్ని టీమిండియా 44.3 ఓవర్లలోనే ఛేదించింది. ఈ క్రమంలో 6 వికెట్లకు 308 పరుగులు చేసి విజయతీరాలకు చేరింది. టీమిండియా ఇన్నింగ్స్ లో కెప్టెన్ రోహిత్ శర్మ సెంచరీనే హైలెట్. ఇటీవల ఫామ్ లో లేక తీవ్రంగా ఇబ్బందులుపడిన రోహిత్ శర్మ ఎట్టకేలకు విమర్శలకు బ్యాట్ తో సమాధానం చెప్పాడు. 90 బంతులు ఎదుర్కొన్న హిట్ మ్యాన్ 12 ఫోర్లు, 7 భారీ సిక్సర్లతో 119 పరుగులు చేశాడు. మరో ఓపెనర్ శుభ్ మాన్ గిల్ 52 బంతుల్లో 60 పరుగులు చేయగా... శ్రేయాస్ అయ్యర్ 44, అక్షర్ పటేల్ 41 పరుగులు చేశారు. ఇంగ్లండ్ బౌలర్లలో ఒవెర్టన్ 2, గస్ అట్కిన్సన్ 1, అదిల్ రషీద్ 1, లియాం లివింగ్ స్టన్ 1 వికెట్ తీశారు. లఈ విజయంతో 3 వన్డేల సిరీస్ ను టీమిండియా 2–0తో కైవసం చేసుకుంది. దాంతో, ఈ నెల 12న జరిగే మూడో వన్డే నామమాత్రంగా మారింది.



ఈ మ్యాచ్ కు అహ్మదాబాద్ లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా నిలవనుంది.

# కపిల్‌దేవ్‌లా గిల్..



టీమిండియా వైస్ కెప్టెన్ శుబ్‌మన్ గిల్ ఎప్పుడూ బ్యాటింగ్‌లోనే అదరగొడుతుంటాడు. అలాంటోడు ఇవాళ ఫీల్డింగ్‌లో దుమ్మురేపాడు. ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో వన్డేలో గ్రౌండ్‌లో చురుగ్గా కదిలాడు గిల్. ఇదే క్రమంలో ప్రత్యర్థి స్టార్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ ఇచ్చిన క్యాచ్‌ను అద్భుతంగా ఒడిసిపట్టుకున్నాడు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్ 30వ ఓవర్‌లో యువ పేసర్ హర్షిత్ రాణా వేసిన స్లో బాల్‌ను గట్టిగా కొట్టేందుకు ప్రయత్నించాడు బ్రూక్. సరిగ్గా టైమ్ కాకపోవడంతో బంతి గాల్లోకి లేచింది.

**మెరుపు వేగంతో పరిగెత్తుతూ..**

బంతి గాల్లోకి లేవగానే మిడాఫ్‌లో ఉన్న గిల్ పరుగు అందుకున్నాడు. వేగంగా పరిగెత్తుతూ బంతిని సమీపించాడు. బాల్ కింద పడుతుండటంతో అదే వేగంలో డైవ్ చేసి అందుకున్నాడు. కింద పడినా బంతిని మాత్రం అలాగే హెూల్డ్ చేశాడు. ఆఖరి క్షణం వరకు బంతి మీద దృష్టి మరల్చలేదు. అలాగే డైవ్ చేసినప్పుడు తన బాడీని బ్యాలెన్స్ చేశాడు. వెనక్కి పరిగెత్తుతూ అతడు పట్టిన ఈ క్యాచ్‌తో ఒక్కసారిగా 1983 వరల్డ్ కప్‌లో దిగ్గజం కపిల్ దేవ్ అందుకున్న బ్యాక్ రన్నింగ్ క్యాచ్‌ను నెటిజన్స్ గుర్తుచేసుకుంటున్నారు. ఇక, మ్యాచ్ విషయానికొస్తే.. టాస్ గెలిచిన ఇంగ్లండ్ తొలుత బ్యాటింగ్‌కు దిగింది. ఇప్పుడు ఆ జట్టు 38 ఓవర్లలో 3 వికెట్లకు 217 పరుగులతో ఉంది బట్లర్ సేన. జో రూట్ (50 నాటౌట్), జోస్ బట్లర్ (33 నాటౌట్) క్రీజులో ఉన్నారు. ఆ టీమ్ జోరు చూస్తుంటే అలవోకగా 300 పరుగుల మార్క్‌ను చేరుకునేలా ఉంది. భారత బౌలర్లు ఏ మేరకు ప్రత్యర్థిని అడ్డుకుంటారో చూడాలి.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967